


# సత్య స్ఫూర్తి

## బాలచంద్ర

# Remembering 99 Years of Pure Love
# Bhagavan Sri Sathya Sai Baba

**S** - Stood by side as My Guide
**R** - Rightly Protected as My Guard
**I** - Inspired me and stood as My Guri

**S** - Simply Gives & Forgives... My Giver
**A** - Assured the Best... My Good
**T** - Truly improved me - My Generosity
**H** - Harvested History... My God Parent
**Y** - Yearns to uplift lives... My God
**A** - Aware of All... My Glamour

**S** - Service is the Way... My Glory
**A** - Always in All Ways... My Glitter
**I** - Instilled Selfless Love... My Grammar

**Sri Sathya Sai... 99 Years of Pure Love**

Rededicating my self at Thy Feet, for Serving those in need until I breath my last... Wishing every one in the world who are in a way or other serving the fellow beings... My heartfelt prayers for the well being of all.

Love & Life for the Country
**Balachandra**




భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి
99వ పుట్టు పండుగ సమర్పణము

# సత్య స్ఫూర్తి

## బాలచంద్ర

Published by
abhaya FOUNDATION
Hyderabad - 500 004. TG
www.abhayafoundation.org

# Sathya Spoorthy

Author : **Balachandra**
Copy Right © Balachandra

All rights reserved. No part of this work may be reproduced in any form without written permission of the publisher

First Edition : November, 2024
Copies : 1000
Price : Invaluable

Published by
**abhaya FOUNDATION**
502, Vipanchi Residency, Lane Besides Paradise,
Take Away, Masab Tank, Hyderabad - 500 028. Telangana
abhayafoundation@yahoo.com | abhaya@abhayafoundation.org
Mobile: 99592202450 | What's App: 8143707803

www.abhayafoundation.org | www.abhayahome.org
fb: abhayafoundationHyd | fb Page: abhaya Foundation - Home of Happiness
Twitter: abhayaheart | Youtube: abhayaheart
fb: Balachandra Sunku | Youtube : Balachandra Sunku

Printed at :
Dolphin Graphics
IDA, Uppal, Hyderabad - 500 039, TS
dolphingraphicsads@gmail.com
Ph: 8106988009



# Message

As I reflect on my fortunate journey, I share these thoughts, having had the pleasure, privilege, and honor of associating with this little master and remarkable individual, Sri Balachandra, over four transformative decades.

On the occasion of releasing this inspiring book, chronicling articles written by him over the past one and decade, with our beloved Swamy as the central theme. When we read this book we are blessed to witness another dimension of Sri Bala's character: his profound reverence, respect, compassion, and gratitude towards elders, parents, teachers, and all those who guided him on his divine path.

We offer our heartfelt congratulations, best wishes, and divine blessings as we launch this book, showcasing his sacred association with great souls on his journey to God.

With Love,

**Srinivasulu Huggahalli**

Former District President,

Sri Sathya Sai Seva Organisation, Hyderabad

Former Head, SSSO Technology Mission, India



## May this book ignite the flame of Togetherness!

Sairam! When I see Balachandra's extraordinary journey, I am overwhelmed with gratitude and reverence. His transformation from Asami to Balachandra Swamy is a shining testament to the transformative power of Bhagwan Sri Sathya Sai Baba's teachings.

For Balachandra, life's purpose is succinctly summed up in three profound phrases:

"Make me the instrument" - a humble request

"May I be the instrument" - a heartfelt begging

"I am the instrument" - a resolute determination

This is what, "Balachandra" to me, embodies his unwavering dedication to Swamy's mission.

With unwavering dedication, Balachandra has embodied Swamy's mission, exemplifying the potent mantra: "Togetherness is Strength." Through abhaya, he has harnessed collective effort, converting challenges into triumphs and inspiring countless lives. What inspires me most about Balachandra is his unstoppable spirit. He didn't waste time lamenting closed doors. Instead, he:

Ran to the next window of opportunity
Broke down barriers with determination
Turned obstacles into stepping stones

This unyielding attitude has enabled him to achieve remarkable milestones, including:

- Diversified contributions to Hyderabad Sai Youth
- Soulful songs and bhajans
- Inspiring speeches and poignant poems
- Thought-provoking articles and captivating exhibitions
- Creative decorations and reverent pallaki
- Selfless organisation and seamless communications
- Unwavering commitment and unimaginable compassion
- Visionary leadership in the Grama Seva Movement
- Pioneering innovative community service initiatives
- Empowering rural transformation and upliftment
- Leaving an indelible mark on the Sai Organization

Balachandra's soul-stirring writings, compiled in this book, offer a glimpse into his profound introspection and devotion. Each piece beckons readers closer to Swamy's divine love, nurturing a deeper connection.

As we celebrate Swamy's 99th Birthday, I am humbled to share this book with you. May these articles ignite the flame of togetherness, inspiring us to become instruments of Swamy's divine love.

With prayers at Thy Feet
**M. Uday Bhaskar Reddy**
Sai SoulDear, Hyderabad Sai Youth



# ఆత్మావలోకనం!

ఆత్మావలోకనం అనేది బయట చూడటం మానేసి లోన చూసే సామర్థ్యం. ఇది నేనెవరో తెలుసుకునే ప్రక్రియ. ప్రశ్నలు వేసినప్పుడు, పరిశోధిస్తాము. అద్దంలో ఈ శరీర కనిపిస్తుంది, కానీ అది అబద్ధం. అది నేను కాదు... నేను శరీరం కాదు... మనస్సు కాదు, ఇంకా చెప్పాలి అంటే అది ఎక్కడ ఉందో నేను చెప్పలేను. కానీ నేను దివ్యాత్మను అని చెప్పగలను. ఆత్మపరిశీలన అంటే ఇదే సుమా.

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి సన్నిధిలో గడిపిన ప్రతి క్షణం కూడా మన అందరి ఆత్మావలోనమునకు వాకిళ్ళు తెరిచాయి. గత నాలుగు దశాబ్దాలుగా స్వామి చెంతన పొందిన ప్రతి అనుభవం నాలో "నేను"ను జాగృతం చేసి సాయి మార్గములో పయనింప చేసింది. ఇక, సుమారు గత (దశాబ్దం 2015 - 2024) కాలంలో ఏదో ఒక సందర్భంలో, స్వామి వారి దివ్య కృప చేత ఈ ఆత్మావలోకనం వలన వ్యాసాలు వ్రాసి వివిధ పత్రికలు మరియు సామాజిక మాధ్యామాల ద్వారా సాయి భక్తులతో పంచుకునే భాగ్యం కలిగింది. స్వామి వారిని మరియు స్వామి సేవకులను తలచుకుంటూ వ్రాసిన ప్రతి మాట హృదయంతరాళముల నుండి వచ్చిందే.

స్వామి వారి 99 వ పుట్టు పండుగ సందర్భంగా...ఇన్నేళ్లుగా అలా వ్రాసిన వ్యాసాలను ఒక చోట చేర్చి వారి పాదాల దగ్గర హారంలా సమర్పించాలని చేసిన ప్రయత్నమునకు రూపమే ఈ "సత్య స్ఫూర్తి".

ఇందులో స్వామి కోసం వ్రాసిన వ్యాసాలు వున్నాయి, సాయి కార్యం కోసం వ్రాసినవి వున్నాయి, ఈ లోకం నుండి నిష్క్రమించిన సాయి సైనికులను తలుస్తూ వ్రాసినవి, అనుక్షణం సాయి కార్యంలో జీవించే ఆత్మ బంధువుల గురించి వ్రాసినవి. వెరసి అన్ని కూడా శ్రీ సత్య సాయి అందించిన స్ఫూర్తికి చిహ్నాములుగా మారిపోయాయి...

స్వామి వారి పుట్టు పండుగ, ఆరాధనా మహోత్సవం, గురు పూర్ణిమ, బాలవికాస్ దినోత్సవాలు, సాయి భక్తుల నిష్క్రమణ, సాయి సైనికుల ప్రేరణ దాయకమైన జీవితాలు మొదలగునవి నేపథ్యంగా చేసుకుని వ్రాసినవి ఈ వ్యాసాలు. అన్ని కూడా సాయి అందించిన స్ఫూర్తి వలన వ్రాసినవే... చదువరులకు స్ఫూర్తి నింపేవే అని చెప్పాలి.

అలా ఎన్నో సందర్భాలలో నా చేత స్వామి వారు వ్రాయించుకున్న వ్యాసాలను అన్నిటినీ ఒక చోట చేర్చి 'సత్య స్ఫూర్తి'గా మార్చి శ్రీ సత్య సాయి భగవానుని దివ్య పాదాల చెంత సమర్పి ఇస్తున్నాను.

ఈ వ్యాసములను జాగ్రత్తగా వెలికి తీసిన శ్రీనివాస్‌కు, ఎన్నో రకాలుగా అందించిన వ్యాసాలను ఓపికగా డిటిపి చేసిన ఆర్. భాగ్యలక్ష్మికి, ఎంతో సమయాన్ని వెచ్చించి ప్రూఫ్ రీడింగ్ చేసిన డాక్టర్ సాయిలతకు, పుస్తకానికి మంచి పేరు పెట్టడమే కాక పరిచయ వాక్యాలు కూడా వ్రాసి పెట్టిన ఉదయన్నకు, సందేశాన్ని ఇచ్చిన పెద్దలు శ్రీనివాసులు గారికి, అందంగా ముద్రించిన డాల్ఫిన్ గ్రాఫిక్స్ వారికి ధన్యవాదాలు. ఇక ఇందరిని ఈ జ్ఞాన యజ్ఞం లో భాగస్వాములను చేసిన మన బంగారు స్వామి పాదాల వద్ద శరణు వేడుకుంటూ...అందరికీ ఆనందమందించాలని ప్రార్థిస్తున్నాను.

ప్రేమతో...ప్రార్థనలతో...

సాయి పాద దాసుడు

**బాలచంద్ర**

23.11.2024

# విషయ సూచిక

## సాయికార్యం


1. కఠినమైన హృదయాలలో కరుణను నింపుదాం 13
2. What can we do for Swamy? 15
3. శ్రీ సత్యసాయికి మనమేమి చేయగలం? 18
4. మన జీవితమే - సాయి సందేశము 23
5. భక్తుల చరితమే - సాయి భాగవతం! 28
6. Eswaramma: The Mother of Eeswara! 35
7. ఈ రోజు "నేను"కి కారణం "బాలవికాస్" (1982-2018) 36
8. ఏది ధన్యత??? 40
9. He is the Unseen Guide 46
10. I Prayed... HE granted 47
11. Golden Jubilee of Sri Sathya Sai Balvikas 49
12. గురు చరణం - మమ శరణం 58
13. శ్రీ సత్య సాయి దివ్య క్షేత్ర దర్శనము 59
14. భారత దర్శన్... ఆత్మ దర్శనాభిలాషతో! 65
15. Helping myself in Serving my Fellow men! 74
16. Divine Daffodils 75
17. Silver Jubilee with Udayanna 78
18. The Royal Palanquin: A Dream Fulfilled 79
19. దశాబ్ద కాలము - దిశా నిర్దేశము (2011 - 2021) 81

20. మాటలు మంత్రాలుగా పని చేసాయి 85
21. స్వామి చేతనతో బ్రతుకుదామా! 87
22. Leading the Life in His Way! 93
23. Tributes to Eswaramma 94
24. సమాధి ముందు సమాధానం తెచ్చుకుంటాం 96
25. At the Samadhi, answers appear! 97
26. గీతలు... రాతలు... మాటలు... చేతలు! 98
27. Experience the Divine Connection 105
28. Sri Gurubhyo Namaha - Guru Vandana 107
29. If Intentions are pure... 110
30. I Surrender Myself at Thy Feet 111

## సాయి సైనికులు

1. ధన్య జీవి లక్ష్మీదేవి 115
2. బాలవికాస్‌కు భూషణము 121
3. Chiranjeevi Rao... the Sai Admin 129
4. V Srinivasan...The Divine Instrument! 131
5. సాయి దళపతి – బి.వి. రమణరావు 133
6. Dr. K.S. Ratnakar - A Shining Star of Sai Family 135
7. Rameswaraiah the SoulDear 137
8. స్వామితో పయనించిన తోటపల్లి నాగరాజు 139
9. Viswanatham - A Life of Selfless Service 142
10. Sai Legend - A Rangarao 144
11. సాయి వెలిగించిన జ్యోతి విజయ సాయి 146
12. సాయిరంగని దర్బారుకు రంగారెడ్డి 148
13. కృష్ణ మోహన గీతం – సాయి వీనుల విందు 149

14. Rangarao - Life of Excellence! 153
15 ఎల్లలు లేని సేవ – ఇందిరా వేణుగోపాల్ 158
16. Anil Kumar - A Charismatic Leader 159
17. సాయి సైనికుడు – జంగారెడ్డి 164

**సాయి ఆత్మబంధువులు**

1. Dr. Anjanaiah: A True Anjaneya for Swamy 167
2. Pattabhi - An Unappointed Priest at Sivam 169
3. Saraswathy - A Selfless Guardian Angel 171
4. Selfie with a Selfless SoulDear 173

# సాయికార్యం



## కఠినమైన హృదయాలలో కరుణను నింపుదాం

శ్రీ సత్యసాయి మన హృదయాన నిల్చిన రోజు
ఆకారమును విడచి ఆకాశమును చేరిన రోజు
మహితాత్ముడై మహాభినిష్క్రమణమైన రోజు
ఇల సాయిసైనికులను వారసులుగా చేసిన రోజు

అందరికి సాయి ఆదర్శము తెలియాలని తపన
ఆలోచన మాట చేతల్లోన ప్రేమను కూర్చిన చేతన
అన్నదే చేయాలని... చేసినదే చెప్పాలన్న వేదన
వసుధైక కుటుంబకము మంత్రమవ్వాలని భావన

ప్రేమకు నిలువెత్తు రూపమై నిల్చిన ఆకారం దాల్చి
ప్రతి జీవుడిని ఒక దివ్యాత్మా స్వరూపుడిగా మార్చి
ప్రాణమున్నంతవరకందరు సేవించాలని తీర్చి
అందరిని ప్రేమించు అందరిని సేవించు అని కూర్చి

ఇలలో మనలనుంచి ధీమాతో పయనమయ్యాడు
మన కళ్ళకు స్వామి కనిపించక పోయిననేమి
సేవించే ప్రతి భక్తుడిలో అందరికి దర్శనమిస్తాడు
ప్రేమించే ప్రతి సాధకుడిలో ప్రభవిస్తూనే వుంటాడు

సాయి సైనికులరా ఇక ఎవ్వరు విశ్రమించవలదు
సాయి సామ్రాజ్య స్థాపనకు ఇక కంకణం కట్టండి
సాయం అడిగిన వారెవరికైనా చేయూతనిద్దాం
కఠినమైన హృదయాలలో కరుణను నింపుదాం

■




## What can we do for Swamy?

Dring the 75th Birthday celebrations of Bhagawan at Prashanti Nilayam, for almost a month the 'Sai Youth Group' from Hyderabad was doing continuous service at the Canteen to cater to the oncoming rush of devotees. Day by day the task load would increase and the youth were up to the task with such enthusiasm and spirit that, though the Kulwanth Hall was just 5 minutes away, none ventured during those days for Darshan of Swamy as they were completely focused to the Service needs.

Post Birthday Celebrations Swamy called the youth team and showered them with ample 'Love and Grace'. He gave a lot of gifts and advice to the youth. Swamy lovingly said that He was not satisfied with all that He had given to the team, He even said that His body was experiencing the pain of the physical work done by the young men. Everyone noticed the Divine love Showered by Mother Sai for the Sai Youth of Hyderabad on that day.

On one occasion, in the year 2010, Swamy granted the youth group a special session at the Purnachandra Auditorium. I was personally pained to see His weak physical form but was doubly amazed to see His pure Love towards His children. That session made me particularly aware of the phenomenal 'Love of Swamy' and it made me realize that a sincere effort needs to be made by one and all to make an attempt to live one's life of such Love for all. On another occasion, Swamy was enquiring with the Puttaparthy College students as to what they wanted to do for Swamy. One student replied that he is ready to die for Swamy. Swamy looked upset at this answer and lovingly slapped the boy on his cheeks and said, "Swamy will never be happy if you die for Him, but Swamy will be happy if you stand and live for HIM and His Mission!" That was a revelation. A clear guidance from Bhagawan, the course correction to our conduct and performance for the future.

Now while we celebrate His 90th Birthday, I sincerely feel that we must resolve to stand and live by His Mission in the society. Thinking aloud, did Swamy not convey that day that "Our life should be His Message", so how does one go about it? As Swamy devotees, we all are going about with our daily routine of applying vibuthi, white clothing, clean grooming, singing Bhajans regularly, participating in service activities, speaking at Satsang gatherings etc., is that enough? Does it completely define the way we 'Live, Give, Love, Stand, and Lead our Life fit for Swamy's Mission?' For anyone who observes us, the responsibility is see us to conduct ourselves in such a manner as to make the person declare, undoubtedly, that we are true followers of Sai and His teaching.

Can we not imbibe His message 'Love all Serve all?' Recall the Love Swamy had for His devotees. Without bothering about His physical discomfort He, always, loved to be among His devotees. Remembering the Love He had for us, can we not have such love in our daily routine while attending to our work? Let there be harmony in every facet of our lives. Our living should be totally simple, not very different from others, but distinctly humble and virtuous in the way we conduct ourselves at Home, Office, Organisation and Society. It should only reflect 'Sai' and His message. This paves the way for others to see the difference and understand the dictum of 'The Sai Way Of Life'.

Today there are 75 Million of us who are aware of Swamy in the world population of 7,500 Million. This is the time to lead by example and work towards transforming the lives of at least a 1000 people around us by our conduct in life. It is only then that we would have made an attempt to 'Live for Swamy and His Mission!'




# శ్రీ సత్యసాయికి మనమేమి చేయగలం?

## శ్రీ సత్యసాయి :

ఈ దివ్య నామము విశ్వవ్యాప్తమై ఉన్న కోట్లాది మంది భక్తుల హృదయాలలో కొలువై జీవన రేఖగా మారి రోజురోజుకు ఎంతోమందికి దిశానిర్దేశం చేస్తున్న భవ్యనామమైనది. శ్రీవారు తమ భక్తుల హృదయాలలో కలకాలం నిలచి ఉండే దివ్య సందేశాలను ప్రతిష్ఠించి వెళ్ళారు. శ్రీవారు ఆశించినది ఒకటే. మన జీవితం వారి సందేశంగా ఉండాలి. ఓ వైపు శ్రీవారి 90వ పుట్టుపండుగను జరుపుకొంటున్న సందర్భంలో మన అందరం అంతర్ముఖులమై ఆత్మ పరిశీలన గావించుకొని ఎల్లెడలా వినిపించేలా ఎలుగెత్తి చాటాల్సింది ఒక్కటే! మన జీవితమే వారి సందేశమన్నది. అప్పుడే స్వామివారు మన మనుగడకు సంతసిస్తారు.

## శ్రీవారు మననుండి ఏమీ ఆశించలేదు సుమా!

స్వామివారు మన నుండి తనను ఏరోజు వేరుగా చూడలేదు. తననెప్పుడూ మనలోనే చూసుకున్నారు. అలాగే ప్రేమించారు. అందుచేతనే స్వామి వారు మన దేహంలో సశరీరులై, మన హృదయంలో నెలవై, అజరామరంగా జీవిస్తూ మనలను సాయి దివ్యోద్యమ ప్రచార కర్తలుగా సృజించారు. సాయితత్వమంటే విభూతి ధారణ ద్వారానో, తెల్లని వస్త్రధారణ ద్వారానో, భజనల ద్వారానో,

మనంచేసే సేవా కార్యక్రమాల ద్వారానో ఉపన్యాసాల ద్వారానో అభివ్యక్తం అయ్యేది కాదు.

మనం జీవించేవిధానం (LIVE), మనం అందించే విధానం (GIVE), మనం నిలబడే విధానం (STAND), మనం ప్రేమించే విధానం (LOVE) మరియు మనం ముందుండే విధానం (LEAD) మాత్రమే మనము ఎందరిలో ఉన్నా సాయి దివ్యస్వరూపులుగా గుర్తించడానికి దోహదం చేస్తాయి.

## మనం స్వామికి ఏమి చేయగలము?:

"సాయిభక్తులుగా మన కర్తవ్యం ఏమిటి?" అనే ప్రశ్నను నేను చాలా మంది నుండి విన్నాను. ప్రశాంతి నిలయంలో స్వామి సన్నిధి సాక్షిగా నాకు తోచిన కొన్ని అద్భుతమైన ఆదర్శాలను ఈ వ్యాసం ద్వారా తోటి భక్తులతో, పాఠకులతో పంచుకోవాలని అనుకుంటున్నాను.

## జీవిద్దాం (LIVE):

మనం స్వామి జీవితాన్ని గమనించినట్లయితే ఒక విషయం విశేషంగా గోచరమవుతుంది. శ్రీవారు తమ జీవితాన్ని పరిపూర్ణంగా జీవించారు. మనమూ ఆ విధంగా చేయగలమా? చాలా సులభమైన మార్గమే అది. మనమూ సాక్షాత్తూ స్వామిలాగా జీవించడం అంటే, స్వామిలాగా దర్శనం ఇవ్వడం కాదు. స్వామివారు జీవించిన విధంగానే మనమూ నిత్యజీవితంలో ప్రేమానురాగములు పంచుతూ జీవించడం. ఎప్పుడైనా ఎక్కడైనా పొరపాటున నిలబడిపోతే, ఆ సందర్భంలో స్వామివారైతే ఏమిచేస్తారు అని ప్రశ్నించుకుని స్వామిలానే ప్రవర్తించడం. అలా ఆ సాధనలో చివరకు మనమే స్వామిగా మారడం తథ్యం. మన జీవితం ఎన్నో వందల మంది చేత గమనించబడుతుంటుంది. అందరికీ మన ప్రవర్తన దివ్యమైనదిగా గోచరించాలి. మనమేమైనా సరే చిన్న-పెద్ద, ఆడ-మగ, సంసారి-సన్యాసి మనం నిజమైన సాయి ఆత్మబంధువులుగా మెలగాలి. మన ఇంట్లోగాని, కార్యాలయములోగాని, సంస్థలోగాని, దేశంలోగాని మన నడవడి సాయి చైతన్యమును ప్రకటింపచేయగలగాలి. ఎప్పుడైతే ఈ విధంగా జీవిస్తామో ఆనాడే అందరికీ మనము స్వామిలానే కనిపిస్తాము. అలా కాని క్షణంలో మనము

సాయిమార్గములో జీవించనట్లు అని గుర్తుంచుకోవాలి.

స్వామి మనమీద చూపే ప్రేమకు ఒక చిన్న ఉదాహరణ. స్వామి, హాస్పిటల్లో చికిత్స నిమిత్తం (భౌతిక దృష్టిలో) ఉండగా, స్వామిభక్తుడైన ఒక ప్రఖ్యాత వైద్యుడు స్వామి ఆరోగ్యస్థితిని పరిశీలించుటకై ఢిల్లీ నుండి వచ్చారు. స్వామి ఆర్యోగస్థితిని తెలుసుకొనుటకు కొంచెం సంకోచిస్తూ స్వామి వద్ద నిల్చుండగా, స్వామి ఆ స్థితిలో కూడా చిరునవ్వుతో ఆ వైద్యుని చూసి "బంగారూ! నీవు ఎలా ఉన్నావు?" అని ఆ వైద్యుని యోగక్షేమాలను విచారించారు. ఆవిధంగా స్వామి తన జీవితంలో ప్రతి నిముషము మనకోసం పరితపిస్తూ గడిపారు. స్వామి 90వ పుట్టుపండుగను పురస్కరించుకొని మనమంతా కూడా వారి అడుగుజాడలలో జీవితం సాగించాలని సంకల్పించుకొందాం! కష్టమైనా సరే ఇష్టంగా మలచుకుని మనలను మనం ఉద్ధరించుకుందాం.

## అందిద్దాం (GIVE):

స్వామి నిరంతరం అందించేవారు, క్షమించేవారు. "Self gets & forgets where as Love gives & forgives" ఇట్టి ప్రేమయే నిజమైన స్వామి తత్త్వం. ఈ విధానాన్ని మనం ఎందుకు పాటించలేకపోతున్నాము? మనం ప్రవర్తించే విధానం స్వామికి, స్వామి తత్త్వానికి సరిపడాలి. స్వామి పంచే ప్రేమ వేయ్యి తల్లుల ప్రేమకన్నా ఎక్కువ అన్న విషయం మనందరికీ విదితమే. అటువంటి సంఘటన స్వామి 75వ పుట్టుపండుగ వేడుకలలో హైదరాబాద్ యువతకు తటస్థించింది. ప్రశాంతి నిలయం క్యాంటిన్‌లో నెలరోజులపాటు సేవచేస్తూ ఏ ఒక్కరూ, ఏ ఒక్కరోజు కూడా స్వామి దర్శనం కొరకు కుల్వంత్ హాలుకు వెళ్ళకుండా సేవ చేసారు. వారు తలచుకుంటే ఐదు నిముషాలలో కుల్వంత్ హాలుకు వెళ్ళి స్వామి దర్శనం చేసుకోవచ్చు. కాని వారి దృష్టి సేవమీదే కేంద్రీకృతమైంది. జన్మదిన వేడుకల అనంతరం స్వామి హైదరాబాద్ యువతకు ప్రత్యేక దర్శనభాగ్యం ప్రసాదించి వారిలో విశ్వాసం పెంపొందే విధంగా అనుగ్రహించారు. ఎన్నెన్నో బహుమతులను అందించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ ఇంత ఇచ్చినా స్వామికి సంతృప్తి కలగలేదని, హైదరాబాద్ పిల్లల శారీరక శ్రమతో కూడిన సేవల మూలంగా స్వామి శరీరం నొప్పులకు గురి

కావలసి వచ్చినదని ప్రేమతో వెల్లడించారు. ఆ అద్భుతమైన దర్శనం మరియు సంభాషణ ద్వారా స్వామి హైదరాబాద్ యువకులకు తాను వేరు కాదు, నేనే మీరు అని, మీరే నేను అని చెప్పినారు.

అందించే సమయంలో స్వామిని మనలో ఆవిష్కరింపచేసుకున్నపుడు తప్పక సమాజం మనలోని ప్రేమను అందుకుంటుంది. ఒక్కక్షణం ఆలోచించండి. స్వామి ప్రేమను పదిమందికి అందించడం ఎలా? అని... ప్రేమను అందించడంలో జీవించండి. తప్పులు చేస్తున్న వారిని ప్రేమతో క్షమించండి. ఇదే దివ్యసాయి కార్యమును విశ్వవ్యాప్తం గావిస్తుంది. ఇంతకుముందు, ఇప్పుడు, ఇకముందు పనిచేసే సూత్రాలు ఇవే అని గుర్తించాలి. మనమందరం బేధాభిప్రాయాలు మరచి ఏకమై ఒకరితో ఒకరము మమేకమై, ఒకరితో ఒకరు చెలిమితో జీవిస్తూ, పరస్పర ప్రేమానురాగాలతో మనలోని లోపాలు సరిదిద్దుకుంటూ ముందడుగు వేసినప్పుడే మనమందరం శ్రీసత్యసాయి విశ్వవిరాట్ స్వరూపమును ప్రకటితం చేయగలం. తద్వారా మాత్రమే సాయి పంచినట్టే విధంగానే యావత్ విశ్వమునకు ప్రేమను పంచగలం.

## ప్రేమిద్దాం (LOVE) :

"అందరినీ ప్రేమించు - అందరినీ సేవించు" ఈ సూత్రాలను మన మనసులలో, మాటలలో, చేతలలో స్వామివారు పాదుకొల్పారు. వారి జీవితమును సందేశంగా మలచి జీవించారు. మన అందరికీ సాయికుల్వంత్ సభామందిరంలో స్వామి దర్శనార్థమై గంటల తరబడి వేచి ఉన్న రోజులు గుర్తుండే ఉంటాయి. మాటల సందర్భంలో స్వామి అంతరంగికుల ద్వారా విన్నాను. తమ భౌతికమైన అసౌకర్యమును కూడా లెక్క చేయక ఒక్క ఓంకారము విన్న వెంటనే, భక్తులు వేచి ఉన్నారు దర్శనం ఇవ్వాలని స్వామివారు గది నుంచి బయలుదేరిన సందర్భాలు కోకొల్లలు అని చెప్పారు. శ్రీవారు ఎప్పుడూ తన దేహమును, తన వయస్సును, వారి ఆరోగ్యమును, తమ అసౌకర్యమును లెక్కచేయక ఎల్లప్పుడూ తమ భక్తులను ప్రేమించడంలోనే జీవించారు. ఆలోచించండి వారు ఎంతటి ప్రేమను మనమీద వర్షించారో? అంతటి దివ్యప్రేమను మనచుట్టూ ఉన్నవారిపై వర్షింపచేయగలమా? మన నిత్యజీవితంలో అట్టిప్రేమను అనుష్ఠించినప్పుడు మాత్రమే స్వామివారి

పాదసన్నిధిలో మనము సమర్పించగలిగిన జీవితం అవుతుంది.

## నిలబడదాం (STAND):

ఒకానొక సందర్భంలో స్వామివారు విద్యార్థులతో ముచ్చటిస్తున్నారు. "నీవు స్వామి కొరకు ఏమి చేస్తావు?" అని అడిగారు. అందుకా విద్యార్థి "స్వామి కొరకు ప్రాణాలనైనా అర్పిస్తాను" అని అన్నాడు. ఆ మాటలకు స్వామి వారు ఒకింత దిగులుపడి ఆ విద్యార్థి చెక్కిలిమీద ఓ దెబ్బవేస్తూ "బంగారూ! మీరు ప్రాణాలర్పిస్తే స్వామి ఎప్పుడూ సంతోషించరు. మీరు స్వామి కార్యం కోసమై జీవిస్తే స్వామి సంతోషం అవుతుంది" అని అన్నారు. ఎంతటి మాట సెలవిచ్చారో చూడండి.

నిజం చెప్పాలంటే శ్రీవారి 90వ పుట్టుపండుగ జరుపుకుంటున్న ఈ సందర్భంలో మనందరం స్వామి కార్యంలో నిలబడాలన్న, నిర్ణయాన్ని సంకల్పం చేయాలి. ఐకమత్యంగా, దివ్యచైతన్య రథసారథి అయిన సాయిరామునికి ఆధారంగా నిలబడాలి. మన శక్తియుక్తులు అక్షయమై అవ్యయమై, అమృతమై సర్వజన సుఖహితమై, విశ్వవ్యాప్తంగా సాయిని ఆవిష్కరింపచేయాలి.

## ముందుందాం (LEAD):

ఈ శుభ సందర్భంలో మనందరం ఒక సత్యమును గ్రహించాలి. 750 కోట్లు ఉన్న ఈ ప్రపంచ జనాభాలో నేటికి కేవలం 7.50 కోట్ల మందికి మాత్రమే స్వామి గురించి తెలుసు. సాయి దివ్యత్వమును ప్రపంచమానవాళికి అందించేందుకు మనలో ప్రతిఒక్కరూ సాయి దివ్యోద్యమ సారథులుగా మారి ముందడుగులు వేద్దాం. మన జీవితాలలో సాయి స్వరూపాన్ని సాక్షాత్కరింప చేసుకుని ఒక్కొక్కరూ వెయ్యిమందికి ఆదర్శం అందించేందుకై నడుం బిగించాలి. తద్వారా విశ్వగతికి శ్రీ సత్యసాయి దివ్యనామం ఆధారం చేయగలగాలి. ఇది కేవలం సాయిభక్తులమైన మనవల్లనే సాధ్యమవుతుందని మనం గ్రహిద్దాం. రండి సాయి బాటలో జీవిద్దాం, అందిద్దాం, ప్రేమిద్దాం, నిలబడదాం, ముందుందాం.



# మన జీవితమే - సాయి సందేశము

శ్రీ సత్యసాయిబాబా వారు చాలా సందర్భములలో చెప్పిన అక్షర సత్యమైన బంగారు మాటలివి. ప్రచారం కోసమే కాదు సుమీ! ఆచరణ కోసమే. ఆచరణ తోనే... ఆ చరణాల సన్నిధికి చేరుకోగలమని తలవాలి.

బాబావారి 91వ పుట్టు పండుగను యావద్ విశ్వములోని సాయిభక్తులు జరుపుకుంటున్న ఈ శుభ సందర్భములో... ఇంటింటా సాయి విభూతులు పరిమళించాలన్న సత్యసాయి సంస్థల దిశ నిర్దేశాన్ని భక్తులు మరియు సభ్యులు పాటించేందుకు ఉద్యుక్తులవుతున్న ఈ తరుణంలో "మన జీవితమే సాయి సందేశము" అవ్వాలన్న ఆతురతో.. ఈ నా భావనలు పంచుకునే ప్రయత్నానికి అక్షర రూపమీ వ్యాసం.

**మ :**

మదిలోని భావనలు మంచిగా జేసినప్పుడే మాటలందు మంచి పరిధ విల్లుతుంది. మాటలందు మంచి ఉన్నప్పుడే చేతలందును మంచి ప్రకటితం అవుతుంది. మతులు మంచివైన మతమేది చెడ్డది వినుము భారతీయ వీరసుతుడా! అన్న సాయి వాక్కు వేదవాక్కులా తీసుకుని మన మనసులందు మంచిని ధారణం చేయాలి. మనసులోన భావన మలినమైతే, కేవలం మనముండే ఇంటిలో గోడలకు

మంచి రంగులు వేసి, మంచి మాటలు రాసి, మంచి పాటలు టేపులు వేసినట్లవుతుంది. దీనవలన ప్రయోజనమేమున్నది? స్వామి ఎప్పుడూ చెప్తుంటారు కదా! "బంగారు నాకు నీ హృదయమనే పీఠం ఇవ్వు చాలు". పవిత్రమైన మనసును మనం సంపాదించ గలిగితే.... మొదటి సోపానాన్ని విజయవంతంగా అధిగమించినట్లే.

**న:**

"న" అనగా కాదు అని అర్థం. మనసు మంచిదైనప్పుడు చుట్టూ ఉన్నదేది నాది కాదు అన్న యదార్థం గోచరమవుతుంది. ఉన్నదంతా భగవదనుగ్రహంగా ప్రకటితమవుతుంది. అప్పటికి అహంకారానికి దేహంలో తావే లేకుండా పోతుంది. అహంకార రహితమైన దేహము కాస్తా... అందరికీ ఆసరాగా నిలుస్తుంది. దేహము కాస్తా దేవాలయంగా మారిపోతుంది. చేతలు–చేతులు, నడత–నడక, జీతం– జీవితము అన్నీ పవిత్రమై మనమెటు వెళ్ళినా సాయి సుగంధములు నలుదిక్కులా వ్యాపించిపోతాయి.

**జీ:**

జీవనము – సంజీవనమైతే, జీవితము – చరితార్థమైతే దేహము సాయి సందేశమును వ్యాప్తి చేయగలిగిన వాహనమై నిలుస్తుంది. "జీవితము'' నాలుగు అక్షరాలు. "వి" తీసివేస్తే జీతము మిగుల్తుంది. వి అనగా "విలువ". విలువైన జీతం కంటే విలువలు గల జీవితమే మిన్న అన్న భావన మనకు కేవలం మనసులోన మంచి – ఏది నాది కాదన్న ఎరుక వహించినప్పుడే కలుగుతుంది.

**వి:**

విశ్వ వ్యాప్తం చేయవల్సింది కేవలం సాయినామము కాదు సుమా... సాయి సిద్ధాంతములు కూడా! అదీ, ఆచరణాత్మకంగా ప్రకటింపబడాలి అప్పుడే "ఏ ఊర జూచిన... ఈ నామమే సుమీ! సత్యసాయి అనుచు నిత్యస్మరణ" అన్న స్వామి వాక్కులు యదార్థమయి నిలుస్తాయి. విశ్వవ్యాప్త సాయి సందేశ ప్రవాహాలకు కావాల్సింది సాయి భక్తులమయిన మనము ఏరులై... ఏకమై...

జీవనదులై... సాయిప్రేమ రస వాహినులుగా మారినప్పుడు మాత్రమే. అప్పుడు ఎటు జూచిన విశ్వవిరాట్ స్వరూపమైన సాయి దివ్య కార్యం ప్రకటింపబడుతుంది.

**త:**

తరాలు మారిన పరవాలేదు కానీ అంతరాలు మారుతున్నాయి. మన మధ్యలో, ఈతరం, ఆ తరం మధ్య ఉండే అంతరాన్ని ఛేదిద్దాం. సాయిని నమ్ముకున్న మన మధ్య అంతరాల దొంతరులు వద్దే వద్దు. మనం ముందు తరాల వారికివ్వాల్సింది సాయి సందేశంలోని హాయి, సాయి కార్యంలోని తీపి, సాయినామంలో మాధుర్యమే గానీ, ఇతరములు కావు. మన అందరి తలరాతలు సాయి విధాత ముందే వ్రాసాడు. మనమిక చేయవల్సింది సాయికార్య నిర్వహణమే అని నమ్ముదాం.

**మే :**

"మేము – మనము – అందరము" ఈ భావనలే నేడు మన మధ్యలో ఉండవలసింది. ఒక్క సేవకుడు రోజంతా పని చేసిన స్వామికి ఆనందం కలుగదు, అదే పది మంది సేవకులు చేయి చేయి కలిపి – పదం పదం పలికి.. గంటసేపు సేవ చేసినా... స్వామికి ఆనందం కలుగుతుంది అని మనం మరువద్దు. బేధాభిప్రాయాలు, మనస్పర్థలు మొదలగునవి మరిచిపోదాం. అందరం ఒక్కటే అన్న భావనతో జీవిద్దాం. "కలిసివుంటే కలదు సుఖం కలహిస్తే దుఃఖమయం, పరస్పరం ప్రేమిద్దాం – పరదూషణ మానేద్దాం... కుల బేధాలోద్దు మనకు భాషా భేధాలోద్దు... అంటరాని తనమొద్దు అందరం ఒక్కటిగా ఉందాం" అన్న పాటను శ్రీవారి సన్నిధిలో పాడినప్పుడు వారి కన్నులవెంట జాలువారిన ఆనందభాష్పాలు చచ్చేదాకా నేను మరువలేను. బంగారు! ఈ పాటలో నా జీవితము – నా సందేశమున్నది. ఈ పాట దేశాన్ని ఐక్యం చేస్తుందన్నారు నాడు స్వామి. పాటను పాడినందుకే అంతటి ఆనందాన్ని వారు అనుభవిస్తే... ఆ సందేశాలిని మనము ఆచరిస్తే ఇంకెంత ఆనందము అనుభవిస్తారో వారు ఆలోచించండి.

**సా:**

"సాయి అంటే ఓయీ అని సమాధానమిస్తా" అన్నారు బాబా వారు. భౌతికంగా మన మధ్యలో లేని సాయి ఎలా స్పందిస్తారు? అని చాలా మందికి సందేహం! అయ్యా. సాయి అంటే ఓయీ! అని పలుకడానికి అప్పుడు సాయి ఒక్కటే... కానీ కష్టంలో ఉన్న వాడు నేడు సాయి అంటే, వేయిమంది సాయి భక్తులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు అని ముందుకు ఉరికినప్పుడే ఆ సాయి వాక్కు సత్యమై నిలుస్తుంది.

**యి:**

యించు యించుకీ సాయినామం ఎప్పుడూ వెళ్తుందంటే... ఇంటింటా జీవిస్తున్న సాయిభక్తులు త్రికరణ శుద్ధిగా సాయి సందేశములను అనుష్టానం చేసి ఆకార మానవులుగా కాక ఆచరణ మానవులుగా వెలిగినప్పుడు మాత్రమే యించించు సాయి సందేశము వ్యాప్తి గావించబడుతుంది. భజనలు, నగర సంకీర్తనలు, అర్చనలు, హెూమములు, ధ్యానములు, శిబిరములతో పాటుగా కష్టనష్టములలో ఉన్నవారికి సాయం చేయడానికి యిక్కడ మేమున్నాం అని కన్పించినప్పుడే సార్థకత.

**సం:**

సంపద! ఏది నిజమైన సంపద... అధికారము, అనుభవము, పేరు, ప్రఖ్యాతి ఇవి ఏవీకాదు అన్న పరమసత్యాన్ని మనం కాస్తా తెలుసుకుని, సాయి ఆధ్యాత్మ సంపదనే నిజమైన సంపదగా ఎంచి... తద్వారా సాయి కార్యంలో ప్రవేశించి నప్పుడు మాత్రమే మనం సాయి సందేశమును సైనికులై స్థైర్యంతో ప్రకటించగలము. అట్లు కానప్పుడు, చేతలు మాటల మధ్యలో అప్రకటితమైన అంతరాయం కన్పిస్తుంది. అప్పుడిక ఎవ్వరు మనలను సాయిభక్తులుగా నమ్మే పరిస్థితి కనిపించదు. మునుముందు తరాలవారికి సాయి సంపదను చేర్చాలనుకున్న మనమంతా నిస్వార్థమైన దృక్పథంతో జీవించినప్పుడే నిజమైన సంపదను మన వారసులకివ్వగలము. ఓసారి గ్రామసేవలు చేసుకుని వచ్చిన యువకులకు ఏకాంత సౌధ సంభాషణమును అనుగ్రహించిన స్వామి ఇలా

అన్నారు "బంగారు! మీరిలా సేవలు చేస్తుంటే ముందు తరాలవారు మీ ఫోటోలు చూపించి మా నాన్న, మా తాత సాయి సేవకులు అని చెప్పుకుంటారు" అట్టి సేవలకు సిద్ధమవుదాము అంతేగానీ Name, Fame Power & Position అంటూ జీవిస్తే మాత్రము మనము చరిత్ర హీనులుగా మిగిలిపోతాము.

## దేశం

"దేశమును ప్రేమించుమన్న... మంచి అన్నది పెంచుమన్న" అన్న మాటకు దేహమే ప్రధానము. దేశమైన సరే, మన అందరి సులక్షణ, సుశిక్షిత, సుసంపన్నమైన దేహములందే ఉన్నదన్న సత్యమును గుర్తించుకుని సాయి సందేశమును సవ్యసాచులమై, సత్య పోషకులమై.. సాయి కార్య సారథులమై ముందుకు ఉరకాలి. అప్పుడిక సాయి యుగం తప్పక ప్రకటితమవుతుంది.

"మన జీవితమే సాయి సందేశము" అన్న వాక్యములోని అక్షరములను ఆధారంగా చేసుకుని వ్రాసిన ఈ వ్యాసము మన అందరినీ ఆ సాయినాధుని దివ్య శ్రీ చరణాలకు మరింత దగ్గర చేయలన్న పరిపూర్ణ ప్రేమాను రాగములతో అందరికీ వందనముతో ఆ సాయినాధుని సన్నిధికి మంగళములతో శెలవు.




## భక్తుల చరితమే - సాయి భాగవతం!

భగవంతుడైనా సరే... భక్తులకు వశుడై.. పరవశుడై తనను తాను భక్త విజయ గాథలలో పాత్రగా మలచుకుని, యుగ యుగములుగా తన భక్తుల చరితల్లో ఒదిగిపోయి, తమ భక్తులలో సంస్కారమును పొదిగి... తరతరాలకు స్ఫూర్తినందిస్తున్నాడు.

భక్త ఆంజనేయుడు, భగవంతుడు అయిన శ్రీరాముని దివ్యశక్తికి నిలువెత్తు నిదర్శనమైనాడు... భక్త ధ్రువుడు, భగవంతుడు అయిన శ్రీమన్నారాయణుని వాత్సల్యాన్ని జనులకు ప్రకటించినాడు... భక్త ప్రహ్లాదుడు, భగవత్ శక్తిని మూడు లోకాలకు చాటిచెప్పినాడు.... భక్త మార్కండేయుడు, భగవంతుడు అయిన భక్తవ శంకరుడి ప్రేమకు అమృత రూపమై నిలిచాడు....

యావత్ భాగవత కథలన్నీ, భక్తుల శ్రద్ధకు, భక్తికి, అచంచల విశ్వాసమునకు, అజరామరమైన ప్రేమకు, శరణాగతికి... అక్షయ అక్షర రూపమే సుమా... ఇది సత్యం!!! భక్తులను, వారి జీవితాల్ని, వారి జీవన శైలిని, వారి సేవా దృక్పథాన్ని, వారు నమ్మే విలువలను, గమనిస్తే వారు నమ్మి, కొలిచే భగవంతుడు యొక్క విశ్వవిరాట్ స్వరూపం మన కళ్ళకు తప్పక గోచరం అవుతుంది.

శ్రీ సత్యసాయి భగవానుడి దివ్య చరితం కూడా అంతే... స్వామి వారి భక్తుల దివ్యానుభవాల సంకలన సమాహారమే. యావత్ విశ్వవ్యాప్తంగా కోట్ల మంది సాయి భక్తులు చేరి స్వామి వారి 92వ పుట్టు పండుగను జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంగా... ఈ నా భావనలు పాఠకులతో పంచుకునే ప్రయత్నానికి రూపమే ఈ ప్రత్యేక వ్యాసం : "భక్తుల చరితమే - సాయి భాగవతం".

మనం అందరం గమనించే ఉంటాము, ఎవరైనా మొదటిసారి కలిసిన భక్తులు మాట్లాడుకుంటున్న సందర్భాలు :

"ఏమండీ, మీరు స్వామి భక్తులు ఎలా అయ్యారు? స్వామితో మీ అనుభవాలు చెప్తారా? స్వామి వారి సేవలు ఎలా చేస్తున్నారు?" ఇలా అడుగుతుంటాం. అవునా?

అలాగే, స్వామి గురించి తెలియని వారు కూడా సాయి భక్తులను చూసినప్పుడు ఇలాంటి ప్రశ్నలే వేస్తుంటారు... కదా?

అంటే స్వామి వారి చరిత్ర అడిగి తెలుసుకోవడం కంటే భక్తుల అనుభవాలు, వారి ప్రవర్తన, బాబా వారి వల్ల వారి జీవితంలో కలిగిన పరివర్తన గురించి తెలుసుకోవాలనుకుంటారు. తద్వారా స్వామి శక్తిని గ్రహించే ప్రయత్నం చేస్తారు. ఈ విధంగా చూస్తే బాబా వారిని తెలుసుకోవడం అంటే... వారి భక్తుల భాగవత కథా శ్రవణమే అని తెలుస్తుంది.

శ్రీవారి పుట్టు పండుగ సందర్భంగా... నా జీవితంలో నేను అతి సమీపం నుండి పరిశీలించిన కొద్దిమంది భక్తుల జీవనశైలిని మీతో పంచుకోవాలన్న అభిలాషతో ఈ ప్రయత్నం చేస్తున్నా.

## శ్రీ సత్యసాయిని తన ఇంటి పేరు చేసుకున్న శ్రీకాంత్ :

చిన్న నాటి నుండి బాబా వారికి ఆకర్షితుడై, వివిధ కారణాంతరాల వల్ల చదువు మధ్యలో ఆపివేసి, మధ్య తరగతి కుటుంబ నేపథ్యమే అయినా... ఎప్పుడూ సేవ చేయాలన్న ఆకాంక్షతో జీవించేవాడు శ్రీకాంత్.

15 సంవత్సరాల క్రితం కాలేజీ నుండి తిరిగి వచ్చే సమయంలో రోడ్డు ప్రక్కన ఆకలితో అలమటించే ఒక అన్నార్తుని చూసి హృదయం ద్రవించి తనదగ్గర ఉన్న రెండు రూపాయలతో ఒక బ్రెడ్ ముక్క కొని ఎంతో ప్రేమతో ఆతనికి

అందించాడు. (బెగ్గర్స్‌కి డబ్బు ఇవ్వద్దు అని స్వామి మాటను నమ్మాడు) బస్ కోసం పెట్టుకున్న డబ్బులు అలా ఉపయోగించి, తను బహుదూరం నడిచి ఇంటికి చేరుకున్నాడు. కానీ సాయం అందుకున్న వాడి కళ్ళలో ఆనందం చూసాడు... తన హృదయంలో జనించిన సంతృప్తిని పూర్తిగా అనుభవించాడు... అలా మొదలయింది సేవా అసిధారావ్రతం... గత 15 సంవత్సరాలుగా ఒక బ్రెడ్ ముక్కతో మొదలైన సాయి సేవా వాహిని... ప్రతి నెల సుమారు 600 మంది దీనులకు, రోగులకు, అనాథలకు ఈ విధంగా నారాయణ సేవ చేస్తున్నాడు. తనను చూసిన తోటి కుటుంబ సభ్యులు, భక్తులు, స్నేహితులు మరియు బాలవికాస్ చిన్నారులు తమకు తోచినంతగా శ్రీకాంత్‌కి సాయం అందిస్తూ... సాయి సేవలో భాగం వహిస్తున్నారు.

ఎవరైనా నీ పేరు ఏమిటంటే... తడుముకోకుండా నా పేరు సత్య సాయి శ్రీకాంత్ అంటాడు... ఇది హైదరాబాద్‌లోని ఆనందనగర్లో నేను చూసిన సాయి భక్త దర్శనం... నిదర్శనం!

## స్వంత ఇంటినే సాయి సేవా కేంద్రం చేసిన వేణి రంగారావు దంపతులు:

తండ్రి ఉన్నా ప్రయోజనం కనబడలేదు, అమ్మ పోషణలో పెరిగి, ఆవిడ శిక్షణలో ఎదిగి, ఏదో డిగ్రీ చేసి... ఉన్న ఇద్దరు తమ్ముళ్ళను చదివించి ప్రయోజకులు చేయాలన్న ఒకే సంకల్పంతో జీవించాడు ఈ సాయి భక్తుడు కొత్తమసు రంగారావు.

చిన్న ఉద్యోగం చేసే తనకు బాబా వారి భక్తులతో పరిచయం అయింది. సేవా దృక్పథం అలవడింది. మంచి నడవడితో..... చిన్న చిన్న పనులు కూడా బిడియం లేకుండా చేస్తూ... అందరి మన్ననలు అందుకుంటూ అనతి కాలంలోనే ఉన్నత ఉద్యోగం చేసే స్థాయికి చేరాడు. సాయి సంస్థ సేవల్లో చురుగ్గా పాల్గొనేవాడు.

తమ్ముళ్ళిద్దరూ కూడా వివాహాలు చేసుకుని విదేశాలలో స్థిరపడ్డారు. తన భార్య కృష్ణవేణి, బిడ్డ ప్రశాంతిలతో... అమ్మను చూసుకుంటూ ప్రశాంత జీవనం గడుపుతున్నాడు. భార్య వైపు వారు సాయి భక్తులు కాకపోయినా, భర్తను చూసి... తద్వారా స్వామిని చూసి, సేవ చేయాలన్న దృక్పథం అలవరుచుకుంది కృష్ణవేణి.

కళ్ళకు కాస్త సమస్యలున్నా... ఇంటిని చూసుకుంటూ... అత్తయ్యకి సేవలందిస్తూ... పాపాయి ఆలనా పాలనా చూస్తూ, ఆ సోదరి సాయి సేవల్లో పాల్గొన్నారు. తనకు వచ్చిన కుట్టు పనిని ఆధారం చేసుకుని కొంత మందికి ఇంటి పట్టునే ఉచితంగా కుట్టుపని శిక్షణ ఇచ్చేవారు.

కాలక్రమేణా... సొంతిల్లు తీసుకుని బోయినపల్లిలో స్థిరపడ్డారు. సేవ చేయాలన్న తపన వారిరువురిని ఊరుకోనివ్వలేదు. వారింటినే చిన్నపాటి శిక్షణా కేంద్రంగా మార్చేశారు. స్థానికంగా ఉన్న శ్రేయోభిలాషుల సాయంతో... భావ సారూప్యం ఉన్న స్వచ్ఛంద సంస్థలతో చేరి... స్వామి వారిచ్చిన దివ్య ప్రేరణతో ఇప్పటిదాకా గత ఐదు సంవత్సరాల కాలంలో కనీసం 500 మంది మహిళలకు విడతల వారిగా మూడు నెలల ఉచిత ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ అందించారు.

రోజు రోజుకు పెరుగుతున్న అర్హులైన అభ్యర్థులకు సేవలందించాలన్న తపనతో... వారు తమ ఇంటి మీద 'కొత్త' నిర్మాణం చేసి, ఒక కేంద్రాన్ని కట్టి కుట్టు శిక్షణతో పాటుగా.... మెహిందీ, రంగోలి, కుందన్, థ్రెడ్ నగలు, గ్రీటింగ్ కార్డ్స్ మరియు పేపర్ నగలు మొదలగు అంశాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నారు.

స్వామి వారిచ్చిన స్ఫూర్తితో ఇంటినే సాయి ధామంగా... సాయి శిక్షణ కేంద్రంగా నిలిపారు ఈ పుణ్య దంపతులు... సాయి దివ్యకార్యంలో మరో ప్రేమ జ్యోతి వెలిగించారు... ఆ వెలుగు చూసిన వాళ్ళల్లో నేను ఒకడిని కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

## గణేశ్, మూర్తులు... ముమ్మూర్తులా సాయి ప్రేమకు చిహ్నాలు :

అత్యంత యుక్త వయసులోనే సాయి భక్తులై... అహరహం సేవ చేయాలన్న ఆకాంక్షతో తపించేవారు వీరు. స్వామి వారు చేపట్టిన సాయి సుజల స్రవంతి పథకం వారిని కదం తొక్కించింది. అంత పెద్ద స్థాయిలో కాకపోయినా... తమకు చేతనైన స్థాయిలో సేవించాలనుకున్నారు. అనుకున్నంతలో వారికి విశాఖపట్నం దగ్గర్లో అత్యంత దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్న గిరిజనులు కనిపించారు. వారు రోజూ త్రాగుతున్న కలుషితమైన నీరు వారి రుగ్మతలకి కారణం అని ఎంచారు. ఏదైనా చేయాలని సంకల్పించారు. సాయినాథుడు అండగా... దండగా ఉన్నాడన్న ఏకైక ప్రేరణతో అడవిబాట పట్టారు... ఎప్పుడు

సమయం ఉంటే అప్పుడు వెళ్ళారు... కొండ కోనల్లో నాగరికతకు దూరంగా ఉన్న వారికి స్వామి ప్రేమను రుచి చూపించే లాగా... ఆట, పాట, మాటలతో ఆరోగ్యం, ఆనందం, ఆదర్శం గురించిన, ఆలోచనలు కలిగించారు.

వారు త్రాగుతున్న మురికి నీరే రుగ్మతలకి కారణం అని వారికి అర్థం అయ్యే రీతిలో తెలియజేసి... వారు కూడా తోడు రాగా... కొండ కోనల్లో అందనంత ఎత్తుల్లో ఉన్న ప్రకృతి సిద్ధమయిన నీటి వనరులను గుర్తించి... అక్కడ నుంచి ఆయా గిరిజనుల ఆవాసముల దాకా పైపులు వేసి... వారిండ్ల ముందే ఒక సాయి జలసిరి (ట్యాంక్) ని ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీటిని అందించే ప్రయత్నం చేసారు. ఈ సాయి సోదరులు. సాయి ప్రేమ అలా సుజలంగా మారి... సాయి గంగా ప్రవాహమై గిరిజనుల హృదయాల్లో స్వచ్ఛతను సృష్టించి... సాయిబాబాను చూడాలన్న ఉత్సుకతను వారిలో కల్పించింది.

తదాదిగా... కొన్ని వందల ప్రాంతాలలో... ప్రభుత్వ వ్యవస్థ, సమాచార వ్యవస్థ, రవాణా వ్యవస్థ కూడా వెళ్ళని దుర్గమ ప్రాంతములలో ఇట్టి సుజల ధారలను ప్రవహింపజేశారు గణేష్ మరియు మూర్తి సోదరులు.

వీరి స్వార్థరహిత సేవలకు ముగ్ధులై ఎందరో వారితో చేతులు కలిపారు... గత దశాబ్ద కాలంగా కొన్ని వేల మందికి సాయిప్రేమను పంచారు. ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు సుమారు 1000 మంది గిరిజనులను ప్రత్యేకంగా తీసుకొని వచ్చి స్వామివారి దర్శనం చేయించడమే గాక వారిని ప్రశాంతి సేవల్లో సైతం పాల్గొనేలా చేశారు.

అడ్డు తగిలితే ఆగిపోకుండా... స్వామి నుండి నేర్చుకున్న నిస్వార్థ ప్రేమను ఆధారంగా చేసుకుని జీవిస్తున్న గణేష్ మూర్తులు ముమ్మూర్తులా సాయి ప్రేమకు నిలువెత్తు నిదర్శనాలుగా నిలిచారు.

## 'మేడ' ఇంటి పేరును సార్థకం చేసి, సాయి భక్తుల సేవలకు మేడలు, మిద్దెలు కట్టించిన మేడ శకుంతలమ్మ నరసింహులు :

యుక్త వయస్సు నుండే స్వామి ప్రేమానురాగాలు చవిచూసి... సేవా దృక్పథంతో జీవించిన పుణ్యమూర్తి శకుంతలమ్మ గారు. వివాహానంతరం కూడా భర్తను, ఐదు మంది బిడ్డల్ని సాయి సైనికులుగా తయారు చేసుకుంది. ఓ ప్రక్క

పెద్ద సంసారం... భర్త వ్యాపార వాణిజ్య వ్యవహారాలు ఉన్నా... ప్రశాంతి నిలయంలో ప్రత్యేక సేవల నిమిత్తం తమ తోటి స్నేహితురాళ్ళతో సాయి సంస్థ ద్వారా వెళ్లి వచ్చేది. వెళ్ళిన ప్రతిసారీ తోటి స్నేహితులందరు కలిసి ఉండేందుకు సరియైన సదుపాయాలు అక్కడ లేవని ఒకింత బాధ పడేది.

ఓసారి తన శ్రీవారితో "ఏమండీ స్వామి అక్కడ అంతగా చేస్తున్నారు... మనం కూడా ఏమైనా భక్తులకు సదుపాయం కల్పిద్దాం..." అన్నది. శ్రీమతి ఆరాటం, సేవా దృక్పథం అర్థం చేసుకుని వారు అచిర కాలంలోనే స్వామి వారి మందిరానికి అతి సమీపంలో అత్యంత భక్తి శ్రద్ధలతో "మేద అతిథి గృహం" నిర్మించారు.

భక్తులెవరైనా సరే అతి సరసమైన ధరలతో లేదా అవసరం అయితే ఉచితంగా ఉండేందుకై కావాల్సిన సకల సదుపాయాలూ కల్పించారు. స్వామి వారి 60వ పుట్టి పండుగతో మొదలైన ఆ సాయి సేవా వ్రతం ఆ దంపతులతో పుట్టపర్తిలో సాయికృప అన్న పేరుతో మరో ఆకాశ హర్మ్యాన్ని నిర్మింపచేసి ప్రశాంతి సేవలకై వచ్చే సేవాదళ సభ్యులకు యాత్రికులకు / భక్తులకు పూర్తి ఉచితంగా సదుపాయాలు చేశారు.

మరోప్రక్క హైదరాబాద్‌లో శివం ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థమై మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే గాక, శివం వెనుక భాగంలో నాలుగు అంతస్తుల ఈశ్వరమ్మ సేవా సదన్ అనే అద్భుత భవనం కట్టి స్వామి వారి సేవలకు వేదికగా అర్పించారు. అనంతపురంలో స్వామివారి స్వీయ పర్యవేక్షణలో శ్రీ సత్యసాయి వృద్ధ జనాశ్రమం కోట్ల రూపాయల వ్యయంతో కట్టించారు. శ్రీమతి శకుంతలమ్మ స్వామిలో ఐక్యమైనతరువాత హైదరాబాద్‌లో వారింటినే 100 మంది భక్తులు కూర్చునే మందిరంగా మలిచారు వారు.

వనరులు ఉన్నా వానరుల వలె జీవనం గడుపుతూ కాలాన్ని వ్యర్థం చేసుకుంటున్న ఈతరం వారికి ఈ దంపతుల నిస్వార్థ సేవాచరణం సర్వదా అనుసరణీయం.

తమ 82 వసంతాల జీవితాన్ని, తమ ధర్మపత్ని కీ॥శే॥ మేద శకుంతలమ్మ ద్వారా నేర్చిన సాయి ధార్మిక జీవితంతో... ఈ రోజుకి కూడా సాగించే మేద నరసింహులు వేలది సాయి భక్తులకు సుపరిచితులే. వారిని చూస్తే, గుండెకు

శస్త్ర చికిత్స చేసుకున్న వ్యక్తిలా కనిపించరు... కదిలే సాయి శక్తిలా కనిపిస్తారు.

ఇలా భక్తుల చరితలు ఈ పేజీలలో వ్రాయలంటే స్థలా భావం ఉంది... భూదేవిని కాగితం చేసి.. సముద్రాన్ని ఇంకులా చేస్తే తప్ప సాయి భక్తుల చరితలు వ్రాయటం సాధ్యం కాదు. కారణం, ఏ భక్తుడి జీవితంలోకి తొంగిచూసినా శ్రీ సత్యసాయి నాథుని సజీవ రూపం సాక్షాత్కరిస్తూ... మన మధ్యలో స్వామివారు తిరుగాడుతున్నట్లే ఉంటుంది ఇది సత్యం. మన అందరికి ఇలాంటి స్ఫూర్తి స్వామి వారు కల్పించారు... సాయి చరితలో మనమూ ఒక పాఠం అయ్యే ప్రయత్నం చేద్దాం. పోయే లోపుగా స్వామి కోసం... స్వామి అందించిన సేవా మార్గంలో పరిపూర్ణముగా జీవిద్దాం.

పదండి ముందుకు... పదండి ముందుకు
సాయి చరితం గానం చేద్దాం మనమంతా
భక్తుల చరితమే భావి తరాల వారికి అందిద్దాం
మీరూ... నేను... మనమూ అందరం సాయి
దివ్య కార్యంలో ముందుకు సాగుదాం

■



## Eswaramma: The Mother of Eeswara!

Her name itself reveals the divinity of her Son. In 1926, she gave birth to Bhagawan Sri Sathya Sai Baba.

During a conversation at Prashanthi Nilayam, scholar Ramasharma asked Baba whether His birth was Prasavam (delivery) or Pravesam (divine entry). Baba turned to Mother Eswaramma, seeking her account.

She shared her extraordinary experience: the conviction and divine presence she felt during those nine months, and after giving birth to Baba.

Then, Baba revealed: His birth was indeed Pravesam. He had chosen her as His mother.

Her death anniversary, we remember the divine Mother Eswaramma, whose selfless love nurtured the Avatar.

Samasta Lokaah Sukhino Bhavantu.



# ఈ రోజు "నేను"కి కారణం "బాలవికాస్" (1982-2018)

36 సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలు తలుచుకుంటే... శ్రీ సత్య సాయి బాబా వారు బాలవికాస్ ఉద్యమము ద్వారా నాలాంటి లక్షలాది మంది చిన్నారులను ఎంత ప్రభావితం చేసారో కదా అనిపిస్తుంది. బాలవికాస్ మరియు సాయి గురువులతో... భక్తులతో కొన్ని విశేషాలు పంచుకోవాలి అనిపించి ఈ ప్రత్యేక వ్యాసం వ్రాస్తున్నా... మీ అందరికి నచ్చుతుంది అనే అనుకుంటున్నా. సాయిరాం.

## బాలవికాస్ నాలో నిద్రాణమైన కళలను తట్టి లేపింది (1982):

బడి అయిన వెంటనే మా వీధిలో పిల్లలందరం తాడిపత్రి లో వున్న చింతకాయల సందులో వున్న ఖాళీ స్థలములో ఆడి... పాడి... గెంతి... పరిగెత్తే వాళ్ళం. ఏప్రిల్ మాసంలో అనుకుంటాను... వేసవి సెలవులు అప్పుడే ప్రారంభం

అయ్యాయి. నేను రోజూ కలిసి ఆడుకునే స్నేహితులు ఒక్కడూ కనపడలేదు. విచారిస్తే... వాళ్లంతా బాలవికాస్ జ్యోతక్క దగ్గరికి వెళ్లారు... మే 6వ తేదీ ఎదో డ్రామాలు వేసేందుకు సిద్ధం అవుతున్నారని తెలిసింది. నాకు కాస్తా కుతూహలం కలిగింది. అసలు ఏమిటీ వీళ్లు ఏమి చేయ బోతున్నారు అని. మే 6వ తేదీ శ్రీమతి ఈశ్వరమ్మ దినోత్సవం చాలా పెద్ద ఎత్తున జరిగింది. ఆద్యంతం నా స్నేహితులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వేలమంది ఆహూతులను ఆకట్టుకున్నాయి. అప్పుడు అనిపించింది... అరె నేనెందుకు వీళ్లలో లేను. సాయిబాబాను ఫొటోలో అప్పుడే చూసాను.

మరుసటి దినము... స్నేహితులతో చేరి మరిన్ని వివరాలు సేకరించాను. బాలవికాస్ తరగతి ప్రతి ఆదివారం జరుగుతుంది... ఉచితంగా మంచి విషయాలు నేర్పిస్తారు... కళలను ప్రోత్సాహిస్తారు... ఇలా చెప్పేసరికి నాకు బాగా ఆశ కలిగింది... ఇవన్నీ నాకు కూడా ఇష్టమే కదా... మరింత నేర్చుకోవాలి అని తల్లి తండ్రులకు చెప్పి చేరి పోయాను. అలా ఈ రోజు నేను కు అది కారణం అయింది.

## జీవన జ్యోతి – నాగ జ్యోతి: బాలవికాస్ గురువు:

మొదటి రోజు చాలా బెరుగ్గా... బిడియంగా బాలవికాస్‌కి వెళ్ళాను. నా స్నేహితులు అందరూ చాలా ఆనందంగా నన్ను జ్యోతక్క కు పరిచయం చేసారు. నాకిప్పటికి గుర్తే ఆమె నన్ను ఎంత ప్రేమతో దగ్గరికి తీసుకుందో... పైగా... స్నేహితులందరు నాకు పద్యాలు... పాటలు బాగా వచ్చని చెప్పారు. ఆవిడ నన్ను ఎంతో మురిపెంగా చూస్తుంటే చాలా ఆనందం అయింది. అప్పుడు నన్ను అడిగారు, ఏమి వచ్చు చేసి చూపించు అంటే, వెంటనే అల్లూరి సీతారామరాజు ఏక పాత్రాభినయం చేసేసా... ఇంకేముంది మొత్తం అందరూ భలే చప్పట్లు కొట్టారు. ఎంతో ఉత్సాహం ఇచ్చింది మా జ్యోతక్క. అలా ప్రారంభించాను నా బాలవికాస్ ప్రస్థానం. పక్క వాడిని అభినందిస్తే ఎంత నిద్రాణమైన విషయాన్ని ఆయన వెలికి తీయొచ్చు అని అక్క ద్వారా తెలుసుకున్నాను.

బాలవికాస్ జీవితంలో చుక్కానిగా మారింది... గురువు నావికుడు అయినారు. ఆదివారం ఎప్పుడొస్తుందా అని ఎదురు చూసే వాడిని. ఇంట్లో

కోపం చేసుకునే వాళ్ళు, నేను ఇలా దేవుడి విషయాల మీద ఆసక్తి ఎక్కువ చూపుతున్నందుకు... వెళ్లొద్దు అని కట్టడి చేసే వాళ్ళు... సినిమాకు వెళ్తున్నా... ఆటకు వెళ్తున్నా... పిన్ని దగ్గరకు వెళ్తున్నా అని చెప్పి మరీ బాలవికాస్‌కు వెళ్లే వాడిని. అంతలా ప్రభావితం చేసింది బాలవికాస్ - గురువు. ఇక ప్రతి రోజు భోజనం ఎలా తినే వాడినో అలాగే అక్క దగ్గరకు వెళ్ళి ఆవిడ అలవోకగా చెప్పే విషయాలు ఎంతో ఇష్టంగా వినే వాడిని.

పాటలు పాడటం, చక్కగా ధైర్యంగా ఎంత మందిలో అయిన మాట్లాడటం, వేదం నేర్చు కోవడము, అధ్యయన మండలిలో కూర్చోవడం, ధ్యానం చేయడం, భజనలో పాల్గొనడం, సేవకుడిలా సంస్థాగత కార్యక్రమాలలో పాల్గొనడము, కథలు చెప్పడం, మహనీయుల చరిత్రలు చదవడం, నాటకాలు వేయడం, నగర సంకీర్తనలో పాల్గొనడం, కవితలు వ్రాయడం, మురికి వాడల్లో సేవలు చేయడం, గ్రామాలకు వెళ్లడం, ప్రశాంతి నిలయంలో సేవలు చేయడం, ఇలా ఎన్నెన్నో విషయాలు నేర్చుకోవడానికి బాలవికాస్ వేదికగా నిలిచింది.

పిల్లలూ... ఈ రోజు మనం బాలవికాస్ వెళ్తున్నాము అంటే, అది కేవలం మన పూర్వ జన్మ సుకృతము అనుకోవాలి. లేదంటే ఇంత మంచి అవకాశం కోట్ల మంది పిల్లలకు రావాలి కదా? అంత మంది వుంటే స్వామి మనకే ఇచ్చారు ఇలాంటి అవకాశం. మునుముందు మన దేశానికే మనము తలమానికం కావాలంటే ఇప్పుడు మనము క్రమం తప్పకుండా బాలవికాస్ వెళ్ళాలి సుమా... అదీ కాక వేసవి సెలవుల్లో రోజూ కూడా బాలవికాస్ వెళ్లొచ్చు. నిజం చెప్పాలంటే వేలు డబ్బులు తీసుకుని బయట వాళ్ళు సమ్మర్ క్యాంప్స్ పెట్టి చెప్తున్నదానికి 100 రేట్లు ఎక్కువగా మనము బాలవికాస్‌లో నేర్చుకోవచ్చు

గురువులకి కూడా నా విన్నపం ఏమిటిఅంటే... మనము బాలవికాస్‌కు వచ్చే చిన్నారులను మన పిల్లలే అన్నట్లు చూసుకోవాలి. వారికి కష్టం వస్తే అమ్మా నాన్న కంటే ముందే మనతో వాళ్ళు చెప్తే... మన సలహాలు అడిగితే ఇక ఒక గురువుగా మన జన్మ సార్థకం అయినట్లే. నిజం. గత 3 దశాబ్దాల కాలం నుండి మా జ్యోతక్కని సంప్రదించి మాత్రమే నేను ఏ పనైనా చేస్తాను... అక్క కు నేను వ్రాసినవి, నాకు అక్క వ్రాసిన ఉత్తరాలు ఈ రోజుకి కూడా దాచి పెట్టుకున్నాను... మా అక్క, నన్ను తల్లిలా, స్నేహితురాలిగా, మార్గదర్శిగా, నిలచి

చూసుకుంది చిన్నప్పుడు. ఇప్పుడు నేను మా అక్కను అంతే ప్రేమతో చూసుకుంటున్నాను. చచ్చే దాకా మా ఇద్దరి మధ్య బాలవికాస్ బలమైన బంధం ఏర్పరిచింది.

అసలు, గురువులందరూ... స్వామి వారిని ఈ తరం వాళ్లకు తమలో చూపించే ప్రయత్నం నిజాయతీగా... సహజంగా చేయ గలిగిన నాడు, ఒక్కో బాలవికాస్ గురువు కూడా లక్ష మంది సాయి సైనికులను తయారు చేయొచ్చు. ఒక్క జ్యోతక్క మాత్రమే కాదు...

నాగ జ్యోతి మరియు నాగభూషణ రావు
అనీల్‌కుమార్ నలబాల అంజనయ్య
నలుగురి నడుమ నను చేర్చి నవ్య భావనలు నేర్పితివి
అందుకో వందనములు శ్రీ సత్య సాయి
అని మొక్కు కుంటుంటా ప్రతి రోజూ...

నేను, ఒక బాలవికాస్ విద్యార్థిలా నేర్చుకున్న సంస్కారం ప్రతి దశలో నన్ను ఉత్తమ వ్యక్తిలా తీర్చి దిద్దుతూనే వుంది. Class X, Inter, B.Sc., LL.B., FCS ఇలా ఎన్నో ఉన్నత చదువులు చదివినా... లక్షలు సంపాదించినా... స్వామి వారు బాలవికాస్ ద్వారా నాలో పాదుకొల్పిన లక్ష్యాలను మాత్రం మరవ కుండా... చచ్చే లోపుగా చచ్చిన తరవాత బ్రతికే పనులు చేయాలని ప్రయత్నం చేస్తూనే వున్నా. ఇప్పుడిక అన్ని వదులుకుని, సంపాదించిన దాన్ని ఆధారం చేసుకుని, స్వామి బాలవికాస్ ద్వారా నేర్చుకున్న ఆదర్శాలని అనుక్షణం ఆచరించే ప్రయత్నం చేస్తున్నా...

పిల్లలందరికీ శుభాకాంక్షలు అందిస్తూ... బాలవికాస్ ఉద్యమములో సర్వం ధారపోసి సాయి యుగాన్ని సృష్టించే గురువులందరికి, స్వామి వారికి నన్ను నేను అర్పించుకుంటున్నాను.




# ఏది ధన్యత???

శ్రీ సత్యసాయి బాబా వారి 93వ పుట్టు పండుగను భక్తి శ్రద్ధలతో విశ్వ వ్యాప్తంగా జరుపుకుంటున్న స్వామి వారి భక్తులందరికీ శుభాకాంక్షలు. అందరి హృదయాలలో నివసించి నడిపించే నడయాడు దేవుడు శ్రీ సత్యసాయి నాథునికి శరణాగతి.

మనము సాధారణంగా నిత్య జీవితంలో ఎంతో మంది సాయి భక్తులను కలుస్తుంటాము, ముచ్చటిస్తుంటాము. వారితో చేరి సత్సంగములో సమయం గడుపుతుంటాము కదా!!! ఒక్కసారి కాస్త ఆలోచించి మనకు గుర్తుండే చర్చనీయాంశములు ఒకచోట వ్రాసుకుందాము.

ఉదాహరణకు, స్వామి వారితో అనుభవాలు, స్వామివారి సాహిత్యము, సాధన, భజన, సంగీతము, బాల వికాస్, ఆధ్యాత్మికత, అనుష్ఠానము, నారాయణ సేవ, గ్రామ సేవ, వర్తమాన నాయకత్వము, సత్యసాయి సంస్థలు, సాయి సంస్థల భవిష్యత్తు, అసలు సేవలు ఎలా జరగాలి.... ఇలా ఎన్నో అంశాల మీద మనము చర్చించుకుంటూ ఉంటాము కదా!! చర్చించినంత మాత్రమున మనం

మారిపోయినట్లా? మనము స్వామి వారు చూపిన బాటలో నడిచినట్లా? భావనలతోటి, ఆలోచనలతోటి, చర్చలతోటి ధన్యత వస్తుందా? ప్రచారము కంటెను ఆచరణ ప్రధానమన్నారు కదా స్వామి వారు. వేల సందర్భాలలో వారు మనకు నేర్పింది ఇదే కదా! మరి జీవితములో ధన్యత ఏదంటారు? మాటలా.. చేతలా.... ఆధ్యాత్మికతయా... కాస్త ఈ వ్యాసంలో చర్చిద్దాము.

కర్ణుడికి దాన కర్ణుడని కదా పేరు. ఒకనాడు శ్రీకృష్ణుడు ప్రొద్దున ప్రొద్దున్నే కర్ణుని భవనానికి వెళ్ళాడట. అప్పుడు కర్ణుడు స్నానానికి తయారవుతున్నాడు. తలకు నూనె రాసుకుంటున్నాడు. కర్ణునికి ఎడమ వైపు రత్నాలు పొదిగిన బహువిలువైన నూనెగిన్నె ఉన్నది. కృష్ణుడు వస్తూనే కర్ణా! ఆ గిన్నె చాలా బాగున్నది నాకిస్తావా? అని అడిగాడు.

వెంటనే కర్ణుడు తీసుకో కృష్ణా అంటూ ఎడమ చేత్తో ఆ గిన్నె ఇచ్చాడు. కృష్ణుడు అదేమిటి కర్ణా ఎడమ చేత్తో ఇస్తున్నావు? కుడిచేత్తో కదా మంచి పని చేయాలి? అన్నాడు. అందుకు కర్ణుడు

**క్షణం చిత్తం క్షణం విత్తం।**
**క్షణం జీవిన మావయా॥**
**యమస్య కరుణా నాస్తి।**
**ధర్మస్య త్వరితా గతిః॥**

అర్థము: కృష్ణా! ఎడమ చేతిలోని గిన్నె కుడిచేతి తీసుకునే లోపే ఏమవుతుందో తెలియదు. లక్ష్మి చంచలమైనది. మనసు మరింత చంచలమైనది. యముడా దయలేనివాడు. జీవితము మరు క్షణం ఎలా మారుతుందో తెలియదు. కనుక గిన్నె ఈ చేతి నుంచి ఆ చేతికి పోయ లోపలే ఏ మార్పైనా రావచ్చు. అందుకనే ధర్మకార్యాన్ని ఆ క్షణమే చెయ్యాలనే హితోక్తి ననుసరించి ఇలా చేసానని అన్నాడు. అప్పుడు కృష్ణుడు కర్ణుని వివేచనకు సంతోషించి ఏదైనా వరం కోరుకోమన్నాడు. అందుకు కర్ణుడు

**దేహీతి వచనం కష్టం ।**
**నాస్తీతి వచనం ॥**
**దేహీ నాస్తీతి యద్వాక్యం ।**
**మా భూజన్మని జన్మ నీ ॥**

అర్థము : కృష్ణా! యాచించడం ఎంత కష్టమో, లేదని చెప్పడం కూడా అంతే కష్టం. అంతే కాదు నీచం కూడా. కనుక ఏ జన్మలోనూ దేహి (కావాలి) మరియు నాస్తి (లేదు) అనే ఈ రెండు మాటలు నా నోటివెంట రాకుండునట్లు అనుగ్రహించు అని కోరాడు.

దీన్ని బట్టి కర్ణుడి వ్యక్తిత్వం ఎంతటి మహోన్నత మైనదో అర్థమవుతుంది. దానం విషయంలో సదా సాత్వికమే... ప్రదానం చెయ్యాలనే సంకల్పం కలుగగానే ఆదరణతో భగవదర్పణ బుద్ధితో ఎలాంటి ఫలాపేక్ష లేకుండా రెండవ చేతికి కూడా తెలియనంత రహస్యంగా దానం చెయ్యాలి. దానం చేసి నేను చేశానని డప్పు కొట్టుకోకూడదు.

ఏదైనా మంచి పని చెయ్యాలని అనిపించిన వెంటనే చేసెయ్యాలి. ఆలస్యం విషం లాంటిది అంటారు జ్ఞానులు. స్వామి వారి భక్తులకు పైన పేర్కొన్న ఈ రెండు సుభాషితాలు కూడా తారక మంత్రాలు కావాలి. అప్పుడే ధన్యత చేకూరుతుంది. మనము స్వామి భక్తులమైనందుకు జీవితము సార్థకత చెందుతుంది.

మన చుట్టూ ఎన్నో వందల మంది ఉంటారు. ఎన్నెన్నో అనుకూల, అనానుకూల పరిస్థితులు అందరినీ చుట్టి ఉంటాయి. స్వామి వారి భక్తులమైన మనకు ప్రక్కవాడి స్థితి, గతి, రీతి, మతి, అన్ని అర్థం అవుతుంటాయి. అర్థం చేసుకోగల మనసుంటే మనము ధన్యులము కాదు. స్పందించే దేహము కూడా ఉన్నప్పుడే సుమా మన జీవితము ధన్యము అవుతుంది.

ఈ మధ్యకాలంలో కేరళలో కనీ వినీ ఎరుగని విధంగా భయంకరమైన వర్షము. వరదలు వచ్చి జన జీవితాన్ని క్షుద్రము చేసాయి కదా! మనలో ఎంతో మంది ఎంతో కొంత తమకు తోచినంత సాయం చేసి ఉండొచ్చు. కానీ మనము స్వామి భక్తులము కాబట్టి అది ఏమీ అంత గొప్ప విషయం కాదు అనుకుంటాను. అతి సామాన్యమైన జీవితాలను గడుపుతూ లౌకికమైన ప్రపంచములో ఉంటున్న వారు ఎలా స్పందించారో చెబుతాను.

1. హైదరాబాద్‌లోని అంబేద్కర్ బస్తీలో, పోలీస్ వాళ్ళ ఆధ్వర్యంలో మూడు నెలల కుట్టు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాము. ఆ బస్తీ ఆడవాళ్ళు, చదువు, సంధ్య లేని వాళ్ళు. వాళ్ళు అంతా వీధులలో ప్లాస్టిక్ పూల గుత్తులు,

పూసలు, క్యాలెండర్లు, జెండాలు, పళ్ళు, పూలు మొదలగునవి అమ్ముకుంటూ అతి దుర్భరమైన జీవనం గడుపుతుంటారు. వాళ్ళకు శిక్షణ ఇచ్చే టీచర్లు కేరళ విధ్వంసము గురించి చెపుతుంటే ఆ సామాన్య మహిళలు అందరూ తలా ఒక 50 రూపాయలు పోగేసుకుని సుమారు 1200 రూపాయలు కేరళ సాయం కోసమని అందించారు. ఈ విషయం నన్ను బాగా ప్రభావితం చేసింది. బస్తీలో ప్రతి రోజూ ఏదో ఒక గొడవల వల్ల పోలీసులు వచ్చే వాతావరణం అది. కానీ స్పందించే హృదయం మాత్రం చాలా స్వచ్ఛంగా ఉంది.

2. మోహిత్ గుర్జర్ అని ఒక మిత్రుడు, చాలా పెద్ద చదువులు చదివి అతి పెద్ద కంపెనీలకు సలహాలు ఇస్తుంటారు. చాలా గొప్ప సంపాదన ఉంది. చిన్న కుటుంబము చింతలు లేని కుటుంబము. చుట్టూ ఉన్న జనము అనానుకూలతలు చూసి అతను గత పది నెలలలో తాను సంపాదిస్తున్న దానిలో సుమారు 20% ముందు వెనక ఆలోచించకుండా ఖర్చు చేసాడు. ఇంట్లో చర్చకు వచ్చింది విషయం. తాను అన్నాడట చూడండి దేవుడు ఎంతో దయతో నాకు మంచి తెలివితేటలు, డబ్బు, అధికారం ఇచ్చాడు. మరి నేను ఖర్చు చేస్తున్నది జల్సా కాదు కదా! మన చుట్టూ బాధలలో ఉన్న వారికి సాయం చేయడం ఒక వరం కదా! అంటూ రాఖీ కట్టడానికి వచ్చిన అక్క చెల్లెళ్ళకు కూడా చెప్పి వారికి ఇవ్వాలని పెట్టుకున్న 15,000 రూపాయలు కాస్తా కేరళ వరదల వలన బాధలలో ఉన్న అక్క చెల్లెళ్ళ వంట సామాను కోసం విరాళం పంపించాడు.

3. కేరళలో విధ్వంసము మాటలలో చెప్పలేనిది. కళ్ళారా చూస్తే... కాస్తా ఏమి చేయొచ్చో బోధ పడుతుందని, బాధ పోతుందని నిర్ణయించి హైదరాబాద్ నుండి కేరళకు వెళ్ళాను. అక్కడ వడకెక్కర అనే గ్రామములో సుమారు పదిహేను అడుగుల నీళ్ళు వచ్చి అందరూ ఘోరంగా దెబ్బ తిన్నారు. గ్రామ ప్రధాని ఆంబ్రోస్ మాట్లాడుతూ అయ్యా! మాకు త్రాగునీరు మాలిన్యమై చాలా ఇబ్బందిగా ఉంది. మీరు దయ ఉంచి ఇంటికొక వాటర్ ప్యూరిఫైర్ ఇప్పించండి అని అడిగారు. నాకేమో ఆశ్చర్యం, భయం కలిగాయి. అయ్యా! ఏదో మాకు చేతనయినంత సాయం చేయగలం,

వీలయితే ఒక RO Plant పెట్టగలము అని, కాస్త బాధతో నాలో నేను వ్యథతో, అయ్యో అంత మందికి ఇచ్చే శక్తి నాకు లేదని తలుస్తూ ఇంకో గ్రామానికి బయలు దేరాను. అదే సమయంలో నాకొక email వచ్చింది. అయ్యా! మీరు కేరళలో చాలా సేవలు చేస్తున్నట్లు విన్నాము. మీకు 4000 వాటర్ ప్యూరిఫైర్స్ పంపుతాము. వాటి విలువ సుమారు కోటి ఇరవై లక్షలు. దయ ఉంచి అవసరంలో ఉన్న కేరళ కుటుంబాలకు చేర్చండి అని దాని సారాంశము. ఆ ఇమెయిల్, ప్రఖ్యాత TTK Prestige సంస్థ నుండి Director శంకరన్ పంపింది. నేను ఒక్క క్షణం స్థాణువై నిలిచిపోయాను. ఆ తరువాత వారు పంపిన 4000 వాటర్ ప్యూరిఫైర్స్ అల్లెపీ మరియు ఎర్నాకుళం జిల్లాలోని పది గ్రామాలలో అత్యంత అవసరంలో ఉన్న వారికి అందించాము.

4. కేరళ వరద ప్రాంతాలలో పర్యటిస్తున్నప్పుడు ప్రతి ఇంట్లో గృహోపకరణాలు నీళ్ళలో మునిగి పనికి రాకుండా పోయాయని గుర్తించాను. హైదరాబాద్ జాతీయ నిర్మాణ సంస్థ ఉంది. Director General శ్రీ భిక్షపతి గారు అక్కడ తెలంగాణలోని 31 జిల్లాలలో అత్యంత వెనుకబడిన సమాజముల నుండి కేవలం 10వ తరగతి పాస్ అయి ఏ జీవనాధారం లేని పిల్లలకు ఉచితంగా నిర్మాణ రంగానికి సంబంధించిన వివిధ పనులలో శిక్షణ ఇస్తారు. వారికి విషయం చెప్పి ఒక 100 మందిని కేరళకు పంపించ వచ్చా అని అడిగాను. కేవలం మూడు రోజుల వ్యవధిలో సుమారు 120 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్య నిర్వాహకులు సేవ చేయాలన్న ఒకే ఒక్క ఆలోచనతో బయలు దేరారు. 36 గంటలు రైలు ప్రయాణం. అక్కడ ఎర్నాకుళం జిల్లాలో ఏడు రోజుల పాటు సుమారు ఐదు గ్రామాలలో మకాం వేసి సుశిక్షితులైన సైనికులుగా సుమారు 3000 గృహోపకరణాలు, నిరుపయోగంగా మారిన వాటిని పని చేసే విధంగా తీర్చి దిద్దారు. ఎర్నాకుళం Collector శ్రీ సఫీరుల్లా ఈ సేవకులు పనితనం చూసి అచ్చెరువొంది వారు పని చేస్తున్న గ్రామాలకు స్వయంగా వచ్చి ఉత్సాహ పరచడమే కాకుండా జిల్లా కార్యాలయం నుండి వాళ్ళకు కావాల్సిన సర్వ సదుపాయాలూ అందించారు. చివరి రోజు అందరినీ తన కార్యాలయానికి

పిలిపించి అందరికి సేవా స్ఫూర్తి ప్రశంసా పత్రాలు, రజత పతకాలు అందించారు.

పైన ఉదహరించిన ఏ ఒక్క సంఘటనలో కూడా భక్తుల లేరు. వారి నేపథ్యం ఆధ్యాత్మికత కాదు. వారికి నేర్పించడానికేమి మన స్వామి లేరు. వారేమీ సాధకులు కాదు. అత్యంత లౌకికమైన సాధారణమైన జీవితాలు గడిపేవారు. కానీ వారు స్పందించిన తీరు మాత్రం చాలా స్ఫూర్తిదాయకముగా నిలచి పోయింది. స్వామి భక్తులమైన మనము అందరం కూడా ఒక్క విషయం గుర్తించాలి. అవగాహన కలిగి ఉండటం మంచిదే, ఆచరించటంలోనే ధన్యత దాగి ఉంది. సాయి భక్తులలో కూడా ధృవ తారలు విశ్వవ్యాప్తంగా సాయి వినీలాకాశంలో మెరుస్తున్నారు. కానీ మనము అందరమూ అట్టి ఆచరణములో ధన్యత సాధించగలిగినప్పుడు ఇక ఆకాశం, భూమి అన్న బేధము లేకుండా ఎక్కడ చూసినా సాయి ధన్యాత్ములతో విశ్వం నుండి పోయి శ్రీసత్యసాయిబాబా వారి విరాట్ రూపము అందరికీ సాక్షాత్కరిస్తుంది. రండి మనమూ ఆ సాయి విశ్వవిరాట్ రూపానికి ఒక బిందువుగా మారుదాం. ఈ పుట్టు పండుగ మనకు అట్టి ధన్యత ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను.

# He is the Unseen Guide

My Dearest Swamy, the Personification of Pure Love & Service who walked amongst us for 86 years on this earth is the Source of Inspiration and seed for establishing abhaya Foundation in the year 2006.

Dear abhayans, believe me... HE is the unseen Guide, Friend, Philosopher, Guard and GOD in each step for our Mission to serve with the H.E.A.R.T since HIS physical departure in the year 2011.

We wish to dedicate the good work we are doing at HIS Divine Lotus Feet on the eve of HIS 93rd Birthday on 23rd Nov 2018 while we rededicate our self in serving the fellow being till the last breath.

Whenever, I happened to visit Prashanthi Nilayam, I draw lot of positive energy and come back with a firm resolve to refine myself in the process of serving the world around.

We take this opportunity to express our heartfelt gratitude to HIM for whatever we are here on this earth. We promise to live our life filled with love & care. Jai Sairam



# I Prayed... HE granted

Dear Baba! Why are you making me idle without giving a chance to serve those in need...

Give me any number of opportunities in life so that I can Engage myself in good work. No matter, even if there are more than one opportunity in a day... till I will make use of every single opportunity given.

This is what the prayer, every day, I used to have during the year 1990... Sri Sathya Sai Baba was mercifully created so many opportunities for me since then...

With establishment of abhaya Foundation in 2006... Baba started pouring opportunities in loads for a decade now.

Some times... 4 engagements in a day... Challenging my capabilities... I am praying Swamy to give needed strength to

work on opportunities granted. Look at the following schedule in the month of May 2020.

**Very challenging...**

1. 12 AM to 2 AM: abhaya News Letter preparation
2. 2 AM to 6 AM: Rest
3. 6 AM to 9 AM: Getting ready and breakfast with Vasudevarao
4. 9 AM to 11.30 AM : 80th Birthday Celebrations of beloved Sri Meda Narasimhulu
5. 11.30 AM to 2.30 PM: A session on Life Skills at NAC
6. 2.30 PM: Seeking Guidance from Sri Chinna Jeeyar Swamyji
7. 6 PM: Reached abhaya Office.
8. 7 PM: Dinner
9. 9PM to 1AM: abhaya News Letter preparation.

My only thought when I wake up from the bed every day is... Today is my last day and accordingly I am working.

Such is the schedule every day even today 16 hours Seva per day and the same in continued.




# Golden Jubilee of Sri Sathya Sai Balvikas

**Sai SoulDears in Making since 50 Years**

Sharing this article for the benefit of lakhs of Balvikas students across the globe and crores of young kids who are not aware of Baba as to how Sri Sathya Sai Balvikas made my life and created a purpose for life on the eve of Golden Jubilee Celebrations of Balvikas (1969 - 2019) coinciding my Golden Jubilee Year (1969 - 2019)

We all can share such articles in social media tagging our friends so that people around can understand the Miracles of Baba working eternally through every Balvikas Programme.

Sri Sathya Sai Balvikas (SSSBV) is not just a programme or a course. It is a noble movement that was rooted in the year 1968 with Swamy instructing Mahila Vibhag to:

"Run a Bala Vihar for young children where they will

listen to stories from the Scriptures, the Epics and the Lives of Saints belonging to all religions. Children must also be trained to sing Bhajans, enact small plays with themes selected from the classics. They must be taught in a manner to cultivate self discipline, for these alone can ensure happiness: both individual and social.

Lakhs and lakhs of children have been blossomed into youngsters of character through this movement over the years and there are thousands of teachers, known as Balvikas gurus guiding these young aspiring minds to a better tomorrow following the divine teachings and guidelines of Bhagawan.

I am blessed to be associated with such mission as a student at the age of 12 years (1982) at Tadpatri, Anantapuram Dist, AP. I feel indebted to Swamy for blessing Smt. Naga Jyothi as my Guru, Guide, Friend and Philosopher in life. Even today I keep visiting this Sister at Bengaluru who became reason for life and mission in this world in the name of Sri Sathya Sai Baba. Her kids call me as Bala Mama as I played with them since they born to my sister.

I keep remembering 4 most important people in life who transformed me from tender age of 12 to what am today... by offering salutations to the Lord Sri Sathya Sai every day.

నాగ జ్యోతి మరియు నాగభూషణ రావు
అనీల్ కుమార్ నల బాల అంజనయ్య
నలుగురి నడుమ నను చేర్చి నవ్య భావనలు నేర్పితివి
అందుకో వందనములు శ్రీ సత్య సాయి

Meaning : Most Dearest Lord, Sri Sathya Sai, I offer my most reverential salutations at your feet for blessing me to learn wonderful lessons in life from 4 people... Smt Naga

Jyothi, Sri Naga Bhushana Rao, Sri Kamaraju Anilkumar and Dr N Anjanaiah.

It was at the age of 12, I got connected to Sister Jyothi through my friends who are attending SSSBV Classes on Sundays by that time. Seeing their performance and skills, I thought that I too shall improve my personality. Though there are good things I learned from Parents and Teachers... I felt that, there is still a need of platform to present my talents and skills. That's how I started going to SSSBV Classes at a very tender age.

The moment, I entered in to the class on Sunday, other friends who knows about me informed about my talents to Sister Jyothi. With a spark on her face, she encouraged me to perform. I fearlessly performed mono action of my all time favorite Alluri Seetha Ramaraju, she praised me a lot... that praise is so fresh in my heart even today. She treated me as her own child since then. It's close to 40 years... I struck to her like an iron to a magnet.

She used to guide all the kids very caringly and lovingly... Mentored us to lead a life with difference. Channelised our energy in a most ideal way. She made us to be disciplined in life. We were able to know wonderful things week after week in every class. I was addicted to SSSBV Classes. No other focus except Sunday Classes. There was no day I skipped to interact with her. My Parents were fed up with my over focus and attachment to Teacher and Balvikas, restricted me sometimes.

Inspite of people around me discouraging, I used to attend the classes by lying at home that I am going for games / friend's home / movie / river front etc., such was the impact

those classes made in my life.

I was always in forefront in every activity... attending Balvikas, Sloka Chanting, Singing Bhajans, Learning Puranas, Story Telling, Silent Sitting, Group Activities, Nagara Sankeerthan, Narayana Seva, Veda Chanting, Cultural Programs, Essay Writing, Bhagavath Geetha, Elocution... what not every activity shown by Guru used to create most positive impact on my personality.

I was on lead roles in every child's play and dramas. I remember till day, my first stage performance as Alluri Seetha Ramaraju mono action and Lord Narasimha appearance in Bhkatha Prahlada... How my teachers encouraged me was the matter of great motivation for me.

I started giving speeches in high school during national festivals where a gathering of 1000+ students belong to High School, Junior / Degree Colleges congregate without any stage fear. The orator in me started growing manifold proportions since young age. What ever may be the occasion... I used to involve in the activities.

Whenever, I get time in a day I used to connect to the Mission of Balvikas. Very passionate to spend time with Smt Jyothi. She impacted me in many ways. What ever she say... That was my direction. She used correct me when ever I commit mistakes. She used to encourage me in doing good. She became true Jyothi to my life... I even added her name in my official signature 3 decades ago... such is my reverence to Balvikas Guru... She is like mother to me.

I remember, how I served Kanchi Acharyas during their 3 months stay at Tadpatri along with other elders of Sai Organisation. Paramacharya and Sri Jayendra Saraswathi

blessed me profusely seeing my selfless work and volunteer zeal at the young age.

Sister used to nurture me with human values which were the basis for Balvikas Classes as granted by Bhagavan Sri Sathya Sai Baba.

Some negative thoughts infused in me by my own wrong understanding and others who did not know about Baba before coming to SSSBV... Smt Jyothi wiped out all that from my mind and heart with so many divine thoughts, words, deeds and made me to understand the love of Baba. It was in the year 1983, I had my first Darshan of Sri Sathya Sai Baba through SSSBV. I visited Puttaparthy along with other friends lead by Sister Jyothi as a Delegate to Sri Sathya Sai Balvikas International Conference.

All the while in the 5 hours journey from Tadpatri to Puttaparthy... I was continuously thinking negative about Baba... Until I had HIS Darshan along with 10000 kids drawn from 100 countries. The moment I have seen HIM and HIS Eyes came in contact of my eyes, I am stirred in and out and mesmerized by his love and care... at the very spot in darshan line unknowingly tears rolled out from my eyes with devotion... My hands were in folding posture without my knowledge. Thats it... That day... A NEW me born on 27th Dec 1983. The new born baby boy started calling Baba as Swamy... SwaME.

The following incidents impacted me during the 5 days International Balvikas Conference at the Divine Abode of Baba... Prasanthi Nilayam.

1. The way Swamy showered his unconditional love on children

2. Huge arrangements for children and teachers made by SSSCT for their comfortable stay.
3. Separation of Boys and Girls
4. The cyclone that hit Prashanthi Nilayam previous night to the conference and I starting Bhajan while tents erected for boys collapsed due to wild winds.(This was referred by Swamy during his discourse to the students next day)
5. The way Swamy personally supervised shifting all the kids whose tents & shelters are collapsed to Purnachandra Auditorium and serving them with hot poori and curry in the mid night.
6. The way he spoke to the kids and delivered speeches like a mother.
7. The way he gifted clothes and gifts while giving us Paada Namaskaram on our retun.
8. The way he declared that entire expenditure of conference be taken care by Swamy and all the amounts collected from participants be returned.
9. He advised the amount can be used for developing Balvikas Activities.
10. Mesmerizing Prashanthi Nilayam building from where Swamy comes for Darshan.
11. Love and care shown by the Balavikas Teachers.
12. The spiritually charged up atmosphere all around.

For more details about the conference

https://sathyasaiwithstudents.blogspot.com/2016/12/sri-sathya-sai-message-to-world-bal.html?m=1

From the day I joined in Balvikas in 1982, changed

myself and further charged up by having Darshan of Baba, am totally surrendered to godly things. I started finding a purpose to my life.

I prepared my self to be there at Prashanthi Nilayam for Baba's 60th Birthday in the year 1985. I practiced sadhana way of life. About 60 days in advance, I started doing personal, family, societal, spiritual sadhana. I still remember how madly I did 60 days Suprabatham, Meditation, Likhitha Namam, Observing Truth, Not watching Movies / TV, writing spiritual dairy, attending bhajans, serving slum kids... Put together I became nearer to many organisation members before becoming dearer to Swamy.

I still remember, how I served Sai Protine Food to kids in the slum in the town for 40 days to commemorate the service to Swamy... I was just 15 years then. I used to go to devotees houses in my cycle and collect the stuff and get it floured in machine before serving it.

I had the fortune of receiving my Pre Sevadal Certificate from Bhagavan Baba on the eve of HIS 60th Birthday at Prashanthi Nilayam in the year 1985 at Shanthi Vedika. It's like Divine Graduation for me in life.

As a Student of Balavikas, I learned many things under the guidance of Gurus. Following are the few such things worth noting.

1. I have learnt art of Decoration / Singing /Floral arrangement / Cooking / Reporting skills.
2. I understood as to how to set up the stage for a meeting.
3. I thoroughly learn as to how to gather people around.
4. Learnt as to how to identify the needs in society

5. Reading good books became part of my life.
6. Started writing spiritual dairy.
7. Learnt the photography and videography.
8. Effective story telling is a wonderful tool I gained in Balvikas.
9. Learnt self grooming techniques.
10. Realised the importance of loving all and serving all.
11. Improved Communication Skills as to how to Listen, Write, Read and Speak effectively.
12. Realised the difference between Art and Heart.

I still remember, how passionate I was for teaching classes even when I was just 16 years old... I used to go to Balvikas Classes every Sunday and ask the teachers for giving me an opportunity of teaching the kids. The teachers knowing my enthusiasm used to encourage me by giving chance to teach.

Teaching continued since then... where ever I went, wether it's Tadpatri or Vysya Hostel (Anantapuram) or Kalluru R.S or Pamidi or Chennai or Bengaluru, I engaged my self in conducting Balvikas to the children... Some times to the children of my age too. In fact such engagement built my personality to address in any gathering, bringing absolute attention of audience. I used to apply many new techniques in teaching Balvikas.

Slowly, I became a trained Balvikas Teacher There are occasions where I could start Sri Sathya Sai Bhajana Mandali and Organisation in the places I lived. All these things were happening through coordinated efforts with My Teachers, Dist Balvikas Incharge and Dist Sevadal Convener and Dist

President.

I was very active in Training Camps, Workshops, Orientation Sessions, Exhibitions, Conferences in the places wherever I lived.

This is how, Sri Sathya Sai Balvikas made me as able, stable, capable, noble instrument of Swamy in the society. I feel, I owe my life to Swamy & Balvikas movement.

Sai Ram.



# గురు చరణం - మమ శరణం

**అఖండమండలాకారం । వ్యాప్తం యేన చరాచరమ్ ॥**
**తత్పదం దర్శితం యేన । తస్మై శ్రీగురవే నమః ॥**

తోడు నిల్చిన గురువుకు వందనం
దిక్సూచివైనందుకు నా వందనం
విద్యలనెల్లగరిపినందుకు వందనం
సంస్కారం నేర్పినందుకు వందనం

అక్షరం నేర్పి చూపిన విజ్ఞాన పథము
నిత్య విద్యార్థివై నీవు నేర్పిన పాఠము
తప్పటడుగుల్లేని అడుగుజాడ నీవు
తప్పుల సరిదిద్ది ఒప్పులుగా చేసినావు

నీవులేక జీవితము లేదిక్కడ నాకు
నేను నేనై నిలచినందుకు కర్తవు నీవు
జీవితము... జీతము... జీవము కారణం
సంజీవినిగా నిలచావు సదా నీవు నాతో



# శ్రీ సత్య సాయి దివ్య క్షేత్ర దర్శనము

మన అందరి హృదయాలలో నివసించి నడిపించే ఆ దేవ దేవుడు, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 94వ పుట్టు పండుగకు యావద్ విశ్వములోని భక్తులు సిద్ధమవుతున్న ఈ శుభ తరుణములో... అందరికి ఆ సాయి పరమేశ్వరుని కృపా కటాక్షములు అందాలని ప్రార్థిద్దాము.

శ్రీ సత్య సాయి దివ్యావతార కార్యములో స్వామి వారు వేద సంరక్షణ, విద్వత్ పోషణ, భారతీయ సంస్కృతి, సర్వమత సామరస్యము, మానవ సేవ, బృహత్ లోక కల్యాణ కారకమైన పథకాలు ఇలా ఎన్నో అంశములను ఎంచుకుని కోట్ల మందిని ప్రభావితము చేశారు.

స్వామి వారి దివ్య ఉద్యమములో వీటితో పాటుగా క్షేత్ర దర్శనము కూడా ఒక అంశమే. స్వామి వారి జీవితాన్ని ఒకసారి మనం సింహావలోకనం చేసుకుంటే, వారి 86 సంవత్సరాల జీవిత కాలంలో భారత దేశములోని అనేక పుణ్య క్షేత్రాలకు విజయం చేయడమే గాక వాటికి పునర్ వైభవాన్ని ప్రసాదించి...

తమతో పాటుగా చేరిన వేలాది భక్త జనులకు అద్భుత మయిన విలువలను, సందేశాలను ప్రసాదించారు.

దివ్య మయిన, భవ్యమయిన, నవ్య మయిన మన భారత దేశములో ప్రతి అడుగులో ఒక క్షేత్రం మనము చూస్తుంటాము. నిజానికి అడుగులో... మడుగులో కాదు... భారత దేశములోని మట్టి కణములో కూడా క్షేత్రముంది. భారత దేశమే ఒక పవిత్ర క్షేత్రము. దేవతలు కూడా ఇక్కడ పుట్టాలని ఉవ్విళ్ళూరుతుంటారు. అలాంటి దేశంలో పుట్టినందుకు మనమంతా గర్వించాలి.

ఆనాది కాలం నుండి, భారత దేశంలో పుట్టిన అవతార పురుషులు, సాధు సంతులు, యోగులు, మునులు మొదలగు వారు వారి జీవిత కాలంలో భారత దేశములో ప్రయాణించడము మనము ఎరుగుదుము. శ్రీ పరశురాముడు, శ్రీ రామచంద్రుడు, శ్రీ ఆది శంకరాచార్య, శ్రీ రామానుజాచార్య, శ్రీ మధ్వాచార్య, శ్రీ నీలకంఠ వర్ని, శ్రీ వల్లభాచార్య, శ్రీ చైతన్య మహాప్రభు ఇత్యాది మహానీయులు యావద్ భారతమును పర్యటించారు. అందులో పుణ్య క్షేత్ర సందర్శనం తప్పనిసరిగా చేసారు. ఈ రోజుకు కూడా మనమంతా వారు సందర్శించిన ప్రాంతాలను అత్యంత పవిత్ర క్షేత్రాలుగా చూసుకుంటూ... అక్కడకి యాత్ర గా వెళ్లి వస్తుంటాము కదా!

శ్రీ సత్య సాయి బాబా వారు మాత్రం, తమ క్షేత్ర దర్శనమును, ఆయా క్షేత్రాల విశిష్టతను మరింత పెంచేందుకు ఎన్నుకున్నారు. భారత దర్శన యాత్ర సంకల్పముతో స్వామి వారు ఆయా క్షేత్రములకు పునర్ వైభవము ప్రసాదించారు.

వారి జీవిత సంగ్రహమైన సత్యం శివం సుందరం చదువుతున్నప్పుడు, శ్రీ వారి దివ్య క్షేత్ర దర్శన విశేషాలు తెలుస్తాయి. శ్రీశైలం, మహానంది, మచిలీపట్నం, పండరిపురం, ద్వారక, సోమనాథ్, వారణాశి, హరిద్వార్, ఋషికేష్, జమ్మూ & కాశ్మీర్, బద్రీనాథ్, జోషీమఠ్, కేదార్‌నాథ్ మరియు ఇతర క్షేత్రాలు స్వామి వారి సందర్శనలో భాగం అయ్యాయి.

సర్వ దేవతాతీత స్వరూపంగా మనం భావించి కొలిచే స్వామికి క్షేత్ర దర్శనం అవసరమా? యాత్రలు అవసరమా? అన్న సందేహము మనలాంటి వారికి కలుగుతుంటుంది. అయితే శ్రీ వారి క్షేత్ర దర్శనం వెనుక దాగి వున్న లోక కల్యాణ కార్యం గురించి మనము తెలుసుకోవాలి. ముందుగా ఆయా క్షేత్రాలలో స్వామి వారు ఏమి చేసారో చూద్దాము.

## శ్రీశైలం:

శ్రీశైల క్షేత్ర దర్శనము సమయములో స్వామి వారు శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జునుని తమ దివ్య హస్తములతో అభిషేకించి... హస్త చాలనము ద్వారా సృష్టించిన భస్మము, కుంకుమ, బంగారు తుమ్మి పూల తో మూల మూర్తులను అర్చించి పునః ప్రాణ ప్రతిష్ట గావించి, వేలాది మంది చేరిన బహిరంగ సభలను తమ దివ్య ప్రసంగములతో ఓల లాడించి ఆశీర్వదించారు. తదుపరి శ్రీ శంకర భగవద్ పాదుల తపోభూమిని, శిఖర పర్వతమును పావనం చేసినారు. ఆర్య వైశ్య మహా సభకు వేంచేసి వారిని తమ దివ్య సందేశము చేత ఉత్తేజితులను చేసినారు. త్రోవలో మహానంది క్షేత్రమును కూడా సందర్శించారు.

## బద్రీనాథ్:

అప్పటి ఉత్తర ప్రదేశ్ గవర్నర్ గారైన శ్రీ బూర్గుల రామకృష్ణారావు మరియు ఇతర భక్తులతో చాలా దుర్లభమైన బద్రి యాత్రను కాలి నడకనే చేసి, దారి పొడుగునా వున్న ఎన్నో క్షేత్రాలని దర్శించి, అక్కడి భక్తులను, వేద పండితులను, సాధువులను, సైనికులను, ప్రభుత్వ అధికారులను, రాజకీయ నాయకులను, సామాన్య ప్రజలను తమ ప్రేమ ప్రవాహంలో ముంచెత్తి ముందుకు సాగారు.

మార్గ మధ్యములో అసలెవరికి తెలియని దైవ రహస్యాలను వివరిస్తూ తమతో పాటుగా వచ్చిన భక్తులందరి హృదయాంతరంగములను తీర్థ యాత్ర ద్వారా సంస్కరిస్తూ ముందుకు సాగారు.

బద్రీనాథ్‌లో శ్రీ ఆది శంకరుల వారు కైలాసం నుండి తెచ్చి ప్రతిష్టించిన నేత్ర లింగమును తమ హస్త చాలనముతో తెప్పించి చూపారు. గంగా జలముతో లింగమునకు స్వయముగా అభిషేకము గావించి, తమ చేత సృష్టించ బడిన 108 సువర్ణ బిల్వ పత్రములు మరియు తుమ్మి పూలతో నేత్ర లింగమును సహస్ర దళ సువర్ణ పద్మము మీద వుంచి అర్చనాదికములు గావించారు. శ్రీమన్నారాయణుడి దివ్య మంగళ విగ్రహము, అమృత కళశము సృష్టించి అందరికి దివ్య దర్శన భాగ్యము కల్పించి, అమృతము పంచి ఆనంద పరిచారు.

## హరిద్వార్ / ఋషికేశ్:

హరి ద్వారము పేరెన్నికగన్న మోక్ష నగరము స్వామి వారు అక్కడ వున్న శ్రీ శివానంద ఆశ్రమములో బస చేసి శ్రీ సత్య సాయి శివానంద లహరులతో వేలాది భక్తులను తమ దివ్య సందేశములతో అనుగ్రహించారు. ఎన్నో అద్భుత మయిన విషయాలను విశేషాలను ఈనాటికీ సాయి భక్తులు చర్చించుకుంటారు. శివానందుల వారు స్వయముగా స్వామి వారిని శివావతారులని గ్రహించి, స్వామి వారిని ఎంతో భక్తి శ్రద్ధలతో చూచుకున్నారు. స్వామి వారు కూడా శివానందుల వారిపై తమ అవ్యాజ ప్రేమను కురిపించారు.

అక్కడ వున్న సమయంలో, ప్రతి నిత్యము వేదాంత గోష్టి, గీతా జ్ఞాన యజ్ఞము, సత్సంగము, దివ్య నామ సంకీర్తనములు భక్తులందరిని పునీతము చేసేవి.

## వారణాశి:

శ్రీవారు తమ కాశీ యాత్ర సందర్భముగా కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వరుడిని సందర్శించడం, అక్కడ శ్రీ వారు చేసిన అభిషేక అర్చన పూజా కార్యముల గురించి మన కస్తూరి గారి ఆత్మ కథలో మనము చదివాము. అలాగే కస్తూరి గారికి శ్రీవారు కాశీ మంత్రము ఎలాగ ఉపదేశించినారో కూడా మనకు తెలుసు.

## కేదార్‌నాథ్:

సామాన్యులకు దూరాభారం అయ్యి... చేరడానికి కూడా దుర్లభమయిన హిమాలయ పర్వతములలో కొలువైన కేదార్‌నాథ్ క్షేత్రాన్ని స్వామి వారు దర్శించారు.

చాలా మంది అభిప్రాయం, యాత్ర అంటే యాతన తో కూడినది అని, ఇవి వయసు ముదిరిన తరవాత చేయాలని, పని పాట లేని సమయములో వెళ్ళాల్సినవి అని, భాద్యతలు నెరవేరిన తదుపరి చేయాలని, అనుకుటుంటారు. కానీ స్వామి వారు అతి యుక్త వయసులో క్షేత్ర దర్శనం చేశారు. వ్యక్తి ని సంస్కరించే అతి కొన్ని విషయాలలో దివ్య క్షేత్ర దర్శనం ఒక్కటి. యాత్ర యాతన

కాదు... యాత్ర ఒక యజ్ఞము. ఈ యజ్ఞం దివ్య దర్శనము, స్పర్శనము, సంభాషణము, పూజ, ప్రయాణము, సత్సంగము, కీర్తనము, సేవనం, తీర్థము, స్నానము, తర్పణము, అర్చనలు ఇలా అన్ని ఆధ్యాత్మిక సౌరభాలతో ఘుభాళించి మన జీవితాన్ని పునీతము చేస్తుంది.

క్షేత్ర దర్శనము వలన మనలో భక్తి, శ్రద్ధ, సాధన ఇత్యాది లక్షణములు వృద్ధి అవుతాయి. పంచ భూతములను విశ్వవిరాట్ స్వరూపములో దర్శించుకునే భాగ్యం కలుగుతుంది. ప్రకృతితో పురుషుడు ఎలా సంగమించి సాక్షాత్కరిస్తాడో గోచరం అవుతుంది. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో, పురాణ ఇతిహాసములలో, సాధు సంతుల జీవితాలలో దాగి వున్న అద్భుత రహస్యాలు తెలుస్తాయి. మానాన జీవన పురోగతికి యాత్ర మరియు క్షేత్ర దర్శనం ఎంతో ఉపయోగమవుతాయి అనడంలో ఎట్టి సందేహం లేదు.

యాత్ర మన ఆధ్యాత్మిక జీవనాభివృద్ధికి పని చేసే దివ్య మైన మాత్ర అని గమనించాలి. స్వామి వారి జీవితాన్ని మనం గమనించినట్లవుతే వారి ప్రతి ప్రయాణం కూడా ఒక యాత్రయే అని మనకు అవగతం అవుతుంది. స్వామి వారితో ప్రయాణం చేసిన భక్తులను పలుకరిస్తే ఈ విషయాలు మనకు తెలుస్తాయి.

నిజానికి మనం ఆధ్యాత్మిక మార్గములో పయనిస్తున్నాము అనుకుంటే దేహమే ఒక దివ్య క్షేత్రముగా గోచరం అవ్వాలి... మన జీవిత ప్రయాణమే ఒక దివ్య యాత్రగా మారుతుంది. కానీ ఇట్టి స్థితిని పొందాలి అంటే మొదట మనము క్షేత్ర దర్శనం చేయ వలసిందే. యాత్రలు అంటే సమయము, ధనము వృధా కాదు... ఆ విలువైన వనరులను మనం సార్థకం చేసుకునే మార్గం అని గుర్తించాలి. దేవుడు ఒక బలహీనత కాదు... ఎందరో మహానుభావులు కారణ జన్మల తపో ఫలం... అన్వేషణల బలం... జీవనం... సంజీవనం. క్షేత్ర దర్శనం మనలను తప్పక సంస్కరింప జేస్తుంది.

స్వామి వారి దివ్య క్షేత్ర సందర్శనలో ఇట్టి అద్భుత విషయాలు మనకు తెలుస్తాయి. అంతెందుకు మొన్నటికి మొన్న మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు తమ స్వాతంత్ర దినోత్సవ ప్రసంగములో యావద్ భారత జాతిని ఒక కోరిక కోరారు.

ప్రతి భారతీయుడు సంవత్సరంలో కనీసం 10 లేక 15 రోజుల పాటు

తీర్థ యాత్ర చెయ్యండి అని చెప్పారు. తద్వారా భారత దేశములో పర్యాటక ప్రదేశాలకు, దర్శనీయ క్షేత్రాలకు, పుణ్య క్షేత్రాలకు, నదీ సంగమాలకు, సముద్ర తీరాలకు అపూర్వమైన ప్రభ మరియు శోభ చేకూరుతుందని... తాదాదిగా దేశములో సాంఘిక, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతుందని చెప్పారు. స్వామి వారి క్షేత్ర దర్శనము వెనక వున్న రహస్యము కూడా ఇదే అనిపించక మానదు.

సాయి భక్తులు అందరూ ప్రశాంతి నిలయమునే సకల తీర్థ క్షేత్రమని అంటూ వుంటారు. కానీ మనమంతా శ్రీ సత్య సాయి క్షేత్ర దర్శనం వెనుక వున్న అంతరార్థం గ్రహించినట్లవుతే మన జీవితాలలో కూడా క్షేత్ర దర్శనాన్ని ఒక అంశముగా చేసుకుని ఆయా ప్రదేశాలలో నిఘాడముగా వున్న పవిత్ర అంశములను గ్రహించి మనలను మనము సంస్కరించుకుంటూ ముందుకు సాగితే... ఇక మనము ఎక్కడ వున్నా మన దేహమే ఒక దివ్య క్షేత్రముగా భాసిల్లుతుంది.

సాయి భక్తులు క్షేత్ర దర్శనము చేయడం ద్వారా ప్రతి క్షణము కూడా మనలను స్వామి వారు ఎన్ని రకాలుగా తీర్చిదిద్దినారో గ్రహిస్తాము. స్వామి వారు ప్రతిపాదించిన కర్మ, భక్తి, జ్ఞాన మార్గములో మానవతా విలువలను అనుష్టానం చేస్తూ మనమంతా ఎట్టి జీవితాలను గడుపుతున్నామో మనకు అవగతం అవుతుంది.

ఇట్టి విషయాలను గ్రహించిన నేను శ్రీవారి దివ్య సంకల్ప కృపా విశేషము వలన గత 6 నెలలుగా ప్రశాంతి నిలయములో స్వామి సన్నిధిలో ప్రార్థించి, 180 రోజుల పాటు, వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి, 23 రాష్ట్రాలలోని పవిత్ర క్షేత్రాలను చూస్తూ భారత దర్శనము చేసాను. లోక కళ్యాణమునకై ప్రార్థిస్తూ చేసిన భారత దర్శన ఫలములను స్వామి వారి దివ్య చరణాల సన్నిధిలో వారి పుట్టు పండుగ సందర్భముగా సమర్పిస్తున్నాను. అతి త్వరలో అందరితో యాత్ర విశేషాలు ధారావాహిక రూపములో పంచుకుంటాను. శెలవు.



## భారత దర్శన్... ఆత్మ దర్శనాభిలాషతో!

### 49వ పుట్టు పండుగ రోజున భద్రాచలంలో దైవ ప్రేరణ

“నేను నీ దివ్య సంకల్పమును నిర్వర్తించే సేవకుడిని... అది వ్యక్తిగత హోదా కన్నా, ధనం కన్నా, ఖ్యాతి కన్నా ఎంతో పవిత్రమైనది. సురాతల... పాతాళ... భూతలములలోవున్న అన్నింటి కన్నా మిన్నదైనదిగా దానిని ఎంచి ముందడుగు వేస్తున్నాను”.

ఏప్రిల్ 6, 2019న, భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య పాదాల చెంత... అభిషేక సేవలో తరిస్తున్న నా హృదయంలో ఆయన ఇచ్ఛమేరకు “భారత దర్శన్” దివ్య సంకల్పం జనించినది. నా భద్రాచల యాత్ర సఫల కారణమైన శ్రీ మోతుకురి నారాయణ రావు మరియు CS దేవకీ వాసు దేవ రావు, ఖమ్మం గార్లకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

వికారి నామ ఉగాది, మంగళ కరమైన ఆ మొదటి రోజునే, నా ‘49’ వ పుట్టు పండుగ కూడా కావడం యాదృచ్ఛికం కాదు. గర్భగడిలో స్వామి వారి దివ్య

మంగళ మూర్తులకు వేద పండితులు గావిస్తున్న అభిషేక దృశ్యమునకు సాక్షి భూతుడై వున్న నేను, మిగిలిన 50 సంవత్సరాల నా జీవితానికి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులు ఆర్థిస్తూ... దిశానిర్దేశం చేయమని ప్రార్థిస్తు... నా మనసులో గట్టిగా వెక్కి వెక్కి ఏడుస్తున్నా. సరిగ్గా ఆ సమయంలో నాకు 'భారత దర్శన్' ప్రేరణ అందినది. ఎప్పుడూ? ఎలా? లాంటి ప్రశ్నల పరంపరను పక్కకు పెట్టి, నన్ను నేను అడగకుండానే, ఏ మాత్రం సందేహం లేకుండా ఆ అంతర్యామి దైవీ భావనలతో నిండిపోయిన నా హృదయం అలౌకికానందముతో నిండి పొంగి పొరలుతుండగా... భారత దర్శనము చేయడానికి నిర్ణయించుకున్నాను.

## దివ్య సాకేతము:

కానీ ఎలా వెళ్ళాలి అన్నది అర్థమే కాలేదు. చెప్పి వెళ్లాలా లేక ఎవరికి చెప్పకుండా వెళ్లాల అన్న సందిగ్ధము తో చాలా రోజులు అలా ఆలోచిస్తున్నాను. 9 రోజుల తరువాత కుమారి లీలావతి (అభయ సంస్థ ద్వారా చదువుకుని స్థిర పడిన అమ్మాయి) అడిగిన కారణం చేత ఏప్రిల్ 14, 2019 శ్రీ రామ నవమి రోజున హైదరాబాద్ దగ్గర వున్న ముచ్చింతల్ గ్రామంలోని దివ్య సాకేతమందు జరిగిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దివ్య కళ్యాణము మరియు స్వామి వారి సామ్రాజ్య పట్టాభిషేకం వేడుకలను చూస్తూ... శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి దివ్య చరణముల కు భారత దర్శన సంకల్పం, దానికి కావలసిన విధి, విధానాలను, సన్యాస దీక్ష గురించి (కొన్ని నెలల ముందు నాకు వచ్చిన కలని ప్రస్తావిస్తూ), అభయ ఫౌండేషన్ (www.abhayafoundation.org) మొదలగు వాటి మీద వారి దిశా నిర్దేశం ఆర్థిస్తూ మెయిల్ పంపాను. ఆయన ఎంతో దయతో ప్రత్యుత్తరం ఇచ్చారు. "జై శ్రీమన్నారాయణ! మీరిప్పుడు సన్యాసే కదా... కాకపోతే తెల్ల దుస్తుల్లో వుంటారు." అని స్పందించారు, కానీ, వారు భారత దర్శన్ గురించేమి మాట్లాడనే లేదు.

## ఇంద్రకీలాద్రి:

శ్రీ చిన్న జియ్యర్ స్వామి వారి మంగళాశాసనములు... పవిత్రమైన స్పందనతో నాలో ఉత్సాహం పెల్లుబికింది. ఏది ఏమైనప్పటికీ భారతదేశ దర్శనము

మరియు మిగితా విషయాలలో నాకు ఎలాంటి స్పష్టమైన సమాధానం లభించలేదు. మరో మూడు రోజుల తర్వాత, ఆత్మీయులు & మిత్రులు CA. బి.వి. ప్రసాద్ గారితో కలిసి విజయవాడలో ఇంద్రకీలాద్రి పైన కొలువై వున్న కనక దుర్గమ్మ దర్శన చేసుకునే అవకాశం కలిగింది. అమ్మని నాకు భారతదర్శన మార్గాన్ని చూపమని మరియు నా స్నేహితుడికి, వారి కుటుంబానికి ఆశీస్సులు ఇవ్వమని కోరుకున్నాను. హైదరాబాద్‌కు వెను తిరిగి వచ్చాను.

## శ్రీ చిననజీయర్ చెప్పిన సుమూహూర్తం:

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడపబడే ఆనంద నిలయానికి వెళ్లే మార్గంలో వున్నాను, ఏప్రిల్ 20, 2019 న. ఇంతలో ఆత్మీయుడు మిత్రుడు CS దేవకీ వాసుదేవరావు గారు, మరియు లోకసభ ఎన్నికలలో ఆయనకు చేదోడు వాదోడుగా వున్న మిత్రుల బృందంతో స్వామి శ్రీ చిన్నజీయర్ స్వామి వారిని దర్శించుకుంటున్నాము. నన్ను కూడా వారితో చేరి రమ్మని సమాచారం ఇచ్చారు. ఎంతో ఆనందంగా... నేను మధ్యాహ్నం వారితో చేరి దివ్య సాకేతము ఆశ్రమానికి వెళ్ళాను. శ్రీ జీయ్యర్ స్వామి వారు ఎంతో ప్రత్యేకముగా నాతో ముచ్చటించి

"భారత దర్శన్" సంకల్పము చాలా పవిత్రమైనది అని సెలవిస్తూ... తమ దివ్య ఆశీసుల అందిస్తూ...

అభయ ఉద్భవ కారణాలని, మానవతా విలువల్ని మరియు మానవ జీవితం యొక్క లక్ష్యాన్ని ఈ ప్రయాణము అంతటా ప్రకటించమని అంటూ... తదేవ లగ్నం, సుదినం తదేవ... తారా బలం చంద్ర బలం... అంటూ నన్ను పవిత్ర మాలంకృతుడిని చేసి ప్రసాద వితరణ చేస్తూ వైశాఖ దశమి (మే 14, 2019) న భారత దర్శన సుముహూర్తాన్ని నిర్ణయించారు.

## పావగడలో మార్గాన్ని సూచించిన శీతలాంబా మాత:

ఏప్రిల్ 21, 2019 రోజున కుమారి లీలావతితో ఆమె పెళ్ళి సంబంధం గురించి మాట్లాడటానికి కర్ణాటక రాష్ట్రంలో నున్న గ్రామానికి వెళ్ళి, వచ్చేటప్పుడు మార్గ మధ్యములో పావగడ క్షేత్రంలో కొలువై వున్న "శీతలాంబామాత"

అమ్మవారిని దర్శించుకున్నాను. నాలుగు వందల ఏళ్ళ చరిత్ర వున్న అమ్మ వారి స్థానం అది. భయంకర కరువు కాటకాలలో అల్లాడుతున్న ఆ ప్రాంత ప్రజలని రక్షించడానికి ఒకానొక సిద్ధుడు 3 రోజుల పాటు ధ్యానంలో వుండి... వారికి సిద్ధించిన 72 బీజాక్షరాలను 6 అడుగుల పొడవు గల రాతి బండ మీద చెక్కి అమ్మ వారి చల్లని చూపులు అందరి మీద ప్రసారించాలని ఆ శీతలాంబా మాతను శిలలో అవాహనము చేసి దివ్య శక్తిని ప్రతిష్టించారు. ఆ అమ్మవారి గురించి అడిగినప్పుడు అక్కడున్న పూజారి నన్ను ఆచ్ఛాదనే లేకుండా బయలు ప్రదేశంలో కొలువై వున్న ఆ తల్లి సమీపంలోకి నా చేతులు పట్టుకొని తీసుకెళ్లారు, రోమాంచితుడనయ్యాను! అమ్మ వారికి అలంకరించిన వస్త్రములు తొలగించి చూపారు. అప్పుడు అర్థం అయింది... అక్కడున్నది ఆ 6 అడుగుల శిలయే అని... సంభ్రమాశ్చర్యములతో అమ్మను ఆలింగనం చేసుకుని చెప్పాను. "తల్లీ, భారత దేశ సౌభాగ్యం, సౌజన్యం, సౌశీల్యముల కోసం భారత దర్శనము సంకల్పం చేసాను! దారి చూపు తల్లీ... మళ్ళీ మీ దర్శనం చేసుకుంటాను" అని ఆ క్షణాల్లోనే అక్కడ మరో దివ్యమైన ఆజ్ఞ నాకు వినబడింది. "ఏయ్! శంకరాచార్యుల దిగ్విజయ మార్గంలో వెళ్ళు... " అని.

నా ఆనందానికి అవధులే లేకుండా పోయాయి. ఇక ఆలస్యం చేయొద్దు అనుకున్నాను. నా కూడా వచ్చిన లీలావతి బృందాన్ని తిరిగి హైదరాబాద్ కు వెళ్ళమని చెప్పేసి... పావగడ నుండి సుమారు 5 గంటలు ప్రయాణం చేసి బెంగళూరుకు చేరుకున్నాను. బస్సు లో చివరి సీటు లో కూర్చుని వినీలాకోసం లోకి తొంగి చూస్తూ... పక్షము రోజులుగా జీవితంలో చోటు చేసుకుంటున్న విషయాల గురించి ఆలోచిస్తూ... చేతిలో వున్న మొబైల్లో శంకర భగవద్ పాదుల వారి దిగ్విజయ మార్గం దొరుకుతుందేమో అన్న ఆశతో చూస్తున్నాను. చాలా అలవోకగా కంచి కామకోటి పీఠం వారు ప్రచురించిన శంకర దిగ్విజయ యాత్ర మార్గము చిత్ర పటం మరియు వారు దర్శించిన క్షేత్రాల పట్టిక కనిపించింది. ఏదో తపస్సు ఫలించి దైవ సాక్షాత్కారం పొందిన అనుభూతి కలిగింది.

## బెంగళూరులో తల్లిదండ్రుల దర్శనం:

భగవత్ అనుగ్రహ ప్రేరణ ఆ భద్రాచల రాముని దివ్య సన్నిధిలో జరిగిన తర్వాత, నా ఇష్ట దైవ మైన శ్రీ సత్య సాయి బాబా అనంతమైన ప్రేమను తలచుకుంటూ, శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ వారి పవిత్ర ఆశీస్సులతో, నా తల్లిదండ్రులు, గురువు శ్రీమతి జ్యోతి మరియు అభయ ధర్మకర్తలందరి అనుజ్ఞ ను తీసుకుని, భారత పుణ్య భూమిలో "49" వసంతాలు పూర్తి చేసుకున్న ఈ దేహాన్ని, ప్రేమ, దయ మరియు అభయ విలువల వ్యాప్తికై నడిపించడం మొదలుపెట్టాను.

## అభయతో పుష్కర కాల ప్రయాణం:

12 వసంతాలు (పుష్కర) అభయ సంస్థ తోటి నా ప్రయాణం, దేశం కోసం నన్ను నేను స్వార్థ రహితంగా ఎలా అర్పితం చేసుకోవాలో నేర్పింది. జీవిత సంపూర్ణ అభివృద్ధి కోసం నేర్చుకోవడం, నేర్చుకున్నది వదిలేయడం, మళ్ళీ మళ్ళీ కొత్త పాఠాలు నేర్చుకోవడం లాంటి వాటి కోసం నాలో వున్న మరో వ్యక్తి కోసం ఆత్మాన్వేషణ మొదలు పెట్టాను. వీటికి సమాధానమే భారత దర్శన సంకల్పం జరిగిందని నా ప్రగాఢ విశ్వాసం. పెద్దల సలహా మేరకు ఈ ప్రయాణంలో ఎంత మంది వీలైతే అంతమంది సత్యాన్వేషకులను కలవాలని నిర్ణయించుకున్నాను. అభయ జాతీయ మార్గ దర్శన మండలి సభ్యులు, అభయ కార్యవర్గ సభ్యులను, నిర్వాహకులు, ధర్మకర్తలందరితో సమావేశం అయ్యి నా పరోక్షంలో అభయ సంస్థను H.E.A.R.T తో ముందుకు తీసుకొని వెళ్లమని అర్థించాను. వారెంతో ప్రేమతో దయతో అంగీకరించారు. అంతే కాక అందరూ నన్ను ఉత్సాహపరిచి తోచినంత ధన సహాయం కూడా చేసినారు. ఇక అందరికీ భారత దర్శన్ సంకల్పాన్ని వివరిస్తూ విషయాన్ని తెలియ పరిచాను.

## భారత దర్శనానికి ఆశీస్సులు:

"నీకు వచ్చిన ఆశీస్సులను లెక్కపెట్టుకోకు. వేరొకరు లెక్కపెట్టుకొనే ఆశీర్వచనం నువ్వు అవ్వు."

వికారి ఉగాది పర్వదినం రోజు (6.4.19) "భారత దర్శన" కాంక్ష నాలో

మొదలయ్యాక నా జీవితంలో ఎన్నో విషయాలు జరిగాయి. ముందుగా నేను కలియుగ దైవము (తిరుమల వేంకటేశ్వర స్వామి), ఇంటి దైవము (ఆలూరు కోనరంగనాథ స్వామి), ఇష్ట దైవం (భగవాన్ శ్రీ సత్య సాయి బాబా, పుట్టపర్తి, ప్రశాంతి నిలయం), ప్రత్యక్ష దైవములు (బెంగళూరులో ఉన్న నా తల్లిదండ్రులను) దర్శించి "భారత దర్శన్" కై ఆశీస్సులు తీసుకోవాలని నిర్ణయించుకున్నాను.

## త్యాగమే నిజ జీవిత పరమావధి:

CA. బి.వి. ప్రసాద్ గారికి ప్రయాణ ఏర్పాట్లు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుకున్నాను. మేము శ్రీవారి మెట్టు మార్గంలో... కాలినడకన తిరుమల చేరుకొని నాలో ఉన్న అహాన్ని, వ్యతిరేక ఆలోచనలు నశింపచేయమని స్వామి వారిని ప్రార్థిస్తూ, శిరో ముండనము చేయించుకున్నాను. గత '8' సంవత్సరముల నుండీ ఇదే విధంగా నేను ఎక్కడున్నా ఇలాంటి భావన తోనే శిరోముండనం చేసుకుంటున్నాను. స్వామివారిని చూడటానికి సర్వదర్శనంలో వరుస నిల్చున్నాను. సాంప్రదాయేతర దుస్తుల్లో ఉన్న ఒక కుర్రవాడిని పోలీసులు అడ్డగించినప్పుడు అతను సహాయం కోసం అర్థిస్తుండగా చూసి నా భుజం మీద వేసుకున్న కండువాని ఇచ్చాను. ఎందుకంటే అక్కడ గంటల తలబడి నిల్చుంటూ, నడుస్తున్నప్పుడు భగవత్ దర్శనానికి ముందుగా ఈ రకంగా ఆపివేయబడటం ఎంత కష్టమో అర్థం చేసుకొన్న వాడిని కాబట్టి. నేను ఇచ్చిన కండువాను ధరించి, భగవత్ దర్శనానికి ముందుకు కదులుతూన్న అతని కళ్ళల్లో నాకెంతో ఆనందం కనిపించింది.

ముందుగా అనుకున్నట్లుగానే నేను తాడిపత్రికి వెళ్ళి ఆలురుకోనలో కొలువై వున్న నా ఇంటి దేవుని దర్శించుకుని కుటుంబంలోని వయోవృద్ధుల ఆశీస్సులు తీసుకోవడానికి వెళ్ళాను. మే 5, 2019 నాడు తాడిపత్రి చేరుకున్నాను. అన్నయ్య కుమారుడు శ్రీ సుంకు బాలకృష్ణ ఆలురుకోనకు వెళ్ళడానికి వాహనం ఏర్పాటు చేశాడు.నేను బయలు దేరే ముందు నాకు ఒక కొత్త పంచెల చాపు ఇచ్చారు ఎంత వద్దన్నా కూడా. ఆశ్చర్యకరమైన సంగతి ఏంటంటే 'అది' నేను తిరుమల సర్వ దర్శనం కోసం వరుసలో నిల్చున్న వాడి అవసరార్థం ఇచ్చిన కండువాయే అవ్వడం. ఈ విషయం నిజంగానే దేవుని ఆశీస్సులు అని అనిపించింది.

నా జీవితంలో మొట్ట మొదట సారిగా ఆలూరుకోనలో ఉన్న శ్రీ

రంగనాథునికి ప్రత్యేక అభిషేకం చేసుకొన్నను. పూర్వం దండకారణ్యంలో శ్రీ రాముడు తాటకిని చంపినప్పుడు ఆమె శరీరం పడిపోయిన స్థలమిది. కాల క్రమేణా తాటకపత్రి, తాడిపత్రిగా మారిపోయింది. విశ్వామిత్ర మహర్షి ఇక్కడే తపస్సు చేశారు మరియు శ్రీ రంగనాథుడు స్వయంభుగా వెలసిన క్షేత్రమిది. ఆ తర్వాత అక్కడి రాజులు ఒక సుందరమైన గుడి నిర్మించారు. అభిషేక సమయంలో అక్కడి పూజారి నన్ను గోత్రనామాలు అడుగగా నేను – కాశీ గోత్రం, భారత దర్శన సంకల్ప సిద్ధ్యర్థ్యం, సకల జన సంరక్షణార్థం, సర్వలోక సంక్షేమార్థం, ప్రార్ధనాం కరిష్యామి అని చెప్పాను– దాని అర్థం ఈ సమస్త లోకాలు బాగుండాలని.

## హనుమంతుల వారి ఆశీస్సులు:

నేను పూజ తర్వాత అభిషేక ప్రసాదం తీసుకొని బయటకు అడుగు పెట్టిన మరు క్షణం ఒక పెద్ద వానరం నా చేతిలో ప్రసాదం వుంచిన సంచిని అలవొకగా తీసుకుని, అందులో డబ్బాలో వుంచిన పంచామృతంని జుర్రుకొని అరటిపండు తిన్నప్పుడు... స్వామి వారు వారి బంటునే నా భారత దర్శనానికి ఆశీస్సులుగా పంపించారని అనుకుని ఆనందించి, ఆ వానరమునకు శిరము వంచి చేతులు జోడించి నమస్కరించాను

## ఇంటి దైవమైన శ్రీ రంగనాథునికి, శీతల యంత్రము:

నేను గుడి బయటకు రాగానే, సుంకు కుటుంబంతో చిరపరిచుతులైన ఒక పూజారి నన్ను గుడిలోని అంతరాలయనికి ఒక A.C. ఇవ్వమని అడిగారు. ఇది నేను అభయ ఫౌండేషన్ స్థాపకుడు నని ఆయనకు తెలియక, అభయ ఫౌండేషన్ సభ్యులకు తెలియ చేయమని అడిగిన కోరిక. నేనా కోరికతో సంభ్రమాశ్చర్యానందాలకు గురయ్యాను. భారత దర్శనానికి ముందు మా ఇంటి దేవునికి నేను చేయగలిగే గొప్ప సేవగా భావించి మూడు రోజులలో శీతల యంత్రము అందించ గలమని చెప్పాను. పూజారి గారు ఆ గుడి పాలకమండలి తరపున ధన్యవాదాలు తెలిపుతూ అందరికి మంచి జరగాలని ప్రార్థించారు.

## అవగాహనకు అతీతమైన అద్భుత వరాలు:

భారత దర్శనానికి ముందుగా ఎంతోమంది శ్రేయోభిలాషులు మరియు అభయ కుటుంబ సభ్యుల ప్రేమ, సంరక్షణ తో పాటుగా నా జీవితంలో వున్న మరెంతో మంది సహృదయులు, నా క్షేమాన్ని ఆకాంక్షించారు, ప్రేమించారు, సంరక్షించారు, కాపాడారు, మార్గదర్శనం చేశారు, నన్ను కార్యోన్ముఖుని గావించి స్ఫూర్తి నింపినారు. ఇంతకు మునుపు నే చేసిన తీర్థయాత్రలు అన్ని కొద్ది గడువులోనే, కావల్సినంత సదుపాయాలతో నా జీతమును వెచ్చించి చక్కగా ముగించేవిగా ఉండేవి. కానీ ఎప్పుడైతే నేను NCC గ్రూప్‌లో కంపెనీ సెక్రటరీగా 2013లో పదవీ విరమణ చేసి, పూర్తిస్థాయి అభయ సామాజిక కార్యకర్తగా మారానో, ఇక అప్పటి నుంచి పరిమితమైన నిధులతో నడుస్తున్న నాకు, వందల కొద్దీ ప్రజలు రూ.6,00,000 దాకా సేకరించి ఇచ్చారు. అందులో వయో వృద్ధులు, గృహిణులు, పిల్లలు, విద్యార్థులు, ఉద్యోగులు, బంధువులు, స్నేహితులు, సహా ఉద్యోగులు మరియు అభయ ధర్మకర్తలు అందరూ ఉన్నారు. నా భారత దర్శనానికి అందులో ప్రతి ఒక్కరి గురించి స్ఫూర్తి నిచ్చే కథని వ్రాయాల్సి ఉంటుంది, కానీ కృతజ్ఞతలు మినహా నేను ఏమి ఇవ్వగలను? అభయ ఆశ్రమంలో ఉన్న వారి నుంచి, అభయ కార్యకర్తల నుంచి వచ్చిన ప్రేమ మరియు కృతజ్ఞతతో కూడిన చిన్న మొత్తాలు నా హృదయాన్ని నులి వెచ్చనయిన ప్రేమతో నింపాయి. వారి నుంచి పొందిన ఆ ధన సహాయం నా హృదిని తేనెతో నింపినట్లుగా అనిపించింది. అదే విధంగా నా భారత దర్శన యాత్రలో ఎంతో మంది తెలియని వారి నుంచి వచ్చిన ఆదరణ, సహాయాలు, ఈ యాత్ర దీర్ఘ లక్ష్య సాధనకు ఆ దేవదేవుడు నన్ను నడిపిస్తాడు, కాపాడుతాడు, సహాయ పడుతాడు అన్నదానికి నిదర్శనం అని నేను అనుకుంటున్నాను.

## శ్రీ సత్య సాయి బాబా – నా స్ఫూర్తి ప్రదాత:

నా తదుపరి క్షేత్ర దర్శనం పుట్టపర్తి. నా ఇష్ట దైవం, నా గురువు, నా మార్గదర్శి, నా రక్షకుడు అయిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సన్నిధిలో నా ప్రార్థనలు సమర్పించుకుని నా తల్లిదండ్రులను కలవడానికి బయలుదేరాను. నా తండ్రిగారు ‘83’ ఏళ్ల వయో వృద్ధుడు మంచానికే పరిమితమైన వారు, మా

అమ్మగారు ఒక సహాయకుని సహాయంతో ఆయనకు సేవలు చేస్తున్నారు. నేను నా 'భారత దర్శనం' గురించి నాన్నగారికి తెలియ పరచడానికి ప్రయత్నించినప్పుడు, ఆయన అర్థం చేసుకున్నట్లుగా కను సైగతో అంగీకారం తెలిపారు. అమ్మ నా కష్టతర ప్రయాణం గురించి భయాందోళనకు గురి అయినప్పటికీ, తన ఆశీస్సులతో ప్రయాణానికి అనుమతి ఇచ్చారు.

## శ్రీ చినజీయర్ స్వామి వారి ప్రసాదం:

మే 13, 2019 నా ప్రయాణ సన్నాహాలు శిఖర స్థాయిలో ఉన్నాయి. ఎంతో మంది శ్రేయోభిలాషులు మరియు పిల్లలు నాతో కలిసి వారికి తోచినంత పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆ సమయలో ప్రశాంతి నిలయం నుంచి సునీల్ వైట్ల కుటుంబము దివ్య సాకేతంలో వున్న శ్రీ చినజీయర్ స్వామి వారి దర్శనం చేయించమని, తోడు రమ్మని అడిగారు. అది నా బాధ్యత కానప్పటికీ వారికి తోడుగా వెళ్లడం సేవ అనుకున్నాను... అంతే గాక స్వామీజీ వారిని కలవడానికి... భారత దర్శనానికి ముందు వచ్చిన మరో అవకాశమని అనుకున్నాను. అనంతరం నేను, సునీల్ కుటుంబం, సినీ నటుడు టార్జాన్ ఆశ్రమంకు వెళ్ళాము. ఆశ్చర్యంగా స్వామి వారు మమ్మల్నందరిని గదిలోకి ఆహ్వానించారు. స్వామీజీ నన్ను ఆశీర్వదించి లోకకల్యాణ యజ్ఞంలో పాల్గొనమని ఆదేశించారు. నాకు అక్కడ కంకణ ధారణ చేయబడింది. భారత దర్శన్ సంకల్పం చేసాను. పూర్ణాహుతి అయింది. తీర్థ ప్రసాదాలు ముందు స్వామి వారికి ఆ తరవాత యజ్ఞశాలలో వున్న వందలాది మందికి అందించారు. స్వామి వారు 3 సార్లు ఆరగించి తమ చేతిలో పెట్టుకున్న ప్రసాదం దొన్నెను అన్ని వందల మందిలో నన్ను పిలిచి నా చేతిలో పెట్టి ఆశీర్వదించారు. అలాగే నా భారత సందర్శన ప్రణాళిక, లక్ష్యాన్ని గురించి అడిగారు. ఇట్టి ఆశీస్సులు అందుకోవడానికి కారకులైన, నా స్నేహితునికి కృతజ్ఞతలు తెలుపుకున్నాను.



# Helping myself in Serving my Fellow men!

I am not what I am, such is my emotion since the early age,
Nothing is mine, such is the thought since I started earning,
Divine Hand is the philosophy behind founding abhaya.
Now, committed to live for all beings.

As this vessel reaches the golden year...
Surrender is the only source for the soul to be an ornament
Not just ordinary, extra ordinary things need to be done.
abhaya home shall be my abode for such Mission

A higher calling is beckoning me to reach my ultimate destiny...
Forest is the right nest to peel away the rust
Solitude is the only path to be an eternal soul
Home of Happiness to be my true Home henceforth.

Following my conscience's call as a cause for cleansing...
Making Life fulfilling and living for those I fell in love with...
Helping myself in serving my fellow men...

Available I shall be all the time for those in need,
May not be present physically to share your happiness
But I shall appear without being called for those in need,
Walking in the path of Divine, shall make my work Eternal.




# Divine Daffodils

I stepped out of abhaya Home on 36th Day to seek HIS Darshan at Sivam... The abode of Sri Sathya Sai Baba on Aradhana Dinothsavam. All these days... I was immersed in Corona Relief Operations day in and day out. I felt longing to see HIM and meet my brothers at different places.

I reached Sivam at 11AM and offered my self at HIS Feet. No Prayer..but just offering the self. Silently looked at HIM and reverentially bowed down my head. Later partaken Prasadam and briefly interacted with selfless volunteers of Sathya Sai who are engaged in Corona Relief Operations under the leadership of Hyderabad Dist President AMRao.

I proceeded to see the President of abhaya Foundation Rangarao... It is indeed a pleasant surprise for them. They offered me with very first mango for the season.

I then reached, Shobha Gardens where my brothers has setup mega community kitchen serving 5000 hungry people during Corona Times in the name of Sri Sathya Sai. It's like

home coming for me. I laughed and laughed with everone... wished every old and new fellows in the team. Met my dear Sai SoulDears Uday, YC, Ring Raju, Boya Raju, Dayanand, Sudeep, Shiva, Vinod, Ramana, Malpani, Madhu... Bunch of other monkeys of Sai Rama.

Spent lot of time enjoying the Seva Shobha. Icing on the cake is seeing the daughter of Bhavani Raju, Baby Kirthi who came to see me.

Returned with heavy heart.. remembering the most divine memories Swamy granted to me with this group...

Visited, Murthy garu and family at Vanasthalipuram and spent good time... Collected monthly medicines and toiletries for inmates of abhaya Home and reached Aashram at 8PM.

Resolving to LIVE till last breath in serving those in need in HIS Name

95th Birthday of Bhagavan Sri Sathya Sai Baba is celebrated by the devotees across the globe with adoration and admiration on this 23rd Nov 2020. I am not an exception for this.

Baba may not be physically moving amongst us now, but HIS LIFE & MISSION keep moving people like us till the last breath.

When HE says Love All - Serve All:
It must happen in that way
When HE advises Help Ever - Hurt Never:
We must live in such path
When HE reminds usYour Life is My Message:
We need to show HIM in our life and living.

I am charged up fully without any doubt that I will live in HIS way till my battery is discharged. No recharge is needed

for doing my bit before final departure. I will deliver what is expected by people like me in this universe. Sai made us to travel from University to Universality. Moving from I to WE in life journey. I am coming out with 96 episodes of Divine Experiences as an offering at Baba's Feet for HIS 96th Birthday on 23rd Nov 2021.

Let's resolve to LIVE till last breath in serving those in need in HIS Name.

■



# Silver Jubilee with Udayanna

Feeling blessed to have Udayanna in my life for over two and a half decades in Hyderabad. His presence has been a transformative force, shaping my journey since 1996.

It was Bhagawan Baba's divine guidance that brought us together, and Udayanna's selfless mentorship that nurtured my inherent talents, infusing purpose into my life.

Through his inspiration, I played a pivotal role in spreading awareness about Sri Sathya Sai Baba's life, mission, and philosophy among lakhs of youth in South India (1996-2020). My prime years were sanctified by association with Hyderabad Sai Youth.

Uday Bhai's paternal care and guidance helped me to navigate challenges. Whenever I faltered, he offered supportive hands, mentoring me in service.

I wish to celebrate Silver Jubilee Brotherhood and Fatherhood of Sai in service to the motherland. I express my heartfelt gratitude to Bhagawan Baba for connecting Udaya Bhasker to me.

Thank you, Udayanna, for being a beacon of love, guidance, and selflessness. Your presence has enriched my life. (May all beings in all planets be happy)



## The Royal Palanquin: A Dream Fulfilled

In 1996, driven by a singular desire to join Hyderabad Sai Youth, I left Bengaluru for Hyderabad in the year 1995. Their annual cycle trip to Prashanthi Nilayam had inspired hundreds of young men including me to spread Baba's philosophy of "Love All, Serve All." Swamy affectionately called them the "Hyderabad Boys," "Hyderabad Youth," and "Hyderabad Gang."

However, in the same year, Swamy commanded the cancellation of the cycle trip, leading to the inception of GRAMA SEVA YAGNAM. Hyderabad youth traveled by bus to Prashanthi Nilayam, serving villages en route.

During this time, two brothers proposed carrying a palanquin to villages as part of Grama Seva. The concept proved highly successful, fostering unity and devotion in the villages. Numerous miracles were associated with the palanquin, which traveled extensively across 23 districts of erstwhile Andhra Pradesh from 1996 to 2003.

I was taking care of the palanquin and decorating it with

devotion. After serving villages for a week, we used to take it to Prashanthi Nilayam.

A memorable incident occurred in 1996 when we first took the palanquin to Prashanthi Nilayam. We considered concluding the procession at Ganesh Gate, but Swamy had other plans. Sri Chiranjeevi Rao welcomed the team and suggested to go for procession as directed by Swamy. Further, place the palanquin inside Sai Kulwanth Hall.

On September 30, 1996, Swamy blessed us during darshan lines and granted us a public audience. I composed a special song on the palanquin for the Graba Seva. The same was sung by one of our leaders in the divine presence of Swamy at Sai Kulwant Hall.

Inspired by divine vibrations, the palanquin concept spread across the country. I envisioned a royal palanquin for Swamy for 2003 AP State Youth Conference,

After discussions, I was entrusted with design, pooling the resources and supervision. Following a month of struggle, Swamy revealed the design to me in a dream. The same was approved by the teamd and it took three months to craft.

The majestic palanquin made ready for the Grammar Seva presented to Swamy during the march past and played a role in a drama (video link: https://m.youtube.com/watch?v=j6y2G—NsHE).

The palanquin became integral part of Sai Youth's service projects, inspiring the global Sai community.

A decade later, it found its new home at Sri Sathya Sai Gurukula Vidya Niketan, Bejjanki, Siddhipet Dist, TS. On January 26, 2020, I emotionally reunited with the palanquin, hugging it as if embracing Swamy Himself.



# దశాబ్ద కాలము - దిశా నిర్దేశము (2011 - 2021)

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి 96వ పుట్టు పండుగను విశ్వవ్యాప్తముగా వున్న భక్తులందరూ వివిధ సేవా కార్యక్రమాలతో భక్తి శ్రద్ధలతో చేసుకుంటున్న ఈ శుభ సమయములో... స్వామి వారి దివ్య సన్నిధిలో అంజలి ఘటిస్తూ, అందరికి వందనములు అర్పిస్తున్నాను.

2011 సంవత్సరములో స్వామి వారు భౌతిక నిష్క్రమణము నుండి 2021 దాకా... దశాబ్ద కాలము భక్తులకు ఒక విధంగా పరీక్షా సమయం... మనము అందరం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాము... తద్వారా వారు ఎన్నో పాఠములను బోధించారు. ఈ ప్రత్యేక వ్యాసం ద్వారా అట్టి విషయాలను అందించే ప్రయత్నం చేస్తున్నాను.

## చాలా మంది అనుకుంటున్న సవాళ్లు!

స్వామి 96 ఏళ్ళు కదా చెప్పారు? 86 ఏళ్లకే నిష్క్రమించినారు. స్వామి భౌతికంగా దూరం అయినారు. వారి దర్శన స్పర్శన సంభాషణ పాద నమస్కార ప్రసాద భాగ్యములు లేకుండా ఎలా బ్రతకడం. దైవ నాయకత్వ ప్రాప్తి పోయింది.

సాయి సంస్థ కార్యక్రమములు ఒకింత తడబాటుకు లోనయ్యాయి. భక్తి విశ్వాసములకు ఎన్నో పరీక్షలు మొదలయ్యాయి. కరోనా కష్టకాలం సాయి కార్యమునకు అడ్డు గోడయి నిలిచింది.

నిజ భక్తులకు ఇవేవీ సవాళ్లు కాదు. అచంచల భక్తి విశ్వాసములతో జీవించే ఎవరికి కూడా పైన పేర్కొన్న అంశాలతో ఇబ్బంది లేదు. భక్తుడికి భగవంతుడితో హృదయ సంబంధమే తప్ప మిగతా అంశములేవి కూడా సాధనకు అడ్డు రానే రావు.

86 ఏళ్ల పాటు స్వామి వారి శ్రీముఖము నుండి జాలువారిన నిర్వచించిన సందేశ ఝరులు జీవనదుల్లా మన నరనరములలో ప్రవహిస్తున్నంత దాకా స్వామి కార్యమునకు వచ్చిన ఢోకా ఏమి లేదని అందరూ గ్రహించాలి.

## ఏది నిజమైన సవాలు?

ఈ రోజు మనము నిర్ద్వందముగా ఎదుర్కొంటున్న సవాల్ ఏమిటంటే... స్వామి చెప్పింది మనము చెయ్యక పోవడమే.

**స్వామి ఏమి చెప్పినారు?**

**దేహభావన వీడి ఆత్మభావన పెంచమన్నారు**

**అందరినీ ప్రేమించు అందరిని సేవించమన్నారు**

**ఎల్లప్పుడు సాయం చెయ్యి... ఎవరికీ హాని తలపెట్టకు అన్నారు**

**మీ జీవితమే నా సందేశము కావాలన్నారు**

**నవ సూత్ర నియమావళిని పాటించమన్నారు.**

**సాయి సంస్థలే నిజ మోక్ష మార్గమన్నారు**

**ఒక్కొక్కరు ఒక్కొక్క సాయి స్వరూపములవమన్నారు.**

**మానవతా విలువలను నిత్యాచారణ సిద్ధాంతాలుగా తీర్చిదిద్దమన్నారు.**

నేడు విశ్వ వ్యాప్తముగా వున్న సాయి భక్తులందరు స్వామి సందేశాలను ఆచరించినట్లైతే మనము ఎదుర్కొంటున్న సవాళ్ళు అన్ని దూదిపింజల్లా తేలిపోతాయి. ఇది అక్షర సత్యము. తరచుగా స్వామి వారు బహిరంగముగాను అంతరింగకముగాను ఎన్నో సందర్భాలలో చెప్పిన ఈ ఆదేశములు మనము ఆచరించలేనప్పుడు ప్రతిదీ మన ముందు ఒక పెను సవాలును సృష్టిస్తుంది.

యుగయుగాలుగా మానవాకరముతో వచ్చిన ఏ అవతారం కూడా శాశ్వతంగా నిలచిపోలేదు. వారి వాణి, బాణీ... అంతర్వాణిగా మారి... తరాలు మారినా వారు ప్రవచించిన సందేశాలు అమరమై నిలచి నేటికి కోట్ల మందిని ప్రభావితం చేస్తున్నాయి. స్వామి కళ్లెదుట లేనంత మాత్రాన మనలో దశాబ్దాల కాలం పాటు పెంచి పోషించబడిన భక్తి విశ్వాసాలు మాయమై పోతాయా చెప్పండి. స్వామి భౌతికముగా లేని ఈ సమయంలోనే కదా మనమంతా స్వామి సందేశాలను ఆచరించాలి. ఆ రోజున మన చుట్టూ ఉన్నోళ్లకు తప్పక మనలో స్వామి కనిపిస్తారు. స్వామి మనతో గడిపిన క్షణాలను, మాట్లాడిన మాటలను, ఇచ్చిన సందేశములన్ని మన నడవడిలో మమేకము చేసినప్పుడు మనమూ స్వామి ఒక్కటిగా మారిపోమంటారా? వెన్నవంటి హృదయము, వెన్నెల వంటి మనసు, తేనె వంటి మాటలు ఇవే కదా స్వామి మనకు ఇచ్చిన సూత్రములు. ఇవే ఈ రోజు నిజమోక్ష మార్గమునకు దివ్య మంత్రములు అని తెలుసుకోవాలి.

స్వామి చాలా సార్లు చెప్తుండగా నేను విన్నాను. “మనసు నందున మంచి, మాటలందున మంచి, చేతలందున మంచి పొడమకున్న, సాయి మిము మెచ్చి సంతోషమెటు లిచ్చు, చెప్పరయ్య మీరే ఒప్పుకొందు.” ఈ సందేశమొక్కటి చాలును మన జీవితాలను సార్థకత చేయడం కోసం. మనము కూడా పోయేలోపుగా బ్రతికే పనులు చేద్దాము. స్వామిని సర్వాంతర్యామిగా, సర్వహృద్వాసిలా మనము చూడగలిగింది నిజమవుతే... రేపు మన జీవితాలలో స్వామి సందేశాలను అనుష్టించగలిగితే... మనలను కూడా అదే విధంగా అందరూ గుర్తుంచు కుంటారు.

ఒకసారి ఏకాంత సౌధ సంభాషణ సమయంలో, ఒక సోదరుడు అడిగాడు. స్వామీ! మీరు నాతో వున్నారని భావించి కూడా తప్పులు చేస్తున్నాను? ఏమి చేయాలి? అప్పుడు స్వామి నవ్వుతూ చెప్పారు... “బంగారు! స్వామి నాతో వున్నాడని అనుకుంటే తప్పు చేయడానికి ఆస్కారం వుంది, కారణం నువ్వు స్వామి వేరు వేరు. నాతో కాదు, నాలో ఉన్నాడనుకో... అప్పుడిక తప్పులు చేయడానికి అవకాశం వుండదు.” మిత్రులారా... ఈ రోజు మనమందరం స్వామి మాలో ఉన్నాడానుకుని జీవించగలిగితే... స్వామి విశ్వవిరాట స్వరూపుడై ఎక్కడ అయినా అక్కడ మనలోనే అందరికి కనిపిస్తారు.

ఇప్పుడు ఒకసారి పైన మనము అనుకొంటున్న సవాళ్ళను... మనమే స్వామి అవుతే ఏమి చేసే వాళ్ళము అని ఆలోచించండి... అప్పుడిక కర్తవ్యం బోధ పడుతుంది. అలాగని మనము స్వామిలాగా ఆహార్యము, అభినయము ఆంగికము మార్చక్కర లేదు... సాయిని మన పేరుకు ముందు లేక వెనక చేర్చక్కరలేదు... స్వామి సందేశాలను మన జీవితముగా చేస్తే చాలును. ఇలా చెప్తుంటే మరొకసారి స్వామి వారిచెంతన జరిగిన విశేషం గుర్తొచ్చింది. తన చుట్టూ చేరిన పిల్లలతో స్వామి అడిగారు... నువ్వెవరు అని... ఒకబ్బాయి చాలా వినమ్రముగా నేను స్వామిని అని చెప్పాడు. వెంటనే స్వామి! నవ్వుతూ మరి ఈ రోజు నువ్వే దర్శనం ఇవ్వు అని చెప్పారు. ఆ అబ్బాయి అయ్యో స్వామి! అన్నాడు. అప్పుడు స్వామి చెప్పాడు... "బంగారు నువ్వే స్వామి అనుకోవడం వేరు... స్వామిలాగా జీవించడం వేరు." చూసారు కదా మిత్రులారా! స్వామిలా మనము జీవించగలిగిన నాడు... స్వామి భౌతికంగా వున్నా లేకున్నా మన చుట్టూ ఉన్నోళ్లకు దర్శనము ఇస్తూనే వుంటారు వారు.

స్వామి వారి 96వ పుట్టు పండుగ సందర్భంగా, వారి సందేశములలో ఒక్కటైన సరే కనీసం మనము నిత్యజీవితములో ఆచరించే నిర్ణయం తీసుకుని ముందడుగు వేద్దాము. అప్పుడిక ఆచంద్రతారార్కము శ్రీ సత్యసాయి భగవానుడు అలా వర్ధిల్లుతూనే వుంటారు.



# మాటలు మంత్రాలుగా పని చేశాయి

**మానవతా విలువలకు ప్రాణం పోసినాడు**
**నిద్రాణమైనట్టి మానవత్వమును మేలుకొలిపినాడు**
**సమాజ సేవకు స్వయంగా పట్టాభిషేకం చేసినాడు**
**ఎందుకు పనికిరాని నావంటి వారిని చేరదీసినాడు**
**అందరినీ సాయి సైనికులుగా తీర్చిదిదినాడు**
**భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారు...**

అట్టి సాయి భగవానుడు ఈ లోకములో ప్రభవించి 96 వసంతాలు అయ్యాయి నేటికి. సుమారు 4 దశాబ్దాలుగా వారిని చర్మచక్షువులతో దర్శించే భాగ్యం నాకు కలిగినందుకు... వారి ప్రేమను చవి చూసే అదృష్టాన్ని నోచుకున్నందుకు... వారి సందేశాన్ని ఇసుమంతైన ఆచరించే అవకాశం కలిగినందుకు... సాయి సైనుకుడిలా సమాజంలో ఆదర్శ పథంలో నడుస్తున్నందుకు... నా జీవితం సార్థకం అయిందని తలుస్తాను.

స్వామి దర్శనం, స్పర్శనం, సంభాషణం, పాద నమస్కారం, ప్రసాదం, ఏకాంత సౌధ సంభాషణం, సందేశ శ్రవణం, కార్యనిర్వహణమ్ ఇలా ఎన్నో దివ్యావకాశాలు వారు నాతో పాటు ఎంతో మందికి సేవలు చేస్తున్న సమయంలో అందించారు.

స్వామి వారి మాటలు మంత్రాలుగా పని చేశాయి... బాబా వారి బోధనలు భవ్య సేవలకు నాంది పలికాయి... సాయినాథుని దివ్య చర్యలు జీవితానికి

కావాల్సినంత స్ఫూర్తిని నింపాయి.

1982 నుండి 2021 దాకా... అంటే సుమారు 4 దశాబ్దాల కాలం... బాలవికాస్ విద్యార్థిగా, బాలవికాస్ గురువుగా, సేవాదళ్ సభ్యుడిగా, యువజన సభ్యుడిగా, కార్యనిర్వాహక సభ్యుడిగా, ఇప్పుడొక సామాజిక కార్యకర్తగా ప్రతి స్థాయిలో స్వామి వారు నన్ను తీర్చిదిద్దినారు.

## బాబా సన్నిధిలో నేను...

1. హృత్పూర్వకముగా ఎలా మాట్లాడాలో నేర్చుకున్నాను.
2. విషయాన్ని చక్కగా వివరిస్తూ వ్రాయడం నేర్చుకున్నాను.
3. ఆదర్శ జీవితం గడిపే విధానం తెలుసుకున్నాను.
4. నాయకత్వ విలువలు నేర్చుకున్నాను.
5. జీవిత నైపుణ్యాలను తెలుసుకున్నాను
6. నిరాడంబర జీవన శైలిని అలవర్చుకున్నాను.
7. చచ్చే లోపుగా బ్రతికి పోయే పనులు చేయాలని గుర్తించాను.
8. పవిత్రమైన ఆలోచనలు మనవవుతే, ఆ దేవుడే వచ్చి సారథ్యం వహించి ముందుకు నడిపిస్తాడని విశ్వసించాను.
9. దైవప్రీతి... పాపభీతి... సంఘనీతి యొక్క ప్రాధాన్యత తెలుసుకున్నాను.
10. ఆచరణతోనే ఆ చరణాల సన్నిధికి చేరవచ్చని గ్రహించాను.

ఇలా ఎన్నో విషయాలు, వివరాలు, పాఠాలను, అనుభవాలు, అనుభూతులు, సందేశాలు, ఆదర్శాల రూపంలో స్వామి చాలా సందర్భాలలో వీటన్నింటితో నాలాంటి వారిని కొన్ని లక్షల మందిని సంస్కరించారు. అలా వారి చేత సంస్కరించబడిన వాళ్లంతా ఈ విశ్వంలో ఎదో ఒక చోట వారు చూపించిన దివ్య మార్గంలో పయనిస్తూనే వుంటారని ప్రగాఢంగా విశ్వసిస్తాను.

వారు చూపించిన మార్గంలో నడుస్తూ... వారి జీవితాన్ని సాయి సందేశముగా చేస్తున్న లక్షలాది... కోట్లాది భక్తులందరి తరపున ఈ రోజు బాబా వారికి పుట్టుపండుగ నాడు ప్రార్థనలు చేస్తున్నాను. సమస్తలోకా: సుఖినోభవంతు..



## స్వామి చేతనతో బ్రతుకుదామా!

**పని పాటులందే బ్రతుకంతా తెల్లారే, ఇదియే జీవితమని ఎంచినారా...**
**మూడు పూటల భుజియించి తృప్తిగా, ఇదియే జీవితమని ఎంచినారా... .**
**అలసట తీరగా హాయిగా నిదురించి, ఇదియే జీవితమని ఎంచినరా**
**కాలంబు తీరక కబురులెన్నియో చెప్పి ఇదియే జీవితమని ఎంచినార...**
**కాదూ... కాదూ... కాదూ...**
**జీవిత రహస్య మెరుగుటులకు, ఇందుకోసమే దేవుడీ జన్మ ఇచ్చినాడు**
**తెలివితేటలు కలిగి తెలిసికొనక కాలమంతయు ఊరక గడుపనేల**
**మనుషులై ఇక పైనను బ్రతకరయ్యా!**

స్వామి వారు ఇలా బహిరంగ సభలో తమ దివ్యోపన్యాసము మొదలు పెట్టినప్పుడు మనసు చలించిపోయింది. ఎంత ఆవేదన వారి మాటలలో ధ్వనిస్తుందో తలచుకుంటే ఇప్పుడు కూడా కన్నీళ్లు వచ్చేస్తాయి.

కేవలం స్వామి వారి ఉపన్యాసాలలో మాత్రమే కాదు, వారి భావనలలో, మాటలలో, చేతలలో, కార్యములలో మనలను చైతన్యపరచాలన్న వేదన మరియు

తపన ప్రస్ఫుటంగా కనిపిస్తుంటాయి. వారి జీవితమునే సందేశముగా మార్చి మన జీవితాలను సార్థకం చేయాలని 86 వసంతాలు మనతో పాటుగా... మన లాగానే... మన మధ్యలోనే జీవించారు.

మానవ రూపములో వచ్చిన మాధవుడు మన స్వామి. అట్టి బంగారుస్వామి 97వ జయంతి దివ్యోత్సవమును మనము జరుపుకుంటున్నాము. అందరి హృదయాలలో నివసించి నడిపించి నడయాడిన దేవుడు శ్రీ సత్యసాయి ప్రభువుకు లక్ష వందనాలు అర్పిద్దాం... లక్షముతో కూడిన జీవితాలని ప్రసాదించమని అర్థిద్దాం.

ఇతరుల ప్రేమ పొందడం సులువే సుమా...
తోటి వారి ఇబ్బందికి కారణమవ్వద్దెప్పుడు...
మనలను మనము చూసుకునేది ఆనందం...
మరొకరినలా చూసుకోవడం ఎంతో గగనం!

మనకై తపించే... మన కోసం ఏమైనా చేసే
మన శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమంచే
మనలని సదా కంటికి రెప్పలా చూసే స్వామిని
ఎప్పుడూ వదలవద్దు... ఎన్నడూ విడువవద్దు

వారిని కలత పెట్టక, వారి కళ్ళలో తడి రానీయక...
క్షోభ కలిగించక... మనసు గాయపరచక
నిండైన మనసుతో మధురముగా ప్రేమించుదాం
ధీటైన పటిమతో సాటిలేని సేవలు చేసుకుందాం
అవియే వారికి మనమిచ్చే మధుర జ్ఞాపకాలు

ఇలా వ్రాస్తున్నప్పుడు... నాకు ఒక సంఘటన జ్ఞాపకం వచ్చింది. భాగ్యనగర భక్తుల పర్తియాత్ర కోసమై మేమంతా 3 రోజుల పాటు ప్రశాంతి నిలయంలో స్వామి సన్నిధిలో చేరిన సందర్భము అది (ఆగస్ట్ 2010). స్వామివారి దివ్య సమక్షంలో మేము శ్రీ సత్యసాయి సంగీత ఝరిని ప్రవహింప చేసినాము. ఆ తరవాత స్వామి వారు ఎంతో ప్రీతివాత్సల్యములతో పిలచి, అందరికీ బట్టలు

పెట్టినారు. ఇది పర్తియాత్రలు చేసే అందరికీ జ్ఞాపకం ఉండే విషయం. కానీ నాకు మాత్రం ఆ రోజు, సుమారు 6 దశాబ్దములుగా స్వామివారి శైలి కళ్ళ ముందు చక్రములా తిరిగింది. స్వామి ఎవరినైనా అనుగ్రహించారు అంటే... పూర్వం నేను చూసింది, నాకు గుర్తుంది ఏమిటి అంటే... వారే స్వయముగా కొన్ని బట్టలు పట్టుకుని వచ్చేవారు... భక్తుల వరుసలలో చురుకుగా నడుస్తూ ఆశీర్వదిస్తు బట్టలు ఇచ్చేవారు.

ఆ తరవాత కాలములో తాను ముందు తిరుగుతుంటే, వెనక స్వామి పరిచారకులు చేతిలో బట్టలు, స్వామి వారికి అందించే వాళ్ళు. స్వామివారు వాటిని తీసుకుని పంచేవాళ్ళు. మరికొద్ది కాలానికి స్వామి వారు వేదిక మీద కూర్చుంటే, స్వామి పిల్లలు... బట్టలు స్వామి వారికి అందిస్తే వారు మనకు ఇచ్చేవారు. ఇక చివరి దశలో స్వామి వారు వేదిక మీద కూర్చుని వుంటే, ప్రక్కనే వున్న పిల్లలు నిదానంగా బట్టలు తీసి, స్వామి వారి కరకమలముల మీదుగా కదిలించి భక్తులకు ఇచ్చే దృశ్యం.

ఈ దశలను అన్నీ చూసిన నేను, ఆ రోజు అలా బట్టలు స్వామివారి చేతుల మీదుగా తీసుకుంటుంటే, కళ్ళ నిండా అశ్రువులు రాలాయి. అయ్యో! స్వామి... మీ శరీరం మార్పుకు గురి అవుతుంది, కానీ మీ దివ్యకార్యమునకు మార్పు లేదు! శరీరం సహకరించక పోయినా సరే... లక్షల మంది భక్తులకు ఆనందం పరచాలనే మీ తపనను చూసినప్పుడు మేమంతా నిజంగా సిగ్గుపడాలి అనుకున్నా.

అశ్రునయనాలతోటి, స్వామి వారి చేతుల మీదుగా పిల్లలు ఇచ్చిన బట్టలు అందుకుంటూ... స్వామి మోముకు దగ్గరగా జరిగి, "స్వామి!... మీరిలా ఇక్కడ కూర్చుని చెప్పండి స్వామీ, చాలు. మేమంతా అన్ని సేవలు చేస్తామని చెప్పాను". స్వామి అలా తల ఎత్తి నన్ను చూస్తూ... తన ఎడమ చేతిని కాస్త పైకెత్తి అభయం ఇచ్చారు. అదే స్వామితో మాట్లాడిన చివరిమాట అవుతుందని నేను అనుకోలేదు. కానీ ఆ మాటలు మాత్రము నా జీవితానికి దిశానిర్దేశం చేసిన తారకమంత్రములుగా మారిపోయినాయి. చచ్చేదాకా అవియె నాకు దిశానిర్దేశాలు చేస్తుంటాయి.

ఇక ప్రస్తుతములో కూడా ప్రశాంతి నిలయంలో ఎన్నో కార్యక్రమాలు చేసుకుంటున్నాము. స్వామి వారి దివ్య సన్నిధిలో, సంగీత సాహిత్య నృత్య నాటకాదులు ఎంతో భక్తిశ్రద్ధలతో సమర్పించుకుంటున్నాము. కానీ మన

చర్మచక్షువులకు అక్కడ స్వామి కనిపించరు. అయినా సరే, స్వామివారి ఆశీర్వాదములు, ప్రసాదములు, బహుమతులు మరియు బట్టలు మనకు అందుతూనే ఉన్నాయి. స్వామి వారి పిల్లలు.. స్వామి చేసి, చూపి, ఆదేశించి, ఆచరింపచేసి – చేయించిన మార్గములో వారసత్వం అందుకుని సాయి ప్రేమను పంచే ప్రయత్నం చేస్తున్నారు. ఎంత అద్భుతమయిన పాఠం వుందో గమనించారా?

ఇదంతా ఇక్కడ తెలుపుతున్నప్పుడు ఒక సాయి పూర్వ విద్యార్థితో మాట్లాడే అవకాశం వచ్చింది. పుట్టు పండుగ ప్రత్యేక వ్యాసం గురించి తనతో చెప్పాను... తను ఒక అద్భుతమయిన విషయం పంచుకున్నాడు. అది ఏదో స్వామి వారే పూనుకుని మరీ నా ఆలోచనలకు పూర్ణత ప్రసాదించినట్టు... తద్వారా పాఠకులను ఆశీర్వదించినట్టు... సాయి భక్తులకు సందేశం ఇచ్చినట్లు అనిపించింది. నాకు అతను చెప్పిన విషయం ఇక్కడ తెలియజేస్తున్నాను.

పూర్వము పూర్ణచంద్ర సెషన్స్‌లో విశ్వవిద్యాలయ విద్యార్థులను తరగతుల వారీగా, స్వామి వారు పిలచి మధ్యాహ్నం సమయములో, ఎంతో దయతో సమయం గడిపేవారు. అలా ఒక రోజు ఏకాంత సమయ సంభాషణలో... ఒక విద్యార్థి ఎంతో భక్తితో స్వామిని అడిగాడు. "స్వామి, మీరు మాతో మాట్లాడటం లేదు... మాకు బాధగా వుంది" అని. అప్పుడు స్వామి వారు ఎంతో ప్రేమతో దయతో చెప్పారట. "బంగారు! గురుశిష్య సంబంధ అనుబంధాలు నాలుగు మాధ్యమాల ద్వారా సాగుతుంటాయి" అంటూ ఉపనిషద్వాక్యములు (వైఖరి, పశ్యంతి, మధ్యమ, పరా) వివరించారు. "మొదటి దశలో గురువు స్వయంగా బోధిస్తాడు (వైఖరి). అది విని తరిస్తారు శిష్యులు. రెండవ దశలో గురువు కేవలం కనుచూపులతోటి దిశానిర్దేశం చేస్తారు (పశ్యంతి) తప్పక శిష్యులు ఆ దృష్టిలో ఉన్న ఆదేశములు గ్రహించి నడుచుకుంటారు. మూడవ దశలో గురువు మాటలు చూపులు రెండూ అవనతము చేసి కూర్చుంటాడు (మధ్యమ) ... అప్పుడు గురువు యొక్క ఆలోచనను మనసు ద్వారా గ్రహిస్తారు శిష్యులు. ఇక నాలగవ దశలో శిష్యుల ముందు గురువే వుండరు (పరా). అప్పుడు శిష్యులు గురువు యొక్క ఆదర్శాలను అందిపుచ్చుకుని వారు చూపిన మార్గములో పయనించడం మొదలెడతారు. అదియే గురువు నిజమైన బోధన అని గుర్తించాలి." బంగారు! మీరు నా మాటలను మాత్రమే కాదు నా చూపులను, ఆలోచనలను,

చైతన్యమును గుర్తించి వర్తిస్తే ఇక ఎన్నడూ అట్టి బాధలు కలుగవు.

నిజానికి, పైన చెప్పిన విషయాలు ఒకసారి కాదు పదిసార్లు మనము ఆలోచించి అక్షరాలలో ఉన్న సత్యాన్ని గ్రహిస్తే... మన కర్తవ్యం బోధపడినట్లే. స్వామి వారి ఆదర్శాలను మన జీవితములో ఆచరించి నిరూపించడమే ఈ రోజు అందరం చేయాల్సింది. అప్పుడు మాత్రమే మనము మొదటి మూడు దశలను దాటి స్వామి నిజమైన వారసత్వం సాధించినట్లు.

మనము అందరము స్వామి వారి 97వ జయంతిని జరుపుకుంటున్నాము కదా... మరి స్వామికి ఎట్టి బహుమతి అర్పించుకుందాము. నిజానికి స్వామి వారే చాలా సార్లు చెప్పినారు కదా... ఉన్న ఒక మతితోనే ఇన్ని కష్టాలు పడుతున్నారు... ఇక బహుమతులు వుంటే ఏమవుతుంది అని. ఏకమతితో జీవించడమే నిజమైన అర్పణము అని తెలుసుకోవాలి. ఏకేశ్వరోపాసన... ఏకోత్తర లక్షము... ఏకైక సాధన... ఇవే కదా మనము చేయాల్సింది.

స్వామి వారి షష్ఠి పూర్తి సందర్భముగా విశ్వవ్యాప్తముగా జరిగిన విశేష సేవలలో భాగముగా, సాయి సంస్థ పెద్దలు, డాక్టర్ నలబాల అంజనయ్య గారు అందించిన ప్రతిజ్ఞను మనము ఒకసారి గుర్తు చేసుకుందామా?

"హే షిరిడీశ పర్తీశ్వరా... శ్రీ సత్యసాయి ప్రభు! తాము అపారకృపతో దివిన అవతరించి చేపట్టిన దివ్యోద్యమములో మేము సమర్థవంతమైన పనిముట్లుగా ఉపయోగపడునట్లు అనుగ్రహింపుము. అందుకు తగిన శక్తి సామర్థ్యములు... ఓర్పు నేర్పు చిత్తశుద్ధి... ఏకాగ్రత... ఆధ్యాత్మిక చింతన... అనుభవైక జ్ఞానము మాకు ప్రసాదింపుము. మా తలంపులు, వాక్కులు, క్రియలు తోటి సోదరీసోదరులను ఆధ్యాత్మిక చింతనాసక్తులుగా, సాయి ఉద్యమాసక్తులుగా చేయునట్లు... మీకు ప్రియమైన పద్ధతిలో మేము జీవించునట్లు మమ్మను గ్రహింపుము. జై సాయిరాం!"

సాయి సంస్థల భజన కార్యక్రమములలో విధిగా చాలా సంవత్సరాలు మనం ఈ ప్రతిజ్ఞ చేసుకునే వాళ్ళం గుర్తుంది కదూ. నిజానికి ప్రతి వొక్కరమూ నిత్య జీవితములో మననం చేసి ఆచరించాల్సిన భావనలు ఈ ప్రతిజ్ఞలో వున్నాయి. ఇప్పుడు ఈ భావనలు మరింత అవసరం. భావనలే కాదు... ఆచరణము ఇంకెంతో అవస్యము.

నిజానికి, ఈ ప్రతిజ్ఞను మనం, మనన నిధి ధ్యాస ధ్యాన సాధనగా చేయగలిగితే ప్రశాంతి పతాకములు కేవలం సాయి మందిరాల మీద కాదు... ప్రతి భక్తుని హృదయ మందిరాల మీద ఆవిష్కరించబడతాయి. సాయి భక్తులు మరియు సంస్థల పెద్దలు ఈ సాధనతో జీవిస్తే వారి దేహములు ఇక కదిలే సాయి రథములుగ మారిపోతాయి. ఇక అప్పుడు రథము, రథికుడు, సారథి, ప్రయాణం మరి గమ్యము అంతా సాయిమయము అవుతుంది.

సాయి కార్యములో మనము భాగస్వాములుగా జీవిస్తున్నాము అంటే అది మన సౌభాగ్యము అని చెప్పాలి. ఇక సాయి అవతారమునకు సమకాలీనులుగా బ్రతికి... స్వామి వారి దివ్యదర్శన, స్పర్శన, సంభాషణ, పాదనమస్కార, ప్రసాద, సందేశ భాగ్యములు పొందిన వాళ్ల జన్మము చరితార్థం అయిందన్నట్లే. స్వామి గురించి వినడమే గానీ, ప్రత్యక్షంగా చూడని కోట్ల మందికి మనమే స్వామిని మరియు సాయి మార్గమును పరిచయం చేయాలి కదా.

ఇప్పుడు చెప్పండి...

మనము స్వామికి అర్పించుకోవాల్సినది ఏమిటి?

స్వామి చింతనలో బ్రతకడం...

స్వామి చేతనలో జీవించడం...

స్వామి కార్యములో పాల్గొనడం...

స్వామి సాధనలో సార్థకమవడం...

స్వామి మార్గములో నడవడం...

స్వామిని హృదిలో ప్రతిష్ఠించడం...

ఇలా ప్రతిదీ స్వామి కోసమై చేసినప్పుడు మనము ఎక్కడున్నా... ఏమి చేస్తున్నా... ఎలా వున్నా... మన చుట్టూ వున్నోళ్లకు స్వామిని అలవోకగా పరిచయం చేస్తూనే వుంటాము. అది అశిధారా వ్రతముగా మారిపోతుంది. ఎదుటి వారికి మన భావనలలో మాటలలో చేతలలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా తప్పక సాక్షాత్కరిస్తారు. అలా స్వామి చేతనతో బ్రతుకుదామా??? బ్రతుకు పండిద్దామా??? సాయిరాం...



# Leading the Life in His Way!

May your faith in the god, bring you peace and a new hope in your life. May GOD always bless you and your family always in all ways. Blessed Good Friday, Vishu and Nababarsa... wishes to one and all. - Team abhaya

What matters the most for GURU is... not the physical proximity, but... leading the LIFE in HIS way!!

Remembering the words of Sri Sathya Sai Baba on the eve of HIS Aaradhana Mahotsavam (24th April). Every word uttered by HIM is a truth. Each one of us need to understand the significance of Guru Sishya Sambandha. A true disciple won't be so attatched to physical form and name but his focus will always be in practicing the values propagated by GURU. Let's live such life linked with GURU and HIS Ideals so that we become true SoulDears in the society.



# Tributes to Eswaramma

Remembering Mathrusri Eswaramma, the revered mother of Bhagawan Sri Sathya Sai Baba.

Today (May 6th), devotees worldwide celebrate Mother Eswaramma Day with various activities, honoring her sacred legacy.

Bhagawan Sri Sathya Sai Baba's words remain eternal universal truths:

'Respect your mother, obey her commands. Give her utmost importance in human life. There may be wicked sons, but no wicked mothers. Mothers' noble feelings make children virtuous, intelligent, attain exalted positions, and earn name and fame.

A mother fosters, nourishes, knows her child's choices and preferences, and fulfills all their needs. Be grateful to your mother always. Mothers protect and help their children

always, in many ways, even after death. Never disrespect or disappoint your mother, or hurt her feelings. Try to satisfy her in all respects. Only then will the seed of devotion sprout within you.

Everyone should follow the dictum, "Mathru Devo Bhava" (Mother is God) in letter and spirit, receiving their mother's love.

Never look down upon women; they embody Nature and virtue. With sacred feelings, respect women and earn respect.

■



# సమాధి ముందు సమాధానం తెచ్చుకుంటాం

ప్రశాంతి వైపు చేసే ప్రయాణం ఒక ప్రమాణం
నిలయములోకి ప్రవేశిస్తే నిర్మల హృదయం
స్వచ్ఛంద సేవకులు మనల స్వచ్ఛంగా చేస్తారు
నల్ల బండలపై కూర్చుంటే తమస్సు... తపస్సు

ధ్యాసతో వేచి వుంటే ధ్యానమై పోతుందక్కడ
సమయము సచ్చింతనతో మమేకవుతుంది
సంయమనము అందరికీ సాధనవుతుంది
వేద ఘోషలక్కడ వేదనను పారద్రోలుతాయి

భజన భక్తులను భగవంతునితో బంధిస్తుంది
కాలం కాస్త కరుణతో కనికరించి నిల్చిపోతుంది
సమస్త లోకా సుఖినో భవంతు అక్కడే వింటాము
సాయి నామస్మరణతో సమాధి దర్శనం చేస్తాము

సమాధి ముందు సమాధానం తెచ్చుకుంటాము
నన్ను, నీ సాధనంగా చెయ్యని వేడుకుంటాము
భౌతికంగా కనిపించని స్వామికై వెతుక్కుంటాము
తదాత్మ్యముతో సాయిని యదలో నిల్పుకుంటాము

సత్యసాయి ఆరాధన నిత్య సేవకు ఆలంబనం
సత్యసాయి ఆదరణ పొందినోళ్ళ జన్మ సుకృతం
సత్యసాయి ఆచరణ మనకు జీవితారోహణం
సత్యసాయి ఆదర్శం అందరికీ ఇక శిరోధార్యం



# At the Samadhi, answers appear!

The journey to Prasanthi, a vow we take,
A pilgrimage where pure hearts awake.
As volunteers serve with love so grand,
Darkness turns to light where they stand.

In silent stillness, deep thoughts grow,
Time transcends, noble seeds we sow.
Discipline blooms as hearts align,
And Vedic chants bring peace divine.

Bhajans bind us in love's embrace,
Devotion fills this sacred space.
Time pauses, graced with compassion rare,
As we chant for all in Sai's care.

At the Samadhi, answers appear,
In Swami's light, our purpose clear.
We seek the unseen, our spirits rise,
With Sai's love, our hearts abide.

Sathya Sai's worship, our path so true,
In endless service, grace renews.
Blessed are those in his loving sway,
His ideals guide us every day.



# గీతలు... రాతలు... మాటలు... చేతలు!

స్వామివారి 98వ పుట్టు పండుగను ఇంటి పండుగలా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలలో చేసుకునే కోట్లాది సాయి కుటుంబ సభ్యులకు శిరము వంచి అభివాదం చేస్తున్నాను. స్వామి వారు మన అందరి తలరాతలు మార్చి వ్రాసి... వారి కార్యములో మనలను సుశిక్షితమైన సైనికులుగా చేయాలని ప్రార్థిద్దాం.

## గీతలు...

సుమారు 4 దశాబ్దాలక్రితం 1982 సంవత్సరంలో మొదటిసారి ప్రశాంతి నిలయంలోనికి నన్ను స్వామి వారు రప్పించిన వేళ. శ్రీ సత్యసాయి బాలవికాస్ అంతర్జాతీయ సమ్మేళనం జరుగుతోంది. దేశ విదేశాల నుండి విచ్చేసిన సుమారు 10 వేల మంది బాలవికాస్ విద్యార్థులలో నేను ఒకడిని. బాబా కంటే కూడా బాల వికాస్ మీద ఇష్టంతో ప్రశాంతి నిలయం చేరాను.

అన్నట్టు చెప్పలేదు కదూ... మా వూరు తాడిపత్రి నుండి పుట్టపర్తికి సుమారు 6 గంటలు ప్రయాణం. అక్కడేదో అష్టదిగ్బంధనం చేస్తారట, సాయిబాబా అందరినీ మార్చేస్తారు అట, అని చెప్పేవారు ఊళ్ళల్లో. సో, నేను సాయిబాబాను నమ్మరాదు. ఈ విషయం పుట్టపర్తికి వెళ్ళినా గుర్తుండేలా... చేతిలో బాల్‌పెన్‌తో దొంగబాబా... దొంగబాబా అని వ్రాసుకున్నాను... బయట మాత్రం చక్కగా భజనలు చేస్తున్నాను, బస్సులో మిగతా పిల్లందరితో చేరి.

మధ్యాహ్నం చేరుకున్నాం ప్రశాంతి నిలయంకు. అడుగు లోపలికి పెడుతూనే అదో రకమైన ఆహ్లాదం హృదయంలో... పొంగిపొరలే ఉత్సాహం మనసులో. అదేదో మా అమ్మమ్మ ఇంటికి వచ్చినట్లు భావన. లోపలికి వస్తూనే మొట్టమొదట చూసింది ప్రశాంతి నిలయం. చుట్టూతా ఇసుక పరచిన మైదానం మధ్యలో చాలా సుందరమైన నిర్మాణం. కన్నులను కట్టిపడేసిందంటే సందేహం లేదు.

నాలాగే వేల మంది పిల్లలు అందరూ... ఇసుక తిన్నెల మీద కూర్చుంటున్నారు... నేనూ ఆ గుంపులో కూర్చున్నా... చాలా గమ్మత్తైన నిశ్శబ్దం. ప్రశాంతమైన వాతావరణం. నేను మధ్యలో వున్న ఖాళీ స్థలం దగ్గరలో కూర్చుంటే... నా ముందంతా నల్లటి తివాచీ కనిపించింది... అదేనండి పిల్లకాయల తలకాయల మీద జుట్టు నల్లగా వుండి అలా అనిపించింది. ఆ మధ్యలో నుండి సాయి బాబా కాషాయ గౌను వేసుకుని నడుస్తూ వస్తున్నారు. కాదు కాదు గాలిలో తేలియాడుతూ చాలా వయ్యారంగా కదలివస్తున్నారు అని చెప్తే బాగుంటుంది. పిల్లలందరూ ఆనంద ముఖరావిందాలతో, ముకుళిత హస్తాలతో వారి దర్శనం చేసుకుంటున్నారు. అదేదో నాదస్వరం ఊదుతున్న వాడి ముందు నాట్యం చేసే మిన్నాగుల్లా కదులుతున్నారు పిల్లలు. భయం మొదలు అయింది. నా చేతిలో ఈ పిచ్చి గీతలు వ్రాసుకున్నానే... ఈయన దగ్గరికి వస్తున్నారు కదా... ఇంత మంది మొక్కుతుంటే నేనేమో ఈయనను తిట్టుకుంటూ ఉన్నానే... అయ్య బాబోయ్ ఆయనకు తెలిసిపోయి ఉన్న పాళంగా నన్ను పైకి లేపితే నా పరిస్థితి ఏమిటి అని తలచుకుని వణికిపోయి... అపరాధ భావనతో తల దించుకుని కూర్చుండిపోయాను. బాబా రానే వచ్చేసారు... తల కాస్తా పైకెత్తి చూసే సరికి నా ముందు నుండి కదలి వెళుతూ, నన్ను చూసి నా కళ్ళల్లో కన్నులు కలిపినట్లు అయింది, గుండె జారి గల్లంతయిపోయింది. తీరా చూస్తే... చేతిలో గీతలు చెరిగి పోయాయి... కన్నుల్లో నీళ్ళు కారి పోయాయి... చేతులు రెండు భక్తితో ఒక్కటిగా చేరిపోయాయి... వెరసి ఇంత మందికి ప్రేమను పంచే ఈయన కాని వాడు ఎలా అవుతాడు...



అయినవాడే సుమా! అన్నభావన నాలో వారి మీద అనురాగం పొంగేలా చేసింది.

**ప్రథమ దర్శనం నాకు ప్రశాంతి నిలయమే నాడు**
**ద్వితీయ దర్శనం గాలిలో గీతలు గీసే స్వామిది**
**గీతలు గీసి తలరాతలు వ్రాస్తారంటే నమ్మలేదు**
**నా రాతలు మార్చి, మంచినెంతో చేయించారు**

మొదటి రోజు రాత్రి అయ్యేదాకా అలా చూస్తూనే వున్నా ఆ మందిరాన్ని తదేకంగా... చాలా ఆతురత కలుగుతోంది... అక్కడే షాపింగ్ కాంప్లెక్స్ కనిపిస్తే ఒక డ్రాయింగ్ పుస్తకం, పెన్సిల్స్ కొని ఇక మందిరం ముందు కూర్చుండి పోయాను... అర్థరాత్రి దాకా అలా ప్రశాంతి నిలయంను అణువణువు చూస్తూ పుస్తకంలో గీసాను... ఆ చిన్నబల్బుల తోరణాల వెలుగులు, దఘ్ధాఘయమాన కాంతులతో మెరిసిపోతున్న ఆ మందిరం నన్ను నిజంగా మైమరిపించేసింది. అలా గీతలతో మందిరాన్ని చిత్తరువులో మరియు చిత్తములో గీసి బంధించాను. ఆ మందిరంలో శాశ్వతంగా స్వామిని ప్రతిష్టించాను.

ఆ తరవాత నేను అక్కడ ఉన్న వారం రోజులు కూడా చాలా విశేషాలు జరిగిపోయాయి. స్వామిని ఏదో గారడీ వాడనుకున్న నాలో తమ మొదటి దర్శనంతో నిజంగా గారడీ చేసినట్లే నాతో దాసోహం అనిపించారు అప్పుడు నా వయసు సుమారు 12 ఏళ్లు అనుకుంటాను.



చాలా కాలం క్రితం హైదరాబాద్ సాయి యువకులు అందరం నిలయంలో స్వామి వారు పాద నమస్కారం ఇస్తామని చెప్తే, వేణుగోపాల స్వామి సన్నిధిలో కూర్చుని వున్నాము. స్వామి ఇంటర్వ్యూ రూంలోకి వెళ్లారు. ఇక మేము అందరం అలా ముచ్చటలు పెట్టుకున్నాం. నేను మరొక సోదరుడితో మాట్లాడుకుంటూ... వాడి అరచేతిలో బాల్‌పెన్నుతో కోతి గీతలు

గీసాను. కొంతసేపటికి స్వామి వచ్చేసారు. వీడేమో చేతులు జాపి ప్రసాదం అడిగాడు. ఆ చేతుల్లో వేసిన గీతలు చూసి... స్వామి అన్నారు... ఛీ, దున్నపోతా... ఏమిటి ఆ చేతులు.. ఎప్పుడైనా సరే పిల్లలు hands, heads and hearts clean గా ఉంచుకోవాలి. అప్పుడే మంచి పిల్లలు అవుతారు. వాడికంటే నాకు బాగా అర్థం అయ్యాయి ఈ మాటలు... కాదు మంత్రాలు.

## రాతలు...

ఇలా గీతల నుండి రాతలకు చేరింది నా ప్రయాణం. స్వామికి ఎన్నో వందల ఉత్తరాలు ఈ చేతులతో వ్రాయించుకున్నారు. ఎప్పుడు నా గురించి నేను వ్రాసిన దాఖలాలు లేవు. వ్రాసిన ప్రతి ఉత్తరానికి స్వామి వారి నుండి ప్రత్యక్షంగానో... పరోక్షంగానో... అపరోక్షంగానో... స్పందన కనిపించేది. ప్రశాంతి నిలయం చేరాలన్నా... సేవలకు వెళ్ళాలి అన్నా... సేవలు ముగించి ఇంటికి వెళ్ళాలి అన్నా... హైదరాబాద్ సాయి యువత వైపు నుండి తప్పక చేయాల్సిన కార్యం ఈ ఉత్తరం వ్రాయడమే సుమా! అది ఎంతో విధిగా నాతో చేయించేవారు స్వామి. శ్రీ సత్యసాయి సంస్థల వాళ్ళు అందరూ స్వామికి చేసుకునే విన్నపాలు, ప్రార్థనలు కూడా స్వామి వారికి వ్రాసుకునే దివ్యావకాశం వారే ఇచ్చారు.

ఒకసారి మేమంతా విజయ నగరం జిల్లాలోని మారుమూల గ్రామమైన పారాది అనే కుగ్రమానికి గ్రామ సేవల నిమిత్తమై వెళ్లిన సందర్భం. తుఫాను పట్టుకుంది. వర్షం మొదలయ్యి... చూస్తుంటేనే పెద్దదయి పోయింది. సేవకులు భక్తులు అలాగే కదలకుండా కూర్చున్నారు. మేము సమావేశం జరుపుకుంటూ ఉంటే... నేను వేదిక మీద మాట్లాడుతుంటే అనుకుంటా... . వేసిన షామియానా కూలిపోయింది. స్వామి మీద భక్తితో భజనలు చేస్తూ మళ్ళీ షామియానా నిలబెట్టారు. ఆ రెండు రోజుల సేవా కార్యక్రమాన్ని స్వామికి సుమారు 10 పేజీల ఉత్తరం వ్రాసి ఫ్యాక్స్ పంపించాము.

అప్పుడు స్వామి బృందావనంలో ఉన్నారు. ఆ సాయింత్రం స్వామి స్వయంగా ఆ ఫ్యాక్స్ ద్వారా వచ్చిన పేజీలను చేతిలో పట్టుకుని త్రయీ బృందావనంలో విద్యార్థుల దగ్గరికి తీసుకుని వచ్చి ఒక విద్యార్థితో చదివించారట. హైదరాబాద్ పిల్లలు చేస్తున్న సేవల గురుంచి చెప్తూ... వాళ్ళ భక్తి ప్రపత్తుల

గురించి కూడా తలచారట. ఈ విషయం తెలుసుకున్న అందరి హృదయాలు ఉత్సాహంతో ఉప్పొంగిపోయాయి. ఇలా ఎన్నో సందర్భాలలో స్వామి కోసం వ్రాసిన వ్రాతలు మా తల రాతలను మార్చే అనుగ్రహాన్ని అందజేసాయి.

ఇక స్వామి 68వ పుట్టు పండుగ (1993) సమయంలో నేను బెంగళూరులో ఉన్నాను. CS పరీక్షలకు చదువుకునే సందర్భం. సేవలకు వెళ్లలేని పరిస్థితి. స్వామికి ఏమి చేసుకుంటే నాకు తృప్తి కలుగుతుంది అని మదనపడే వాడిని. ఒక రోజు బ్రహ్మ ముహూర్తంలో మెలుకవ వచ్చినది. స్వామి మీద పొంగిపొరలే భక్తి విశ్వాసాలు నా గుండెలో పెల్లుబుకుతుంటే ఆశువుగా ఒక పద్యం వచ్చేసింది. చాలా సంతోషం అయింది. ఇక అలా రోజుకు ఒకటి చెప్పున, స్వామి కోసం 68 పద్యాలు వ్రాద్దాం అనుకున్నా... లెక్క వేస్తే ఆ రోజు నుండి సరిగ్గా నవంబర్ 23కి 68 రోజుల సమయం వుందని తెలిసి ఆశ్చర్యపోయాను. అలా 68 పద్యాలు వ్రాసేసాను. తరవాత ఇంకో రెండు వ్రాసి... అన్నికలిపి పుస్తకంలా వ్రాసి పెట్టుకున్నాను. చాలా ప్రయత్నం చేసి 70వ పుట్టు పండుగ సందర్భంలో స్వామికి ఇచ్చే ప్రయత్నం చేస్తే... ఆ పుస్తకం నా ఒడిలో జారవిడచి, "నాకెందుకు బంగారు ఇవన్నీ హృదయంలో పెట్టుకో" అని కదిలిపోయారు. కానీ స్వామి హృదయంలో పెట్టుకున్న హైదరాబాద్ సాయి యువతకు నన్ను దగ్గర చేసినారు. అంతేకాదు సత్యసాయి సంస్థల దివ్యకార్యములో నాకు చిటికెడు అవకాశం ఇచ్చారు.

అలా వ్రాసిన పద్యాలలో మొదటిది ఇది:

**బ్రహ్మాండమున నిండి యున్న బ్రహ్మవు నీవు ।**
**విశ్వంబులో వ్యాప్తియై ఉన్న విష్ణువు నీవు ॥**
**మహిలోన వెలసి యున్న మహేశుడు నీవు ।**
**అందుకో వందనములు శ్రీ సత్యసాయి ॥**

68వ పద్యము ఇది:

**అఖండ సచ్చిదానంద పరబ్రహ్మవు నీవు ।**
**అనంత విజ్ఞాన సాహితీ సరస్వతీ నీవు ॥**
**68 పద్యపుష్పములతో పూజింతు నిన్ను ।**
**అందుకో వందనములు శ్రీ సత్యసాయి ॥**

## గీతాలు...

ఇక ఆ తరవాత కాలంలో ఎన్నో గీతాలు వ్రాయించారు... సాయి మాత బిడ్డలం అందరం, ఓ ఆంధ్ర యువకుడా లేవోయి, సత్యసాయిని చూడ పదవోయి, దేవుడొస్తున్నాడు రామం భజే సాయి దేవుడోస్తున్నాడు రామం భజే, సహస్ర రూపా సాయిషా, వేదవేదాంత గుణశీలా, రామా అనరాదా మరొకసారి రామా అనరాదా, ఇలా ఎన్నో పాటలకు / భజనలకు స్వామివారు నేపథ్యంగా నిలచి మా అందరితో పాడించుకున్నారు. ఎన్నో అనుభవాలు... అనుభూతులు... అద్భుతాలు ప్రసాదించారు.

1995 సంవత్సరంలో... స్వామి వారు అనంతపురం జిల్లా దాహార్తి తీర్చేందుకు కంకణం కట్టుకున్నారు. పిల్లలందరూ ఈ వాటర్ ప్రాజెక్ట్ లో భాగం కావాలని ఆశించారు. మమ్మల్ని పిలచి యావదాంధ్ర యువకులను ఉత్తేజితులను చేయాలని ఆదేశించారు. ఆ నేపథ్యంలో వారు నాతో వ్రాయించిందే "సాయి మాత బిడ్డలం".

కొన్నేళ్ల తరవాత, ఒకానొక ఏకాంత సౌధ సంభాషణ సమయంలో స్వామివారి ముందు ఈ పాట పాడే అవకాశం వచ్చింది అందరికీ. స్వామి ఆ పాట వింటూ తనను తాను మరచి... అలా కళ్ళల్లో అమృత బిందువులు కురిపిస్తూ... "బంగారు! ఈ పాటలో నా జీవితం, నా సందేశం అంతా వుంది. చాలా సంతోషం. ఈ పాట మీరు ఎక్కడికి వెళ్ళినా పాడండి. ఈ పాట దేశాన్ని ఐక్యం చేస్తుంది" అన్నారు. ఆ తరవాత బయటకు తీసుకుని వచ్చి మమ్మల్ని వేదిక మీద కూర్చొబెట్టి తాను కూడా మాతో నిల్చుని మరొక్కసారి పాడించారు. విద్యార్థులను పిలచి ఇలాంటి పాటలు నేర్చుకుని పాడమని చెప్పిన సంఘటనలు ఇంకా అలా గుర్తున్నాయి...

**గీతలతో మొదలైన నా జీవితమును...**
**గీతాలుగా మార్చి ప్రకటింప చేసారు...**
**రాతలు మార్చే సేవలో చొప్పించారు...**
**మాటలు ఎన్నో నాకు నేర్పించారు...**
**వ్రాతలు నాతో ఎన్నో వ్రాయించారు...**
**చేతలు మిన్నగా నాతో చేయించారు...**

## మాటలు...



ఇక గుండె లోతుల్లో గంగా ప్రవాహంలా వచ్చే భావనలకు వారే మాటల రూపం ఇచ్చారు. వేల సమావేశాల్లో మాట్లాడే అవకాశం ప్రసాదించారు. సాయి సందేశ వ్యాప్తిలో నన్ను పూర్తిగా వాడుకున్నారు. వారి ప్రత్యక్ష సన్నిధిలో సైతము మాట్లాడే అవకాశం ఇచ్చారు.

## చేతలు...

నిజానికి చాలా సరదాగా... తమాషాగా... చమత్కారంగా మొదలైన ప్రయాణంలో వెను తిరిగి చూసుకుంటే... గీతలు... గీతాలు... రాతల... మాటల ద్వారా నన్ను అక్కువ చేర్చుకుని ఎన్నో అద్భుత చేతలు చేయించుకున్నారు. శ్రీ సత్యసాయి మహావతార దర్శన్, శ్రీ సత్యసాయి సంస్థల రాష్ట్ర పర్యటన, శ్రీసత్యసాయి యువ చైతన్యము, గ్రామ సేవయే సాయి సేవ, శ్రీ సత్యసాయి సహస్ర గ్రామ సేవా యజ్ఞం, శ్రీ సత్యసాయి గురుకుల సేవా యజ్ఞము, శ్రీ సత్యసాయి గ్రామ సేవా ట్రస్ట్, శ్రీ సత్యసాయి గ్రామీణాభివృద్ధి పథకం, అభయ ఫౌండేషన్, భారతదర్శన్... ఇలా ఎన్నో మహత్కార్యములలో నన్ను పావుగా చేసి సంస్కరించి నడిపించారు. అన్నిటికన్నా ప్రధానం ఆచరణ సేవ అని తెలిపినారు.

సేవ ఒక్కటే శ్రేయో మార్గము అని నమ్ముతూ స్వామి చరణాలకు సదా నేను మొక్కుతూ... కర్మయోగముతో నన్ను నేను చెక్కుతూ... సాయిలో లీనయమయ్యే సోపానం ఎక్కుతా.

ఏదీ చేసినా... ఏమి చేసినా వారి కోసమే... వారి ప్రేమ కోసమై చేసేట్టు అనుగ్రహించారు. ఇక ఈ జీవితము సాంతము... స్వామి కోసమై సమర్పితము గావించుకునే మార్గములో పయనిస్తున్నాను. నేనైనా మీరైనా మరెవరైనా పయనించాల్సిన మార్గం ఒక్క సేవా మార్గమే!



# Experience the Divine Connection

I'm thrilled to share 16 soul-stirring bhajans, deeply connected to Sri Sathya Sai Baba. Most of these heartfelt compositions are written or sung by me as inspired by HIM.

These bhajans have motivated thousands to embrace selfless service and drawn towards Sri Sathya Sai Grama Seva Movement are now uploaded in my YouTube Channel Balachandra Sunku. I tried to add beautiful experiences linked with these songs and Swamy.

Watch, Like, Subscribe, Share & Comment these uplifting videos with fellow Sai Youth worldwide!

https://youtube.com/@balachandrasunku3815?si=jjG2hm4qJaiIJVdY

Let's spread love, unity, and service through music.

**Join the movement!**

1. Watch: Absorb the divine energy.
2. Like: Show your love and appreciation.
3. Subscribe: Stay updated on new inspirations.
4. Share: Spread the message of service and love.
5. Comment: Engage in talking / discussing / recapitulating the incidents and experiences.

Together, let's create a wave of positivity and devotion!

# Sri Gurubhyo Namaha - Guru Vandana

## 1970 - PRESENT: My Journey of Gratitude

Mother, my first Guru, showered me with unconditional love. Father, my second Guru, instilled vision in my life. Sister, another Guru, loved me selflessly. Brother, yet another Guru, taught me responsibility.

## 1975-1980: Formative Years

I grew up listening to esteemed teachers: Markandeya, Ravindra, and Padmanabha. Ramanjulamma cared for me like a mother, teaching valuable life lessons. Alluri Sitaramaraju's film transformed my life from mere entertainment to a movement, creating history.

## 1981-1990: Shaping Values

Nagajyothi, Nagabhushanarao, Anilkumar, and Dr Nalabala Anjanaiah - these four preachers instilled values and samskara in me. Sujatha and Sudha mentored me, guiding my life's path. Anantapuram Ganapathi festivals refined my traits, nurturing leadership qualities.

## 1991-2000: Professional Growth

CS M Adinarayana shared professional expertise, while CS Paturi Srinivasarao's lessons enhanced my skills. CS Devaki Vasudevarao's excellence inspired me. Hyd Sai Youth and Uday Bhaskar instilled leadership and movement spirit.


గురు వందనం



## 2001-2010: Empowerment

ICSI membership elevated my social status. Bhavana, Surana, Sivashakthi, ICOMM, and NCC helped me become a competent professional, earning name, fame, power, and wealth.

## 2011-2018: Life's Lessons

Society became my Guru, teaching valuable lessons. abhaya showed me life's purpose. Meda Narasimhulu's guidance enhanced my intelligence. I'm blessed by Chinajeeyar Swamy.

## 2018 - Present: Gratitude

Is it not the divine blessings of Jagadguru Bhagawan Sri Sathya Sai Baba that brought many Gurus into my life?

They sheltered me like trees.
On this Guru Poornima, I pledge
To serve society and humanity
To walk the path shown by my Gurus
To practice their philosophy for the future of others
Balachandra, humbled at the feet of all these Gurus.




## If Intentions are Pure...

Gold will shower like rain...this is what Sri Sathya Sai Baba told us in the year 1995 during the AP Youth Conference held at Prasanthi Nilayam on Sivarathri.

Since then it has become Taraka Mantra for me in life.

I never faced an issue in life for any good work.

We at www.abhayafoundation.org took this message in the heart... Believed that

If intentions are pure...Then GODs will start working for the result!!!



# I Surrender Myself at Thy Feet

Exactly 54 years back...
This Day in the year 1970
GOD was kind enough to
Send me here on the earth

I bow before parents of this body
Smt Rajeswari & Sri SS Rangaiah
who became the cause & reason
for the Body, Brain and Soul

I surrender myself at thy feet of Baba
I submit my self to this holy land India
I resolve to live life in full with love
I move ahead to live after death

abhaya Home be my home henceforth
abhaya services touch every needy
abhaya be brand for selfless work
abhaya need your abhayam always.

Thanking each one who
spared time to
Wish Me...
Bless Me...
Greet Me...
Love Me...
Lead Me...
Guide Me...
Guard Me...
Support Me...
Correct Me...
Till NOW!

Prayers to each one to stand by
abhaya going forward...Even
if I am not there in future.

With Gratitude
Balachandra
54th Birthday (06.04.2024)

# సాయి సైనికులు



# ధన్య జీవి లక్ష్మీదేవి

(1919-2008)

## స్వామి ఎన్నుకున్నారు:

భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్య సాయి బాబా గారు తమ అవతార ఉద్యమంలో పాలు పంచుకొనేందుకై కొందరు ధన్యజీవులను ఎంచుకుని తద్వారా తమ దివ్య కార్యాన్ని జగద్విదితము చేశారు. స్వామి చేత ఎంచుకున్న వారెవరైనా పరిపూర్ణ జీవితాన్ని స్వామి కార్యం కోసమై వెచ్చించారు.

స్వామి వారిని, అతి యుక్త వయసులో (20) దర్శించి, ఆపై వారిపై అచంచల విశ్వాసంతో కార్యకర్తగా మారి, శ్రీ సత్య సాయి సేవా సంస్థలలో చేరి, అనంతపురం జిల్లా యశస్సును పెంచి, జన్మ ధన్యము కావించుకొన్న వారిలో కుమారి లక్ష్మీ దేవమ్మ గారు ఒక్కరు. స్వామివారు చెప్పినది తూ.చ., తప్పక పాటించి స్వామి వారి చేత "అత్త" అని పిలిపిచుకొన్న ధన్య జీవి. Simple Living & High Thinking అనే దానికి మేడం సరియైన ఉదాహరణ. స్వామికి అతి చేరువగా అనేక సంవత్సరాలు గడిపిన మహనీయురాలు.

## కుమారి ఎన్. లక్ష్మీదేవమ్మ MA., DEO Retd:

లక్ష్మీదేవమ్మ శ్రీ నంద్యాల వెంకటస్వామి నాయుడు & శ్రీమతి జానకమ్మ దంపతులకున్న 7 మంది సంతానంలో ఒక్కరు. సుమారు 90 వసంతాలు జీవించారు (జననం 06.08.1919 - మరణము 22.05.2008) స్వామి సిద్ధాంత వ్యాప్తికై, అవివివాహితురాలిగానే జీవితమంతా సాయి సంస్థల విద్యా / ఆధ్యాత్మిక / సేవ విభాగములలో ఎనలేని కృషి చేసి జీవితలక్ష్యం సాధించారు. విద్యాధికులైన మేడం, టీచర్‌గా, జిల్లా విద్యాధికారిగా, అడ్మిన్‌గా సేవలందించి రిటైర్ కావడం జరిగినది. స్వామి వారు మేడంకు స్వయముగా యం.ఏ. చేయమని సలహా ఇవ్వడం జరిగినది. చదువులో, ఉద్యోగ, బదిలీ విషయములలో స్వామి వారు ఆమె కోరిక ప్రకారము క్షణక్షణము వెంట ఉండి ఆశీర్వదించారు.

## ప్రథమ దర్శనమే - జీవిని ధన్య జీవిగా మార్చింది:

1941 సం॥ పెనుకొండ లో స్వామి వారిని మొట్ట మొదటిసారిదర్శనం చేసుకొన్నారు. స్వామి మేడం దగ్గరకు వచ్చి అరటి పండు ప్రసాదం ఇచ్చారు, స్వామిని చూడగానే వారికి తెలియని ఆనందం కలిగినది అని చెప్పేవారు.

1952 సం॥ శివరాత్రికి స్వామి వారి దర్శనార్థం మొట్ట మొదటి సారి పుట్టపర్తికి వెళ్లారు. భజనలో స్వామి వారు షిరిడి బాబా విగ్రహానికి అక్షయ విభూతి అభిషేకం చేయడము చూడడం జరిగినది. అభిషేకం చూచిన కన్నులే కన్నులు అని చెప్పారు. మరుసటి రోజు స్వామి కోరికల గదిలోకి పిలిచారట పాద నమస్కారం ఇచ్చారట. మీ అమ్మకి ఉబ్బసం, మీ చెల్లికి కడుపు నొప్పి, మీ అన్నకు గ్యాస్ట్రిక్ ట్రబుల్, నీకు ఏ చింతా లేదు అని అడగకనే ఇంటి పరిస్థితులను విడమరిచి చెప్పి సిల్వర్ లాకెట్‌ను సృష్టించి ఇచ్చారట. అప్పటి నుంచి ప్రతి పండుగకు, ప్రత్యేక దినములకు, పుట్టిన రోజులకు మేడం గారు అనేక మార్లు పుట్టపర్తికి వెళ్లారు. స్వామి వారు మేడంకి ఉత్తరాలు వ్రాసేవారు. పుట్టినరోజుకు, దసరా పండగకు రమ్మని ఆహ్వాన పత్రికలు పంపేవారు.స్వామి దయతో ఇంటర్వ్యూ ఇచ్చేవారు. మేడం పాదపూజలు చేసుకునేవారు.

విద్యాధికురాలు అవడం వలన... మహిళ అయినందున మొదటి నుండి శోధించడం, భేదించడం మరియు బోధించడం పట్ల ఆసక్తి కలిగి వుండేది.

అదే వారిని బాల వికాస్ ఉద్యమానికి దగ్గర చేసింది.

మేడం గారు మాతో మాట్లాడినప్పుడల్లా తనకు వచ్చిన కల గురించి చెప్పే వారు: "శ్రీ వెంకటరమణ స్వామి, మా ఇంటి దేవుడు. నేను ప్రతి శనివారం గుడికి వెళుతూ ఉండేదాన్ని. ఒకసారి తెల్లవారుజామున నాకొక చిత్రమైన కల వచ్చింది. కలలో బాల కృష్ణుడు కనిపించాడు. నా చెయ్యి పట్టుకొని శ్రీ వెంకటరమణ స్వామి, కొమ్ము చెంబులోని తీర్థమును నా నోటిలో వేసినారు. నిజ జీవితములో స్వామి వారు నాకు అనేక మార్లు తీర్థమును సృష్టించి ఇచ్చినారు. ఆ విధముగా తన కల నిజం అయింది" అని చెప్పినారు. స్వామి వొసగిన అమృత ఫలము వల్లనేమో ఆవిడ అమృత మూర్తి గా మారి పోయారు. జిల్లాలోని ప్రతి ఒక్క బాల వికాస్ గురువుకు వారు మాతృ సామానులు అయ్యారు.

## శ్రీ సత్యసాయి సేవా సమితి – అనంతపురం:

1966లో అనంతపురంలో శ్రీ సత్య సాయి సమితి స్థాపించమని బాబావారు ఆశీర్వదించారు. వెంటనే మేడం గారు స్పందించి, అనంతపురమునకు వచ్చి, కొంత మంది సభ్యులను కలిసి, వారి సహకారంతో పర్తికి వెళ్లి స్వామి వారి ఆశీసులతో సమితిని ఏర్పాటు చేశారు. అలా సాయి సంస్థకు ఆయువు పట్టుగా నిలిచారు. వారి ఆయువు సాయిలో కలిసే దాకా అహర్నిశలు సాయి సంస్థల పురోభివృద్ధికై కృషి చేసారు.

## శ్రీ సత్యసాయి మహిళా కళాశాల, అనంతపురం:

మేడం గారు తను పనిచేసే పాఠశాలల వార్షికోత్సవమునకు స్వామి వారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగినది. స్వామి వారు ఆ వార్షికోత్సవమునకు హాజరు అయినారు. అప్పుడు మేడం గారు స్వామి వారిని బాలికలకు విడిగా ఒక కళాశాలను కట్టించమని వేడుకొనగా, దానికి స్వామి వారు అనుమతి కావాలి కదా అన్నారు. అప్పుడు అక్కడే ఉన్న జె.డి. జ్వలనయ్య గారు మున్సిపల్ చైర్మన్ గారి అనుమతి తెస్తాము అని చెప్పగా, స్వామి వారి కృపతో వెంటనే అనుమతులు రావడం జరిగినవి. శ్రీ సత్య సాయి దివ్యావతార కార్యంలో అలా ప్రారంభమైన శ్రీ సత్య సాయి మహిళా కళాశాల కు మేడం గారు బీజం వేశారు.

దేశంలోనే మొట్టమొదటి మహిళా కళాశాలను అలనాటి ఉపరాష్ట్రపతి శ్రీ V.V. గిరి గారు ప్రారంభించారు (08-07-1971) ఆనాటి మేడం కృషి వలన ఈనాడు వేల మంది విద్యార్థినులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి మంచి వ్యక్తులుగా తయారువుతున్నారు.

## శ్రీ సత్యసాయి బాలవికాస్ పాఠశాల, అనంతపురం:

1971లో అనంతపురంలోని అరవిందనగర్ నందు శ్రీ సత్య సాయి కల్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్వామి రావడం జరిగినది. వచ్చిన ప్రతిసారి, స్వామివారు లక్ష్మీ దేవమ్మ ఇంటికి వెళ్లేవారు. అలా ఒకసారి వారు స్వామికి విన్నవించుకున్నారు: స్వామీ! కల్యాణ మండపం ప్రక్కన గదులు కట్టడం జరిగినది వాటిలో పాఠశాల నడుపుకుంటాము అని.

1978లో స్వామివారి స్వీయ పర్యవేక్షణలో ప్రశాంతి నిలయంలో జరిగిన మానవాభ్యుదయ శిక్షణలో పాల్గొనే అవకాశం స్వామి వారు మేడంకి ఇచ్చారు. దేశ వ్యాప్తంగా స్వామి వారే చేత శిక్షణ పొందిన అతి కొద్ది మంది సాయి సైనికులలో వారు నిలిచారు

1979వ సంవత్సరంలో శ్రీ సత్యసాయి కళ్యాణ మండపం గదులలో "శ్రీ సత్య సాయి బాల వికాస్" పేరుతో ఉచిత పాఠశాలను స్వామి వారే ప్రాంభించారు. ఆ కార్యక్రమం మేడం గారి జీవితంలో మరువలేనిది. మేడం గారే పాఠశాలను స్వయముగా చూసుకునేవారు. ఆ కాలములో బాలవికాస్ పిల్లలను ఈశ్వరమ్మ గారి వర్ధంతికి పుట్టపర్తి తీసుకొనివెళ్లి ర్యాలీ నిర్వహించి, పూర్ణచంద్రలో సాంస్కృతిక కార్యక్రములను స్వామి వారి సమక్షంలో ప్రదర్శించిన ధన్య జీవి మేడం గారు.

## శ్రీ సత్యసాయి బాలవికాస్ ఉద్యమ కారిణి:

శ్రీ సత్యసాయి బాలవికాస్ ఉద్యమాన్ని కేవలం ఆదివారం అటవిడుపులా గాక... చిన్నారులకు ఉచిత పాఠశాలను ఏర్పరిచి... ప్రతి రోజు వారికి శ్రీ సత్యసాయి విద్యా విధానంలో తీర్చి దిద్దిన ఘనత వారిదే. బాలవికాస్‌ను ప్రాణ సమంగా ప్రేమించారు.

అనంతపురం జిల్లాలో బాలవికాస్ ఉద్యమానికి ఊపిరులూదారు వారు.

తమ స్వంత ఖర్చులతో జిల్లా అంతటా పర్యటించే వారు. మహిళలే సాధికారత సాధించ గలరన్న విశ్వాసముతో పనులు చేసేవారు. మొత్తము జిల్లాలో ఎంతో మంది పురుషులు నాయకులుగా ఉన్నా, అంతమందిలో తాను మహిళ అయినా ఒక నాయకురాలిగా నిలచిందంటే, వారి ఆత్మ విశ్వాసము ఎంతటిదో మనము గమనించ వచ్చు. శ్రీ సత్య సాయి బాల వికాస్ అభివృద్ధికి వారి నాయకత్వం ఎంతగానో దోహద పడింది.

జిల్లా స్థాయిలో ఎలాంటి సమావేశాలు జరిగినా వారు మాట్లాడని సమావేశములు ఉండేవి కావు. మానవతా విలువలు, విద్యా విధానము, చదువు సంస్కారం, విలువలతో కూడిన విద్య ఇలాంటి అంశాల మీద చక్కగా తరగతులు తీసుకునే వారు. ప్రచారము కంటే ముందుగా ఆచరించారు కాబట్టే వారి తరగతులు అందరిని ఆకట్టుకునేవి.

వారి సమయ పాలన, సరళ స్వభావము, ముక్కు సూటి తనము, అచంచల భక్తి విశ్వాసములు, చాతుర్యము, ఉపన్యాస కళ, నాయకత్వ ధోరణి, కార్య నిర్వహణ ఇలా ఏ లక్షణము తీసుకున్నా వారి జీవన విధానమునుండి నేర్చుకునే అంశములే. అంతెందుకు వారి చేత శిక్షణ పొందిన ఎన్నో వందల మంది నేటికీ శ్రీ సత్యసాయి బాల వికాస్ ఉద్యమములో జీవితాలను సార్థకం చేసుకుంటూనే వున్నారంటే అతిశయోక్తి కాదు. నేటి అనంతపురం జిల్లా బాల వికాస్ కు ప్రాతః స్మరణీయురాలు కుమారి లక్ష్మీదేవమ్మ.

## శ్రీ సత్యసాయి సేవా మందిరానికి బీజం:

స్వామి వారు మేడం గారి ఇంటికి వచ్చిన ఒక సందర్భములో శాశ్వత పాఠశాల భవన నిర్మాణం కోసమై, అరవింద్ నగర్‌లో 6 సెంట్ల స్థలమును మేడం స్వామి వారి పాదాల చెంత సమర్పించారు. తరువాత స్వామి వారి సూచన మేరకు శ్రీ సత్య సాయి మందిర నిర్మాణము జరిగినది ఆ స్థలంలో. ఇప్పుడు ఆ మందిరం లోనే అనేక సేవా కార్యక్రమాలు శ్రీ సత్య సాయి సేవా సంస్థ ద్వారా జరుగుతున్నాయి.

## శ్రీ సత్యసాయి విభూతి మంత్రం:

ఈనాడు భజన తరువత చెప్పుకొనే విభూతి మంత్రం, ఆ రోజులలో భజనలో పాటగా వుండేది. విభూతి ప్రసాదం, విభూతి మంత్రాన్ని (పరమం పవిత్రం) అందరూ కలసి పలుకుతూ స్వీకరించే విధనాన్ని ప్రథమముగా ప్రవేశ పెట్టిన ధన్యజీవి మేడం గారు.

## శ్రీ సత్యసాయి వాక్య విభూతి:

తరువాత స్వామి సందేశాన్ని వాక్య విభూతి అని భజన తరవాత చదివి ప్రప్రథముగా చెప్పే కార్యక్రమాన్ని ప్రప్రథముగా ప్రవేశ పెట్టినది కూడా మేడం గారే. ఈనాడు ఈ కార్యక్రమం దేశ విదేశాలలో పాటిస్తున్నారు.

## ధన్యజీవి - లక్ష్మీ దేవి

స్వామి వారు ఏమి చెప్పిన తు.చ తప్పకుండా పాటించి, నిరంతర సాయి నామస్మరణలో, శ్రీ సత్యసాయి విద్య విభాగ సేవల్లో జీవితమంతా ఆత్మ సమర్పణ భావంతో స్వామి చరణాలను పట్టి ఆ చరణయే ప్రధానముగా మనుగడ సాగించిన ధన్యజీవి. వీరి జీవితాన్ని సందేశముగా తీసుకునే ప్రతి బాల వికాస్ గురువు మరియు విద్యార్థి... తప్పక స్వామి మెచ్చే విధంగా జీవించి పది మందికి దిక్సూచిగా మారగలరు.

లక్ష్మీ దేవమ్మ గారిని గుర్తు చేసుకునే అవకాశం... వారి జీవిత పాఠాలను అందరితో పంచుకునే భాగ్యం కల్పించిన అందరికి వందనములు... సాయి చరణములకు మంగళములు.



# బాలవికాస్‌కు భూషణము

(1933–2015)

**ఆ** ఈశ్వరుడికి నాగ భూషణము
సాయీశ్వరుడికి వి. నాగభూషణము
బాలవికాసము భవ్యముగ నడిపినాడు
సాయికి తోడుగా, సేనను తరలించినాడు

భవ్య భారతమును సృష్టి చేయనెంచినాడు
స్వామి తోటే.. స్వామిలోనే జీవించినాడు
అనంత బాలవికాస్‌కు ఆద్యుడయ్యాడు
అనంత వాయువుల్లోనే లీనమయ్యాడు

సామాన్య బాలవికాస్ గురువులా సాయి సంస్థలో తన జీవితమును ప్రారంభించిన, శ్రీ వి నాగభూషణరావు గారి ప్రస్థానం... అనంతపురం జిల్లా సాయి సంస్థల అధ్యక్షుడిగా ఎదిగేదాకా సాగిన సాయి సైనికుడి చరితము... ఒక బాల వికాస్ గురువు కథ. ఇది వారి ద్వారా ప్రభావితం అయిన ఎందరో బాల వికాస్ విద్యార్థులు / గురువుల అనుభవ పాఠాల సమాహారం.

**కుటుంబ నేపథ్యం: లక్ష్మీ సుందరమ్మ (80), నాగ భూషణ రావు సతీమణి, హైద్రాబాద్:**

రైల్వే శాఖలో చిరు ఉద్యోగము మా వారిది, చిన్న కుటుంబము చింతల్లేని కుటుంబము మాది, మధ్య తరగతే... కానీ మనసున్న వాళ్లము... సాయి సంస్థలోకి స్వామి వారే స్వాగతం పలికారు మా వారిని. అనంతపురం జిల్లాలో అందరి తలలో నాలుకలా వున్నారు. అతి త్వరలోనే అందరి వాడయ్యాడు. శ్రీ సత్య సాయి బాల వికాస్ ఉద్యమ కారుడయ్యాడు. వారికి శ్రీమతిగా వున్నందుకు నా జన్మ సార్థకం అయింది. కారణం నేను కూడా బాలవికాస్ ఉద్యమములో చేరాను. శక్తి ఉన్నంతదాకా సేవ చేస్తున్నాను.

**బాలవికాస్ వారి శ్వాస: వి. ప్రసాద్ (62), రావు గారి ప్రథమ పుత్రుడు/ బాలవికాస్ విద్యార్థి, హైదరాబాద్:**

"నాన్న గారు 1933 సంవత్సరం, వైశాఖ శుద్ధ ఏకాదశి నాడు జన్మించారు. వైదిక కుటుంబంలో జన్మించడం వల్ల నిత్యానుష్టానం మరియు సంధ్యా వందనాలు చేసేవారు. దైవ భక్తి మెండుగా వుండేది. రైల్వే శాఖలో పార్సెల్ విభాగంలో క్లర్క్‌గా పని చేసే వారు. 1955లో లక్ష్మీ సుందరిని వివాహం చేసుకున్నారు. మేము నలుగురు సంతానం. చిన్నప్పుడే మాకు రామాయణ, భాగవత, మహాభారత పురాణ కథలు చెప్పేవారు. వారికి నేర్చుకునే ఆసక్తి బాగా వుండేది. ఆధ్యాత్మిక పథంలో జీవించేవారు.

1969లో అనుకుంటాను... ధర్మవరం ప్రభుత్వ పాఠశాల మైదానంలో శ్రీ సత్యసాయి బాబా వారి దివ్యోపన్యాసము వుందని మమ్మల్ని సైకిల్‌లో ఎక్కించుకుని తీసుకుని వెళ్లారు. అలా మొదటి సారి స్వామిని దర్శించుకున్నాము. స్వామి వారి అనర్గళ, అవిరాళ ఉపన్యాస గంగా ప్రవాహము, నాన్న గారిని చాలా ప్రభావితం చేసింది. అదే ఆదిగా... స్వామి వారి మీద ప్రేమ, భక్తి, అనురక్తి మాలో కలిగింది. నాన్న గారు ఇంట్లోనే భజనలు ప్రారంభించారు.

మాకు ఊహ తెలిసిన వయసు నుండి వారి శ్వాస విడిచే దాకా బాల వికాస్‌ను ప్రాణ సమముగా చూసారు. బాల వికాస్ తరగతులు మొదట ఇంట్లోనే ప్రారంభం చేశారు. మేమే మొదటి విద్యార్థులం. అమ్మ గారు కూడా నాన్నను

అనుసరించి ఎంతో ఆదర్శంగా బాల వికాస్ తరగతులలో పాల్గొన్నారు. బయట ఒకటి లోన ఒకటి అన్నట్లు కాదు... ఇంటినే ఒక బాల వికాస్ కేంద్రంగా చేసారు వారు. చెప్పిందే చేసే వారు. ఆ రోజుల్లోనే ఇంట్లో శ్లోకాలను, సూక్తులను, చిత్ర పటాలను తగిలించే వారు.

ధర్మవరం, తాడిపత్రి, అనంతపురం, గుంతకల్లు ఇలా ఎక్కడికి శాఖా పరంగా బదిలీ మీద వెళ్లినా వారి దృష్టి ఎప్పుడూ సాయి సంస్థల అభివృద్ధి మీదనే వుండేది. స్వీయ ప్రేరణతో ముందుకు వెళ్లి సేవా కార్యక్రమాలు చేసే వారు. ధర్మవరం మరియు గుంతకల్లు రైల్వే స్టేషన్లలో ప్రశాంతి నిలయానికి ప్రయాణం చేసే సాయి భక్తులకు ప్రసాద వితరణ, బాలవికాస్, భజనలు, అధ్యయన మండలి, ఉచిత హెూమియో కేంద్రం, ఆధ్యాత్మిక ప్రదర్శనలు ఇలా ఎన్నో సేవలకు వారే ప్రాణం పోసారు.

సాయి సంస్థల సభ్యత్వముతో ముడి పడిన, వారి జీవన విధానం, నడవడి, ప్రవర్తన వారిని కేవలం ఇంట్లోనే కాదు, కుటుంబంలో, బంధు మిత్రులలో, సంస్థలో అందరిని ప్రభావితం చేసాయి.

నాన్న గారు రైల్వే శాఖలో పదవి నివృత్తి అయిన తరవాత మేము చెప్పాము. నాన్న గారూ! ఇప్పుడు రిటైర్ అయ్యారు కదా... ఇక సేవలకు కాస్త స్వస్తి పలికి మాతో పాటు శేష జీవితం గడపండి అని... వారు ఆరోజు చెప్పిన సమాధానం మా జీవితాలలో గుర్తుండి పోతుంది.

“నాయనా! ఇప్పుడు నేనున్న పదవి అడిగితే వచ్చేది కాదు, చేపడితే చేరేది కాదు, అనుకుంటే అడుగిడేది కాదు, సాయి దివ్య ప్రసాదం, నా చివరి శ్వాస వరకు స్వామి సేవలోనే వుంటానని” 83 ఏళ్ల వయసులో కూడా జిల్లా అధ్యక్షుడిగా వుంటూనే బాల వికాస్ తరగతులు నిర్వహించారు. వారు నిజమైన బాలవికాస్ ఉద్యమ కారుడు.”

## 2 టేబుళ్ల ప్రదర్శన - వారి భోదనానురక్తిని నాకు బోధ పరచింది. - డాక్టర్ నలబాల అంజనయ్య (82), పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ఉరవకొండ:

1979లో మొదటి సారి ధర్మవరంలో జరుగుతున్న సాయి సంస్థల సమావేశంలో రావు గారిని చూసాను. సామాన్య కార్యకర్తగా వుండే వారు.

అక్కడొక మూల 2 టేబుల్ల మీద బాలవికాస్ అంశముల పైన ఒక చిన్నపాటి ప్రదర్శన ఏర్పాటు చేసి, నన్ను చూడమని పిలిచారు. ఆ చిన్న ప్రదర్శన చూసినప్పుడు నాకు అనిపించింది... నాగభూషణ రావులో చాలా అసమాన్యమైన సృజనాత్మకత, ఆధ్యాత్మికత, సరళ భావన, భక్తి వున్నాయని. ఇక ఆనాటి నుండి వారిని నేను, నన్ను వారు విడువలేదు... మమ్ములను స్వామి వారు కూడా వదలలేదు. అనంతపురం జిల్లాలో సాయి సంస్థలలో అప్పుడప్పుడే చిగురిస్తున్న బాల వికాస్ ఉద్యమానికి వారు శ్రీమతి లక్ష్మీదేవమ్మ మరియు శ్రీమతి రుక్మిణమ్మ గార్లతో చేరి ఊపిరి ఊదారు. మాన్యులు బుక్కపట్నం సత్యనారాయణ గారు (స్వామి వారి చిన్న నాటి సహోధ్యాయి) ఆ రోజుల్లో జిల్లా సాయి సంస్థల అధ్యక్షులుగా వున్నారు. మా ఇద్దరికీ రావు గారి వ్యక్తిత్వము, సేవా భావము, నిస్వార్థ హృదయం, స్వామి మీద అచంచల విశ్వాసం, బాల వికాస్ తరగతులు నిర్వహించే విధానం, చమత్కార ధోరణి, ఉపన్యాస కళ మొ॥ చూసి కేవలం మహిళలే నిర్వహించే అనంతపురం జిల్లా విద్యా విభాగ (బాలవికాస్) నాయకత్వాన్ని వారికి అప్పగించాము.

ఆనాటి నుండి వారి చివరి శ్వాస వరకు సుమారు 5 దశాబ్దాల పాటూ అవిశ్రాంతంగా బాల వికాస్ కోసమై జిల్లా వ్యాప్తంగా పర్యటించి ఎన్నో వందల మందిని గురువులుగా చేసారు. అతి నిరాడంబరంగా జీవిస్తూ... తన ఖర్చులను తగ్గించుకుని, రైళ్లలో ప్రయాణం చేస్తూ, అనంతపురం నాలుగు చెరగులా పట్టాల మీద తాను స్వయంగా తయారు చేసుకున్న చిత్ర పటాల భోధనాంశముల పెట్టెలను తన భుజాల మీద ఎత్తుకుని గ్రామ గ్రామాన ప్రదర్శిస్తూ బాల వికాస్ ను ప్రారంభించే వారు.

స్వామి వారితో కనీసం ఒక సారి కూడా ఏకాంత సౌధ సంభాషణము చేయనే లేదు, కానీ అచంచల భక్తి విశ్వాసములతో సాయి సందేశాన్ని తన జీవితముగా మలచుకున్న వారు రావు గారు.

## బాలవికాస్ తరగతులు నిర్వహించే గురువులకు గురువు రావు గారు – శ్రీమతి నాగజ్యోతి, బాలవికాస్ గురువు, బెంగళూరు:

బాలవికాస్ గురువులు తమ విద్యార్థులకు, స్వామి వారి ఆశయం,

సందేశమును అందించి తద్వారా వారిని విలువలతో జీవించే వ్యక్తులుగా సమాజానికి అందించాలని శిక్షణా తరగతులలో చెప్పేవారు. అప్పట్లో చాలా మటుకు అమ్మాయిలే గురువులుగా వుండేవారు. వారు ఎంతో వాత్సల్యంలో మమ్ములను దరి చేర్చుకుని, సాయిని సేవించుకునే దారి చూపే వారు. తప్పులుంటే అతి సున్నితముగా మమ్మి సంస్కరించే వారు. విద్యార్థులను ప్రేమ పుత్రులుగా భావించి బోధించడం ఎలాగో వారిని చూసి నేర్చుకోవాలి. నా లాంటి ఎందరో గురువులకు వారు గురువుగా మారి, మరీ సాయి సద్గురువును గురిగా చేసినారు.

## అనంత పర్తి యాత్రకు ఆద్యుడు - అనంత సాయి సంస్థల పెద్ద దిక్కు - టి. మధుసూధనరావు, స్టేట్ కో-ఆర్డినేటర్, ఎస్ఎస్ఎస్ఓ, ఎ.పి.

నా చిన్న నాటి నుండి నేను చూసిన అతి కొద్ది మంది ప్రభావ శీలురైన వ్యక్తులలో ఒక్కరు నాగ భూషణము సార్. టాలెంట్ ఎక్కడ వుంటే అక్కడ దాన్ని గమనించి వయసేదైనా, వ్యక్తులెవరైనా, పరిస్థితులు ఏవైనా చేయందించి ప్రోత్సహించే వారు. అనంత పర్తి యాత్ర సంకల్పం చేసినప్పుడు (2005)... స్వామి సన్నిధిలో యాత్ర నిర్వహించే స్థోమత, సామర్థ్యం అనంతపురం జిల్లాకు లేదని అందరూ చెపుతుంటే... సార్ ఒక్కరూ సాయి సంకల్పం వజ్ర సంకల్పం అని చెప్తూ... యావద్ జిల్లాలోని బాల వికాస్ గురువులను ఉత్సాహ పరచి... బాల బాలికలకు దిశా నిర్దేశం చేసి... పెద్దలందరితో మాట్లాడి సమన్వయ పరచి తాను యాత్రను ముందుండి నడిపించారు... కానీ పర్తి లో మాత్రం సామాన్య కార్యకర్తలా అందరిలో కూర్చున్నారు. మాలాంటి వారికి స్వామి అనుగ్రహం అందేలా చేశారు. నిగర్వం అంటే వారిలోనే చూడాలి. వారితో మాట్లాడితే ఒక నడిచే సాయి సాహిత్య విజ్ఞాన ఖనితో సాగినట్లే. He is the true example of Simple Living & High Thinking.

అనంతపురం జిల్లా లోని సాయి సంస్థలకు పరిచయం అక్కర లేని వ్యక్తి సారు. మా ఉన్నతికి... మేమున్న స్థాయికి... నేటి బాల వికాస్ స్థితికి, గతికి, కారణం మా నాగభూషణరావు సారు. వారు మాకు నిజముగా స్వామి ప్రసాదించిన భూషణము.

**బాల వికాస్ పిల్లలను సమాజంలో పిడుగుల్లా మలచిన వారు - బాలచంద్ర, బాలవికాస్ పూర్వ విద్యార్థి, హైదరాబాదు.**

నాగ జ్యోతి మరియు నాగ భూషణ రావు
అనిల్ కుమారు నలబాల అంజనయ్య
నలుగురి నడుమ నను చేర్చి నవ్య భావనలు నేర్పితివి
అందుకో వందనములు శ్రీ సత్యసాయి

అలా నన్ను తీర్చిదిద్దిన మహా మనుషులను వినయంతో అనునిత్యము స్మరిస్తుంటాను... ఇట్టి మహనీయులను నాకు బాల వికాస్ ద్వారా పరిచయం చేసిన స్వామి వారికి సదా రుణపడి వుంటాను. నాగ భూషణ రావు గారితో పరిచయం సుమారు 4 దశాబ్దాల కాలం నాటిది. ఆయనతో వారి కుమారులతో పాటు నేను ఒక కొడుకుగానే ఉన్నానంటే అతిశయోక్తి కాదు. వారిని చూసే నేర్చుకున్నాను. సరళంగా మాట్లాడటం ఎలాగో తెలుసుకున్నాను.

నా జీవితములో అత్యంత ప్రభావితం చేసిన అతి కొన్ని అంశములలో... వారు తయారు చేసిన ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శన ఒకటి. నేను విద్యార్థిగా ఉన్న సమయంలో... తాడిపత్రిలో సమావేశ మందిరంలో గంటల తరబడి సమయం వెచ్చించి అన్నీ వ్రాసుకునే వాడిని. వారి ఉపన్యాసం వుంటే... ఇక ముందు వరుసలో నేనే కూర్చునే వాడిని... అలా మాట్లాడే వారు.

వారు చేసిన ఆధ్యాత్మిక చిత్ర ప్రదర్శన చూసిన నేను... స్వామి కార్యంలో ఉడతలాగా ఏదైనా చేయాలని తపించే వాడిని. అలా ఓ రోజు వారిని కలిసి "శ్రీ సత్య సాయి మహావతార వైభవం" చిత్ర ప్రదర్శనను తయారు చేద్దామని అర్థించాను. వారికి 60 ఏళ్ళు అప్పుడు నాకు 20 ఏళ్ళు అనుకుంటాను. ఒక చిన్న పిల్లడిలా కేరింతలు కొడుతూ... ఒక సత్య సాయి దివ్య సందేశ సాహిత్య యజ్ఞానికి శ్రీకారం చుట్టారు వారు (1987). గుంతకల్లులో వారి ఇంట్లో ఈ యజ్ఞం సుమారు 3 నెలల పాటూ నడిచింది. ప్రతి రోజు వారి ఇంటికే వెళ్లే వాడిని... రాత్రి కుటుంబము అంతా నాతో పాటూ కూర్చుని... నా కంటే ఓపికతో ప్రదర్శనాంశములు తయారు చేసే వారు. ఒక చిన్న వాడి సంకల్పానికి తోడుగా నిలవడమే కాదు, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అందుబాటులో వున్న పుస్తకాలన్ని తిరగవేసి, అతి ప్రధానమైన సాయి దివ్య అవతార విషయాలు,

విశేషాలు ఏరి, కూర్చి, అల్లిన ఈ ప్రదర్శనను జీవిత కాలపు దృశ్య కావ్యంగా మలచడంలో వారి పాత్ర చిరస్మరణీయం.

శ్రీ సత్య సాయి మహావతార దర్శన్ (ఆనంద జ్యోతి) చిత్ర ప్రదర్శన ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు... యావదాంధ్ర దేశంలోని ప్రతి చిన్నా పెద్దా గ్రామాలలో సత్య సాయి సందేశ వ్యాప్తికి దోహదం చేసింది. కర్ణాటక, తమిళనాడు మరియు మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో కూడా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తెలుగు, ఆంగ్లము, కన్నడ, హిందీ మొ॥ భాషలలో కూడా అనువదించారు చాలా మంది. రావు గారితో పాటుగా నేనూ తిరిగే వాడిని. పెద్ద పెద్ద పెట్టెలు మోసుకుంటూ... చిత్ర పటాలను తాళ్లకు పిన్నీసులతో వేలాడ దీసి... ప్రదర్శనకు వచ్చే వందలాది మందికి స్వామి అవతార వైభవాన్ని వివరించి... సందర్భోచితముగా మాట్లాడుతూ ఆనంద పరుస్తు... అందరిని సాయి సంస్థలలో పాల్గొనమని చెప్పేవాళ్ళం. ఆ రోజులు నా జీవితములో ఒక స్వర్ణ యుగము.

నా జీవితములో... ఆధ్యాత్మిక సౌరభాలు చేర్చి... సాహిత్యాభిలాష ను కూర్చి... నన్ను సాయి సైనికుడిగా మార్చి... నా సేవా ఆకలిని తీర్చి... సత్య సాయి అనుగ్రహాన్ని దండిగా నాకు అందించిన వారు నాగ భూషణ రావు గారు. ఈ రోజు స్వామి వారు మన మధ్యలో లేకున్నా సాయి సందేశ వ్యాప్తి కోసమై గట్టిగా నిలబడే ఆత్మ స్థైర్యం మరియు ఆధ్యాత్మికత రావు గారు ఇచ్చారు.

